

దర్శించండి - తరించండి
స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం
కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.
సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...
శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి
శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్
A/c No. 30178925930, IFSC No. SBIN0010105
మరిన్ని వివరాలకు : 08573-281112, 281747



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176
epaper : https://varthaprabha.com
సమగ్ర వార్తా దినపత్రిక
Circulated Telangana & Andhra Pradesh States



Y. Sreedevi
Proprietor
9397317951
Cell: 9515348320
GST : 36AHXPY3131E1ZX
NANDINI MEMENTOS
Corporate Gifting & Printing Services
Specialists in Medals*Gift Items*Shalls



E.mail- nandinimementos2@gmail.com
Chikkadpally, Hyderabad 500 020.



సంపుటి : 23 | సంచిక : 134 | ది.31-7-2024 | విజయవాడ | బుధవారం | పేజీలు : 8 | వెల : రూ.1/-


# 12 రోజుల్లోనే 12 వేల కోట్లు
# రుణమాఫీ రెండో విడత నిధుల విడుదల

- లక్షన్నరలోపు 6.40 లక్షల రైతులకు మాఫీ
- అసెంబ్లీ ప్రాంగణం నుంచే రైతుల ఖాతాల్లో జమ
- రైతుల సంతోషం చూస్తుంటే నా జన్మ ధన్యమైంది : సీఎం రేవంత్ రెడ్డి



**హైదరాబాద్,జూలై 30 (వార్తాప్రభ) :** ఆగస్ట్ నెలలోనే దేశానికి స్వాతంత్ర్యం వచ్చిందని.. ఈ ఏడాది ఆగస్టులోనే తెలంగాణలోని రైతులందరూ రుణ విముక్తులయ్యారని, రెండు లక్షల రుణ భారం తీరటంతో నిజమైన స్వేచ్ఛను పొందారని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి అన్నారు. ఈ జులై, ఆగస్ట్ నెలలు దేశ చరిత్రలోనే లిఖించదగ్గ నెలలని అభివర్ణించారు. కేవలం 12 రోజుల్లోనే రూ.12 వేల కోట్ల రుణం మాఫీ చేసిన ఘనత తమ ప్రభుత్వం చిత్తశుద్ధికి అద్దం పట్టిందని అన్నారు. రైతుల సంక్షేమ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వ చిత్తశుద్ధిని ఎవరు శంకించలేరని, తమ ప్రభుత్వ ప్రణాళికలను ఎవరూ ప్రశ్నించలేరంటూ సవాలు విసిరారు. ఏకకాలంలో రూ.31 వేల కోట్లు కేటాయించి తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన రైతు రుణమాఫీ దేశ చరిత్రలోనే కొత్త రికార్డు సృష్టించిందని అన్నారు. స్వతంత్ర భారతంలో ఇప్పటి వరకు ఏ రాష్ట్రం కూడా ఇంత పెద్ద మొత్తంలో రైతు రుణమాఫీ చేయలేదని అన్నారు. సాధారణంగా ఎన్నికలు వచ్చినప్పుడే కొన్ని పార్టీల నేతలకు రైతులు గుర్తుకు వస్తారని సీఎం అన్నారు. కానీ ఇప్పుడేం ఎన్నికల్లేవని, ఓట్లు లేవని.. రాజకీయ ప్రయోజనాలు కాదు.. తమకు రైతుల ప్రయోజనాలే ముఖ్యమని సీఎం స్పష్టం చేశారు. అసెంబ్లీ సమావేశాలు జరుగుతుండగా.. మంగళవారం మధ్యాహ్నం అసెంబ్లీ ప్రాంగణం నుంచే రైతు రుణమాఫీ రెండవ విడుత నిధుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్, కౌన్సిల్ ఛైర్మన్ గుత్తా స-ుఖేందర్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తో పాటు రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలందరి సమక్షంలో పలువురు రైతులకు చెక్కులు పంపిణీ చేసి సంబురాలు నిర్వహించారు. ఇదే వేదిక నుంచి రెండో విడతగా రాష్ట్రంలో లక్షన్నర లోపు పంట రుణాలున్న రైతులందరి రుణాలను మాఫీ చేస్తున్నట్లు ముఖ్యమంత్రి ప్రకటించారు. మొత్తం 6.40 లక్షల మంది రైతుల రుణ ఖాతాల్లో రూ.6198 కోట్లు జమ చేస్తున్నామని చెప్పారు. రుణవిముక్తి పొందిన లక్షలాది రైతులు తమ ఇండ్లలో పండుగ చేసుకుంటుంటే తమ జన్మ ధన్యమైందని అన్నారు. రైతు రుణమాఫీ పథకంలో భాగంగా జులై 18న తొలి విడతగా లక్ష రూపాయల లోపు రుణాలున్న రైతుల రుణాలను ప్రభుత్వం మాఫీ చేసింది. రాష్ట్రంలో మొత్తం 11 లక్షల మంది రైతులకు రూ.6098 కోట్లు మాఫీ చేసింది. పన్నెండు రోజుల వ్యవధిలోనే రెండో విడతగా మరో రూ.6198 కోట్లు విడుదల చేసింది. అసెంబ్లీ ప్రాంగణంలో జరిగిన ఈ కార్యక్రమంలో అధికార పార్టీ ఎమ్మెల్యేలతో పాటు సీపీఐ, బీజేపీ ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. పార్టీలకు అతీతంగా ఈ వేడుకలో పాలుపంచుకున్న నేతలందరికీ ముఖ్యమంత్రి అభినందనలు తెలిపారు. వ్యవసాయం దండుగ కాదు.. పండుగ చేసి చూపిస్తామని 2022 మే 6వ తేదీన కాంగ్రెస్ పార్టీ వరంగల్ రైతు డిక్లరేషన్ చేసిందని సీఎం గుర్తు చేశారు. ఇచ్చిన మాట ప్రకారం రైతులు సంతోషంగా ఉండాలని అధికారంలో చేపట్టిన ఎనిమిది నెలల్లోనే రైతు రుణమాఫీ అమలు చేశామని చెప్పారు. దేశంలో కొన్ని కార్పొరేట్ సంస్థలు బ్యాంకుల నుంచి అప్పులు తీసుకొని, దివాళా తీసినట్లు మోసం చేశాయని అన్నారు. గడిచిన పదేండ్లలో బ్యాంకులకు దాదాపు రూ. 14 లక్షల కోట్లు ఎగవేశాయని అన్నారు. పది మందికి అన్నం పెట్టే రైతులు మాత్రం పంట దిగుబడి రాక, గిట్టుబాటు ధర లేక అప్పులు చెల్లించలేక ఇబ్బంది పడుతున్నారని అన్నారు. ఆత్మ గౌరవం దెబ్బతిని కొందరు రైతులు ఆత్మహత్యలకు పాల్పడ్డ విషాద ఘటనలు చోటు చేసుకున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.

# గిరిజన ప్రాంతాల్లో రానున్న రోజుల్లో డోలీ మోతలు కనిపించకూడదు

- గిరిజన మహిళల సౌకర్యం కోసం మళ్లీ గర్భిణీ వసతి గృహాలు
- ట్రైకార్, జిసిసి, ఐటిడిఎలను యాక్టివేట్ చేయండి
- గిరిజన సంక్షేమ శాఖపై సమీక్ష లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు



**అమరావతి,జూలై 30 (వార్తాప్రభ) :** రాష్ట్రంలోని గిరిజన ప్రాంతాల్లో రానున్న రోజుల్లో డోలీ మోతలు కనిపించకూడదు అని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. గత ప్రభుత్వ వ్యవస్థల విధ్వంసంతో గిరిజన ప్రజల జీవన ప్రమాణాలు దారుణంగా పడిపోయాయని ముఖ్యమంత్రి అన్నారు. అవసరమైన మౌళిక వసతులు కల్పించడం ద్వారా, ఫీడర్ అంబులెన్స్ లను తిరిగి ప్రవేశ పెట్టడం ద్వారా రానున్న రోజుల్లో గిరిజన ప్రాంతాల్లో డోలీ మోతలు లేకుండా చూడాలని అన్నారు. అలాగే నెలలు నిండిన గర్భిణీల కోసం గతంలో తెలుగు దేశం ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చిన గర్భిణీ వసతి గృహాలు మళ్లీ ప్రారంభించాలన్నారు. తద్వారా గిరిజన మహిళలకు మేలు జరుగుతుందని చంద్రబాబు చెప్పారు.గిరిజన సంక్షేమ శాఖపై సమీక్షలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈమేరకు అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. మంగళవారం రాష్ట్ర సచివాలయంలో గిరిజన సంక్షేమ శాఖపై జరిపిన సమీక్షలో గిరిజనులకు విద్యా, వైద్యం, సంక్షేమ పథకాలు అందించడంలో ప్రస్తుతం ఉన్న పరిస్థితులపై సియం సమీక్షించారు. 2014 నుంచి 2019 మధ్య అమల్లో ఉన్న పథకాలను వైసీపీ ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని సియం చంద్రబాబు అభిప్రాయపడ్డారు.గిరిజన విద్యార్థుల కోసం తెచ్చిన ఎన్టీఆర్ విద్యోన్నతి,అంబేద్కర్ ఓవర్ సీస్ విద్యానిధి,బెస్ట్ అవెయిలబుల్ స్కూల్స్ పథకాలను నిర్వీర్యం చేశారని అన్నారు. అలాగే గిరిజనులకు వైద్యం కోసం తెచ్చిన ఫీడర్ అంబులెన్స్ లను కూడా లేకుండా చేశారని పేర్కొన్నారు. అరకు కాఫీ అమ్మకాలు, మార్కెటింగ్ పై సిఎం వివరాలు అడిగి తెలుసుకున్నారు. నాడు అరకు కాఫీ ని ప్రమోట్ చేసేందుకు అత్యధిక ప్రాధాన్యం ఇచ్చామని, కానీ తరువాత వచ్చిన ప్రభుత్వం అరకు కాఫీతో పాటు, గిరిజన ఉత్పత్తుల అమ్మకాలపై దృష్టి పెట్టలేదని అన్నారు. ఈవిషయంలో సమగ్రమైన మార్పులు రావాలని గిరిజన ఉత్పత్తులకు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో డిమాండ్ ఉందని.....దాన్ని ఉపయోగించుకుంటే గిరిజనుల జీవితాల్లో మార్పులు తేవచ్చు అని సిఎం అన్నారు. గిరిజన ప్రాంతాల్లో ఎంతో సారవంతమైన భూములు ఉన్నాయని ఆ ప్రాంతాల్లో పకృతి సేద్యాన్ని ప్రోత్సహించాలని అధికారులకు సూచించారు. తేనె, హార్టికల్చర్, కాఫీని ప్రొత్సహిస్తే మంచి ఫలితాలు వస్తాయి అని అన్నారు. గంజాయి అనేది గిరిజన ప్రాంతాల్లో ఎక్కడా కనిపించకుండా చూడాలని సిఎం అధికారులను ఆదేశించారు. ట్రైకార్, జిసిసి, ఐటిడిఎలు పూర్తిగా యాక్టివేట్ కావాలని సిఎం అన్నారు. ఈ సంస్థల కార్యకలాపాల వేగం పెంచాలని సూచించారు. వచ్చే నెలలో జరిగే అంతర్జాతీయ గిరిజన దినోత్సవం ఘనంగా నిర్వహించాని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. కేంద్రం గిరిజనుల కోసం అమలు చేసే పథకాల పై కసరత్తు చేసి....రాష్ట్రానికి నిధులు సాధించే ప్రణాళికలతో రావాలని అధికారులను సిఎం ఆదేశించారు. గిరిజనులు సాగుచేస్తున్న భూములు, ఆయా పంటలకు వస్తున్న ఆదాయం, అలాగే గిరిజన ఉత్పత్తుల, ఇతర పనుల ద్వారా తలసరి ఆదాయంపై సమగ్ర వివరాలతో రావాలని ముఖ్యమంత్రి సూచించారు.

# ప్రతిపక్ష హోదా కోసం జగన్ పిటిషన్ : విచారణ వాయిదా

- జగన్ పిటిషన్‌పై విచారణ జరిపిన ఏపీ హైకోర్టు
- ప్రతిపక్ష నేత హోదా కోసం స్పీకర్‌కు విజ్ఞప్తి చేసినట్లు వెల్లడి
- స్పీకర్ కార్యదర్శి, అసెంబ్లీ కార్యదర్శికి హైకోర్టు నోటీసులు
- తదుపరి విచారణ మూడు వారాలు వాయిదా



**అమరావతి,జూలై 30 (వార్తాప్రభ) :** ఏపీ అసెంబ్లీలో ప్రతిపక్ష నేత హోదా కోసం వైసీపీ అధ్యక్షుడు జగన్ వేసిన పిటిషన్‌పై విచారణను హైకోర్టు మూడు వారాలకు వాయిదా వేసింది. ప్రతిపక్ష నేత హోదా ఇవ్వాలని ఇప్పటికే స్పీకర్‌ను కోరినట్లు జగన్ తరపు న్యాయవాది కోర్టుకు వివరించారు. ఈ మేరకు వివరాలు ఇవ్వాలని స్పీకర్ కార్యదర్శి, అసెంబ్లీ కార్యదర్శికి హైకోర్టు నోటీసులు జారీ చేసింది. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో ప్రతిపక్ష నేత హోదా కోసం వైసీపీ అధినేత, మాజీ సీఎం జగన్ వేసిన పిటిషన్‌పై విచారణను హైకోర్టు మూడు వారాలు వాయిదా వేసింది. తమకు ప్రతిపక్ష నేత హోదాను ఇవ్వాలని వైసీపీ ఇప్పటికే స్పీకర్‌కు విజ్ఞప్తి చేసినట్లు జగన్ తరపు న్యాయవాది ఈ రోజు విచారణ సందర్భంగా హైకోర్టుకు తెలిపారు. ఇందుకు సంబంధించిన వివరాలు ఇవ్వాలంటూ స్పీకర్ కార్యదర్శి, అసెంబ్లీ కార్యదర్శికి హైకోర్టు మంగళవారం నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను వాయిదా వేసింది. కక్షపూరితంగానే ప్రతిపక్ష హోదాను ఇవ్వడం లేదని జగన్ తరపు న్యాయవాది కోర్టుకు తెలిపారు. ప్రతిపక్ష నేతగా స్పీకర్‌కు జగన్ రిప్రజెంటేషన్ ఇచ్చారా? అని హైకోర్టు అడిగింది. గత నెల 24న ఇచ్చినట్లు జగన్ తరపు న్యాయవాది సమాధానం ఇచ్చారు. దీంతో న్యాయమూర్తి నోటీసులు జారీ చేశారు.

# గనులు, అబ్కారీ అధికారులతో మంత్రి కొల్లు రవీంద్ర సమీక్ష..



**అమరావతీ,జూలై 30 (వార్తాప్రభ) :** గనులు, అబ్కారీ అధికారులతో మంత్రి కొల్లు రవీంద్ర మంగళవారం ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. సచివాలయంలోని ఛాంబర్‌లో ఎక్సైజ్, గనుల శాఖ ముఖ్యకార్యదర్శి ముఖేశ్ కుమార్ మీనా, ఏపీఎండీసీ ఎండీ ప్రవీణ్ కుమార్‌లతో విభిన్న అంశాలపై చర్చించారు. రాష్ట్రంలో జరుగుతున్న ఇసుక తవ్వకాలు, జిల్లాల వారీగా ఇసుక లభ్యత తదితర అంశాలపై వివరాలు తెలుసుకున్నారు. ప్రతి జిల్లా లోనూ డిమాండ్ మేరకు ఇసుక లభించేలా సమన్వయం చేయాలని ఆదేశించారు. ప్రభుత్వం నిర్ణయించిన ధరలను మించి ఎక్కడా వసూళ్లకు పాల్పడకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎక్సైజ్, గనుల శాఖ ముఖ్యకార్యదర్శి ముఖేశ్ కుమార్ మీనా రాష్ట్ర వ్యాప్తంగా ఉచిత ఇసుక విధానం అమలవుతున్న పరిస్థితులను వివరించారు. కార్యక్రమంలో ఆబ్కారీ , గనుల శాఖ ముఖ్య అధికారులు దేవకుమార్ , అనుసూయా దేవి తదితరులు పాల్గొన్నారు.

# ఇంజనీరింగ్ తుది విడతలో 17, 575 సీట్లు భర్తీ

- సాంకేతిక విద్యా శాఖ సంచాలకులు గణేష్ కుమార్
- మిగిలి ఉన్న సీట్లు 18,951



**విజయవాడ,జూలై 30 (వార్తాప్రభ) :** ఇంజనీరింగ్ ప్రవేశాలకు నిర్దేశించిన ఎపిఈఎపిసెట్ 2024 కౌన్సిలింగ్ ప్రక్రియలో భాగంగా మంగళ వారం తుది విడత సీట్ల కేటాయింపును పూర్తి చేసినట్లు సాంకేతిక విద్యా శాఖ సంచాలకులు, ప్రవేశాల కన్వీనర్ గుమ్మల గణేష్ కుమార్ తెలిపారు. విద్యార్థులు ఆగస్టు 3 లోపు తమకు నిర్దేశించిన కళాశాలల్లో ఆన్ లైన్ రిపోర్టింగ్ తో పాటు, వ్యక్తిగతంగా కళాశాలలో నమోదును పూర్తి చేయవలసి ఉందన్నారు. అయితే జులై 19 నుండే తరగతులు ప్రారంభం అయ్యాయని వివరించారు. కన్వీనర్ కోటా కింద 24 విశ్వవిద్యాలయ ఇంజనీరింగ్ కళాశాలల్లో 6981 సీట్లు ఉండగా, 6153 సీట్లు భర్తీ అయ్యాయన్నారు. 214 ప్రవేటు కళాశాలల్లో 1,24,324 సీట్లు ఉండగా, 1,06, 324 భర్తీ అయ్యాయని, 9 ప్రవేటు విశ్వవిద్యాలయాల్లో 7950 సీట్లు ఉండగా, 7826 సీట్లు భర్తీ చేసామని తెలిపారు. మొత్తంగా 247 కళాశాలల్లో 1,39,254 సీట్లు ఉండగా, 1,20,303 సీట్లు భర్తీ అయ్యాయని, 18, 951 సీట్లు ఉన్నాయని గణేష్ కుమార్ వివరించారు.


పదవీ విరమణ సందర్భంగా సమర్పించిన



Smt. & Sri K. MADHUSUDHAN - UMA RANI

అక్షర సుమాంజలి - సన్మాన పత్రము

శ్రీ పొట్టి శ్రీరాములు వంటి అనేక మహోన్నత వ్యక్తులను అందించిన నెల్లూరు జిల్లా యందు దంపతులు అయిన కోటూరు శ్రీనివాసులు - సౌ॥ శ్రీమతి చంద్రవదనాంబ ల పుత్ర రత్నము మా మిత్రుడు కోటూరు మధుసూదన్.

చిన్న వయస్సు నుండే విద్యే మక్కువగా ప్రాథమిక సెకండరీ విద్యను పూర్తి చేసుకొని 1982-1984 సం॥లో శ్రీ వెంకటేశ్వర విశ్వ విద్యాలయము నుండి M.A. సోషియాలజీ నందు పట్టాను పొంది ఉపాధ్యాయ వృత్తే సమాజ సేవకు మంచిదని భావించి B.Ed. M.Ed. పట్టాలను పొంది గర్వంగా తమకున్న పట్టాలకు న్యాయము చేకూర్చే విధంగా తేది. 4-1-1991 సం॥ నందు ఉపాధ్యాయ వృత్తికి స్వీకారం చుట్టారు.

పవిత్రమైన ఉపాధ్యాయ వృత్తిలో అన్ని స్థాయిలలో అంకితముగా పని చేసి "ఆదర్శ ఉపాధ్యాయుడు" గా అందరీ మెప్పు పొందిన మా చిరకాల మిత్రుడు మా మధుసూదన్.

34 సం॥ల నిర్విరామముగా విద్యార్థుల అభివృద్ధికి అంకితమై అనేక మంది విద్యార్థులకు బంగారు బాటలు ఏర్పరచడానికి స్ఫూర్తిని రగిలించి, తీర్చి దిద్దిన ఉత్తమ ఉపాధ్యాయుడు మా మిత్రుడు కోటూరు. తన బోధ నావటిమ, ప్రజ్ఞ పాటవాలు, వున్నత ఆశయాలు చే ఉపాధ్యాయ వృత్తికే వన్నె తెచ్చి ప్రభుత్వముచే ఉత్తమ ఉపాధ్యాయునిగా గుర్తింపు పొందినవాడు మా మిత్రుడు.

స్నేహశీలుడు, నిగర్వి, వివాదరహితుడు ఎల్లప్పుడు చిరునవ్వు చిందించే వాడు ఆనందాన్ని ఆస్వాదించి అందరికి ఆనందాన్ని పంచే సుగుణాన్ని కలిగినవాడు మా మధుసూదన్.

ఇన్ని విశిష్ట గుణాలు పుణికి పుచ్చుకొన్న మా మిత్రుడు శ్రీ కోటూరు మధుసూదన్, M.A., M.Ed. స్కూల్ అసిస్టెంట్ (సోషల్), జిల్లా ఉన్నత పాఠశాల నేడు 31-07-2024 శుభవేళ, 1982-84 M.A., సోషియాలజి, S.V. యూనివర్సిటీ మిత్రులు హృదయ పూర్వక పదవి విరమణ శుభాకాంక్షలు తెలుపుతూ, మీ శేష జీవితము ఆయురారోగ్య ఐశ్వర్యాలతోను, మీ ధర్మపత్ని, మీ సుపుత్ర, సుపుత్రిక, మీ ముద్దుల మనుమరాలు చి॥ చంద్ర శ్రీ దిత్య పరిపూర్ణ సౌభాగ్యాలతో ఆ చంద్ర తార్కారమూ మనుగడ సాగించాలని ఆ వేంకటేశ్వరుడిని ప్రార్థిస్తూ......

ఈ శుభ సమయాన యస్.వి. యూనివర్సిటీలో 1982-84లో ఎం.ఏ., సోషియాలజీ మీతో పాటు చదివిన మీ మిత్రుల హృదయపూర్వక "పదవీ విరమణ శుభాకాంక్షలు..."

ఆధ్యాత్మిక వికాసంతో పరిపూర్ణ హృదయతో హాయిగా 100 సం॥లు జీవించాలని ఆకాంక్షిస్తూ..
ఇవే మా నిండు హృదయపూర్వక శుభాభివందనాలు

Dr. P. Ramanjaneyulu – Founder, Chairman ANURAAG, Hyderabad.
Sri. S.Rajashekar Rao - Retd. S.P. Govt. of A.P.
Dr. Kodur Venkatesh – M.A. MBA, LLB, Ph.D, d Litt, Advocate, social Activitist, Banalore.
Sri G. Mohan – M.A, B.Ed. Tahasildar, KVB Puram Mandal, Chittor District.
Sri. B. Venkata Krishnaiah – M.A, M.Phil, B.Ed, SGT Teacher, Tirupati.
Sri. Abdulrazack Syed – M.A, CA IIB Retired SBI, Manager, Cuddapah.
Dr. V. Umadevi – Associate Professor, IIHFW, Hyderabad.
Sri B. V. Raghavaiah M.A. Retired Bank Employee, Hyderabad.
Sri D. Srinivas Choudary – M.A. Businessman, Hyderabad.
Sri Sathya Narayana - M.A. Retired FCI, Tirupathi.
Sri Upendra Reddy – M.A, B.L, Advocate, Tirupathi.
Sri. K. Prabhakar – M.A, Business Analysist, United States of America.

## వార్తాప్రభ - పంచాంగం

**31-7-2024 బుధవారం**

శ్రీ క్రోధి నామ సంవత్సరం, దక్షిణాయనం, వర్షఋతువు, జ్యేష్ఠమాసం, కృష్ణపక్షం. ఆషాఢమాసం, శుక్లపక్షం

తిథి : ఏకాదశి ప.3.56 వరకు

నక్షత్రం : రోహిణి ప.10.13 వరకు

వర్జ్యం : మ. 3.52 - 5.29 వరకు

దుర్ముహూర్తం : ప. 11.44 నుండి 12.35 వరకు

రాహుకాలం : మ. 12.09 - 1.46 వరకు

మంచి సమయం : ప.8.50 నుండి 9.40 వరకు

సూర్యోదయం : 5.44కి

సూర్యాస్తమయం : 6.35కి




వార్తాప్రభ తెలుగు దినపత్రిక

జులై 1 నుంచి శుభారంభం

క్లాసిఫైడ్స్

రోజుకు రూ.300/- మాత్రమే

మినిమం 1X6 నెలకు : రూ.1999/-

మరిన్ని వివరాలకు : 9347993188, 9666568661

● అమ్మకం ● అద్దెకు ● కంప్యూటర్ ● ఫర్నీచర్స్ ● స్థలం ● ఆటోమొబైల్స్ ● కావలెను ● సర్వీసు


## వార్తాప్రభ - రాశిఫలాలు




12 రాశుల వారు ఎలాంటి పరిహారాలు పాటించాలనే ఆసక్తికరమైన విషయాల ను ఇప్పుడు తెలుసుకుందాం...

**మేష రాశి ఫలితాలు..** ఈ రాశి వారిలో వ్యాపారులు ఏదైనా వ్యాపార నిర్ణయాలు తీసుకునేటప్పుడు మీ ఆలోచనలను స్పష్టంగా ఉంచుకోవాలి. దీని వల్ల భవిష్యత్తులో మీకు చాలా ప్రయోజనం కలుగుతుంది. మీ పిల్లల భవిష్యత్తుకు సంబంధించి ఏదైనా నిర్ణయం తీసుకోవచ్చు.

**వృషభ రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారిలో ఉద్యోగులు కార్యాలయంలో జాగ్రత్తగా ఉండాలి. లేదంటే మీరు చేయని తప్పుకు నిందలు మోయాల్సి వస్తుంది. వ్యాపారులు ఈరోజు కొత్తగా ఏదైనా చేయాలని ఆలోచిస్తారు. అందులో మీ తండ్రి సలహా అవసరం.

**మిధున రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారిలో వ్యాపారులు అంచనాలకు తగ్గట్టు లాభాలు రాకపోవడంతో చాలా నిరాశకు గురవుతారు. ఈరోజు మీరు వ్యక్తిగత సంబంధాలలో కూడా కొన్ని ఇబ్బందులను ఎదుర్కోవాల్సి ఉంటుంది. అయితే జీవితంలోని కష్టతరమైన అనుభవాల నుండి పాఠాలు నేర్చుకుని, ముందుకు సాగాలి.

**కర్కాటక రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారు అనేక రంగాల్లో విజయం సాధిస్తారు. మీకు ఏదైనా శారీరక సమస్య ఉంటే అది మరింత పెరగొచ్చు. ఈరోజు ఏదైనా నిర్ణయం తీసుకోవాల్సి వస్తే, జాగ్రత్తగా ఆలోచించాలి. అప్పుడే అది నెరవేరినట్లు కనిపిస్తుంది.

**సింహ రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు తమ వ్యక్తిగత సంబంధాలను ప్రేమతో నిర్వహిస్తారు. వ్యాపారులు భారీ లాభాలను పొందుతారు. దీంతో మీరు చాలా సంతోషంగా గడుపుతారు. మీ కుటుంబ సంబంధాలను మంచి మార్గంలో నిర్వహిస్తారు.

**కన్య రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారిలో వ్యాపారులు తమ వ్యాపారంలో వేగవంతమైన మార్పులు చేసుకుంటారు. మీరు అనేక రంగాల్లో కొత్త ప్రణాళికలు వేసుకుంటారు. దీని వల్ల భవిష్యత్తులో మీరు మంచి ప్రయోజనాలు పొందుతారు. అయితే మీ నిర్ణయాలు తీసుకునేటప్పుడు అన్ని విషయాలను పరిగణనలోకి తీసుకోవాలి.

**తులా రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు ఏదైనా కొత్త పనులను ప్రారంభించేందుకు సమయం అనుకూలంగా ఉంటుంది. మీ ప్రాజెక్టులను సకాలంలో పూర్తి చేస్తారు. అన్ని పనులను ఒత్తిడి లేకుండా పూర్తి చేస్తారు. ఈరోజు మీకు కొన్ని రంగాల్లో కొత్త అవకాశాలు వచ్చే అవకాశం ఉంది.

**వృశ్చిక రాశి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు చాలా విషయాల్లో జాగ్రత్తగా ఉండాలి. లేదంటే ఆర్థిక పరంగా మీరు కొన్ని ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది. మీ వ్యక్తిగత, వృత్తిపరమైన విషయాలలో మరింత చురుగ్గా ఉండాలి. అప్పుడే మీరు అసాధ్యమైన పనులను సైతం పూర్తి చేస్తారు.

**ధనస్సు రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు తమ మనసులో ప్రతికూల ఆలోచనలు రాకుండా చూసుకోవాలి. అప్పుడే మీరు అనేక రంగాల్లో విజయం సాధిస్తారు. ఈరోజు, మీ స్నేహితుల్లో ఒకరు మీ వ్యాపారం కోసం కొత్త ఒప్పందాన్ని ఖరారు చేయొచ్చు.

**మకర రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు చాలా విషయాల్లో గందరగోళాన్ని ఎదుర్కొంటారు. సాయంత్రానికి కొంత మెరుగుదల కనిపించే అవకాశం ఉంది. మరోవైపు ఉద్యోగులు కార్యాలయంలో మంచి ప్రయోజనాలు పొందుతారు. ఈరోజు ఇతరులకు ఏదైనా పని అప్పగించే ముందు వారి గురించి ఆలోచించాలి.

**కుంభ రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారు ఈ వారం చాలా విషయాల్లో అప్రమత్తంగా ఉండాలి. మీరు చిన్న విషయాల గురించి ఎక్కువగా ఆలోచిస్తే, ఒక సువర్ణావకాశాన్ని కోల్పోతారు. ప్రజలు ఈరోజు ఉద్యోగంలో ప్రమోషన్ పొందొచ్చు. కానీ శత్రువులు మీకు కొన్ని అడ్డంకులను సృష్టిస్తారు.

**మీన రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు ప్రతి సమస్యకు మీ సంభాషణల ద్వారా పరిష్కారాలను కనుగొనడంలో విజయం సాధిస్తారు. ఈరోజు మీ కుటుంబంలో ఏదైనా వివాదాలు జరుగుతున్నట్లయితే, మీ మాటలను నియంత్రించాల్సి ఉంటుంది. లేకపోతే మీ సంబంధాలు చెడిపోవచ్చు.


పోతిన కుమార్ సెల్ : 6300148993, 9014094388

విజయ మిల్క్ పార్లర్

కుమార్ మిల్క్

చిన్నకోటవారి చౌక్, విజయవాడ-1

మా వద్ద విజయవారి పాలు, పాల పదార్థములు ఆర్డరుపై సప్లయి చేయబడును.

డోర్ డెలివరి సౌకర్యము కూడా కలదు





Satish : 8019483304 - Ranga : 9247284050

దివ్యసాయి ఎలక్ట్రికల్స్

DIVYASAI ELECTRICALS

WHOLESALE & RETAIL ELECTRICAL GOODS

Opp. Steel Palce, Samarangam Chowk, Main Road, Vijayawada - 520 001

VIHAN GM legrand FINECAB


# ముఖ్యమంత్రి గారు మమ్మల్ని పట్టించుకోండి..

● అక్రమ రవాణా బాధిత మహిళల వినతి ..




**విజయవాడ,జూలై 30 (వార్తాప్రభ) :** రాష్ట్రంలో మానవ అక్రమ రవాణా నిరోధం పై రాష్ట్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని, అలాగే అక్రమరవాణా బాధిత మహిళలకు నష్టపరిహారం అందించడంతో పాటు వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలన్నీ వారికి అందేలా చేసి కమ్యూనిటీ ఆధారిత పునరావాసం పేరుతో ప్రత్యేకంగా ఒక పథకం రూపొందించాలని అక్రమరావాణా బాధిత మహిళల రాష్ట్ర సమాఖ్య - "విముక్తి" అధ్యక్ష కార్యదర్శులు అపూర్వ, పుష్పకుమారిలు కోరారు. ప్రపంచ మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా మంగళవారం స్థానిక ప్రెస్ క్లబ్ లో భాదిత మహిళలు తో సమావేశం జరిగింది... ఈ సందర్భంగా జరిగిన విలేకరుల సమావేశం లో విముక్తి రాష్ట్ర నాయకులు అపూర్వ , పుష్ప కుమారి మాట్లాడుతూ అక్రమ రవాణా నిరోధం తో పాటు బాధిత మహిళల సమస్యలపై రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, హోం శాఖ మంత్రి అనిత దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో మానవ అక్రమరవాణా నిరోధించడం కోసం 13 జిల్లాల్లో13 మానవ అక్రమరవాణా నిరోధక యూనిట్స్ (ఏహెచ్ టి యు) లను ఏర్పాటు చేసి వాటికి పోలీస్ స్టేషన్ హోదా కల్పించినా నేటికీ ఏ ఒక్క ఏహెచ్ టియు ఒక్క ఎఫ్ఐఆర్ కూడా నేరుగా నమోదు చేయలేదని అలాగే స్థానిక పోలీస్ స్టేషన్ లు తమ వద్ద ఉన్న మిస్సింగ్ పిల్లలు, అక్రమ రవాణా కేసులు ఈ మానవ అక్రమరవాణా నిరోధక యూనిట్స్ బదిలీచేయవలిసి ఉందని, ఆ కేసులు ను ఏహెచ్ టి యు లు స్వతంత్రంగా దర్యాప్తు చేపట్టాలని కాని అలా జరగడం లేదని ఫలితంగా ఆ కేసులు విచారణ నీరుగారి పోతుందని, గత 5 ఏళ్ళగా కనీసం 10 శాతం మంది ముద్దాయిలకు శిక్షలు కూడా పడడం లేదని విముక్తి నాయకులు ఆందోళన వ్యక్తం చేస్తూ వెంటనే పూర్తిస్థాయి సిబ్బందిని నియమించి ఏ హెచ్ టి యు లను పటిష్టపరిచి రాష్ట్రంలో అక్రమ రవాణా నిరోధక చర్యలపై ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించి అమలు చేయాలని కోరారు. జాతీయ నేర గణాంకాల శాఖ (ఎన్.సి.ఆర్.బి) లెక్కల ప్రకారం 2019 నుంచి 2022 వరకు రాష్ట్రంలో 1432 మంది మహిళలు, బాలికలను వ్యభిచార గృహాలనుంచి కాపాడారు. అయితే వీరికి అందాల్సిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాలు అందలేదు. పునరావాస కార్యక్రమాలు, నష్టపరిహారం అందించడంలో ఆ నాటి రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమైనాయి . ముఖ్యంగా నల్సా ( నేషనల్ లీగల్ సర్వీస్ అథారిటీ) వారు 2015 లో రూపొందించిన పథకం ప్రకారం రెస్క్యూ అయిన ప్రతి మహిళకు లేదా బాలికకు లక్ష రూపాయల నుంచి 8 లక్షల రూపాయలు నష్టపరిహారం ఇవ్వాలి. అదేవిధంగా జీవో ఎంఎస్ నెంబర్ 28 ప్రకారం రెస్క్యూ అయిన బాధితులకు 20వేల రూపాయలు తక్షణ ఆర్థిక సహాయం అందజేయాలి కానీ నేటికీ ఐదు శాతం మందికి తప్పితే మిగిలిన వాళ్ళకు ఎవరికీ ఆర్థిక సహాయం అందలేదు. బాధిత మహిళలు, బాలికలకు నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేస్తూ, వారికీ నిర్భంద షెల్టర్ హోమ్ ఆధారిత పునరావాసం కాకుండా కమ్యూనిటీ ఆధారిత పునరావాసం పేరుతో ప్రత్యేకంగా ఒక పథకం రూపొందించాలని విముక్తి నాయకులు ప్రభుత్వాన్ని కోరారు..ఈ కొత్త రాష్ట్ర ప్రభుత్వం అయినా తమ సమస్యలను పరిష్కరించి.. సంక్షేమ పథకాలు అందరికి అందేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తూ ఈ క్రింది డిమాండ్స్ పరిశీలించాలని రాష్ట్ర ప్రభుత్వం ను కోరడం జరిగింది.

**విముక్తి డిమాండ్స్..** సెక్స్ వర్కర్లను అనధికారిక కార్మికులుగా పరిగణించాలని జాతీయ మానవ హక్కుల కమిషన్ అన్ని రాష్ట్రాలు మరియు కేంద్ర పాలిత ప్రాంతాలకు ఆదేశాలు జారీ చేసింది. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం అనధికారిక కార్మికులుకు అందించే అన్ని సంక్షేమ పథకాలు వీరికి అందించాలి.- వ్యభిచారం మరియు అక్రమ రవాణా నుండి బయటపడేవారికి ప్రత్యామ్నాయ జీవనోపాధిని కల్పించడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ఒక ప్రత్యేక కార్యక్రమాన్ని రూపొందించి అమలు చేయాలి.- వ్యభిచారం మరియు అక్రమ రవాణా నుండి బయటపడిన వారికి రక్షణ, సంక్షేమం, నష్ట పరిహారం కోసం సింగిల్ విండో సిస్టమ్ ద్వారా గ్రామ/వార్డు సచివాలయాల ద్వారా వారు ప్రయోజనాలను పొందేందుకు వీలుగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.- అక్రమ రవాణాలో బయటపడిన వారిని నేరస్తుల వలె షెల్టర్ హోమ్‌లలో సంవత్సరాల పాటు నిర్బంధంలో ఉంచకూడదు. అందుకు ప్రత్యామ్నాయంగా కమ్యూనిటీ-ఆధారిత పునరావాసం యొక్క సమర్థవంతమైన వ్యవస్థ ద్వారా సమాజంలో వారు జీవించేలా చర్యలు చేపట్టాలి..- రాష్ట్ర ప్రభుత్వం అక్రమ రవాణా భాదిత మహిళలు కోసం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు మరియు సహాయక సేవల సమీక్ష, పర్యవేక్షణ మరియు అమలు కోసం ఏర్పాటు చేసిన కమిటీలలో సెక్స్ వర్కర్లు మరియు అక్రమ రవాణా నుండి బయటపడిన వారి ప్రతినిధులను నియమించాలి.

# ప్రజలకు మంచి చేద్దాం తప్పితే కీడు చేయాలన్న ఆలోచన చేయకండి

● మిత్రపక్షలతో కలిసి టీడీపీ నాయకు లు ముందుకు సాగాలి ● ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పనులు చేపట్టాలి ● సీఎం చంద్రబాబు నాయుడు పాలనలో రాష్ట్రం పురోగతి సాధిస్తుంది ● జి.కొండూరులో ఎన్డీఏ కూటమి నేతల సమావేశంలో ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్





**జి.కొండూరు,జూలై 30 (వార్తాప్రభ) :** ప్రజలకు మంచి చేద్దాం తప్పితే కీడు చేయాలన్న ఆలోచన నాయకులు చేయవద్దని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ అన్నారు.మండల కేంద్రమైన జి.కొండూరు గ్రామంలోని మండల పరిషత్ కమ్యూనిటీ భవనంలో మంగళవారం ఎన్డీఏ కూటమి నేతలతో ఎమ్మెల్యే కృష్ణ ప్రసాద్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భం గా ఎమ్మెల్యే మాట్లాడుతూ మిత్రపక్షాల తో కలసి టీడీపీ నాయకులు ముందుకు సాగాలన్నారు. జి.కొండూరు మండల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం నుంచి రూ.5 కోట్లు నిధులు మంజూరయ్యా యని అయితే ఈ నిధులను ప్రాధాన్యతా క్రమం లో సమస్య తీవ్రతను బట్టి అభివృద్ధి పనులు చేపట్టాలని సూచించారు. ముఖ్యంగా సీసీ రోడ్లు, సీసీ డ్రైనేజి ల నిర్మాణాలకు నిధులను ఖర్చు చేయాలన్నారు.దార్శనికులు, అనుభవజ్ఞులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాలనలో రాష్ట్రం పురోగతి సాధిస్తుందని అన్నారు అమరావతి రాజధాని నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం రూ.15 వేల కోట్లు కేటాయిం చడం హర్షణీయమన్నారు.పోలవరం ప్రాజెక్టు కూడా ఎన్డీఏ ప్రభుత్వం పూర్తి చేస్తుందని పేర్కొన్నారు. గాడితప్పిన ఆర్థిక వ్యవస్థను చక్కదిద్దటానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని వెల్లడించారు. జి.కొండూరు మండలంలో చెవుటూరు, కట్టుబడిపాలెం,మునగపాడు, కోడూరు, వెంకటాపురం,తెల్లదేవరపాడు, గుర్రాజుపాలెం గ్రామాల్లో ఇళ్లస్థలాల సమస్య ఉందని అయితే ఈ గ్రామాలలో భూసేకరణ చేయాల్సి ఉందన్నారు.దీని పై ముఖ్యమంత్రి కి వినతిపత్రాలు సమర్పించినట్లు తెలియజేశారు.గ్రామీణ ప్రాంతాల్లో పేదలకు ఇళ్లస్థలాలు మూడు సెంట్లు చొప్పున ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించడం, పేదల గృహ నిర్మాణానికి మంజూరు చేసే నిధులు రూ.4 లక్షలకు పెంచుతూ నిర్ణయించడం శుభ పరిణామం అని అన్నారు.జి.కొండూరు లో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి స్థలాభావ సమస్య ఉందన్నారు.వెంటనే స్థలాన్ని సూచించాలని అధికారులను ఆదేశించారు.అలాగే దుగ్గిరాలపాడులో అనివార్య కారణాలవల్ల కమ్యూనిటీ హాల్ నిర్మాణం నిలిచిపోయిందని,దీని పనులు కూడా ప్రారంభిస్తామన్నారు. జి.కొండూరు నుంచి దుగ్గిరాలపాడు రోడ్డు, కందులపాడు నుంచి నాగులూరు వరకు ప్రధాన రహదారి అభివృద్ధి పనులను త్వరలోనే పూర్తి చేయనున్న ట్లు వెల్లడించారు.జి.కొండూరు, ఇబ్రహీంపట్నం మండలాలకు తన ప్రతినిధిగా పంచాయతీరాజ్ విశ్రాంత ఏఈ శేషగిరిరావు ని నియమిస్తున్నట్లు ఎమ్మెల్యే కృష్ణ ప్రసాద్ ప్రకటించారు. సీఎంఆర్ఎఫ్, ఆరోగ్యశ్రీ తదితర సమస్యల పరిష్కారం కోసం చనమోలు రాము గొల్లపూడి కార్యాలయంలో వుంటారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు పజ్జూరు రవికుమార్(వెంకయ్య), లంక రామకృష్ణ వర ప్రసాద్,వుయ్యూరు నరసింహారావు ధనేకుల బుల్లిబాబు, అంకెం సురేష్,కొల్లి నాగేశ్వరరావు,అంకెం ఇందిరా ప్రియదర్శిని,నెల్లూరు లీలా శ్రీనివాస్, పజ్జూరు వెంకటేశ్వరరావు (బుల్లి), పటాపంచల నరసింహారావు,మాదు ఆంజనేయులు,పంచాయితీ రాజ్ డిఈ,వివిధ గ్రామాల నుంచి టీడీపీ, జనసేన,బీజేపీ నాయకులు, కార్యకర్తలు,వివిధ శాఖల అధికారులు, ఐ సి డి ఎస్,అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు సేవలు అందించాలన్నదే స్టీఫెన్ ఆనంద్ ఫౌండేషన్ ముఖ్య ఉద్దేశ్యం

● డా. స్టీఫెన్ ఆనంద్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



**కాకినాడ రూరల్/కరప, జూలై 30 (వార్తాప్రభ) :** స్టీఫెన్ ఆనంద్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆంధ్ర రాష్ట్రంలో వివిధ జిల్లాలలో పలు గ్రామాలు, పట్టణాలలో సరైన వైద్య సదుపాయం అందని నిరుపేద కుటుంబాలకు తమవంతు సేవలందించాలనే ముఖ్య ఉద్దేశ్యంతో పలు ఉచిత వైద్య శిబిరాలతో బాటు వివిధ స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు విరివిగా నిర్వహిస్తున్నామని ఆలిండియా క్రిస్టియన్ కౌన్సిల్ (ఎఐసిసి) కాకినాడ జిల్లా ప్రధాన కార్యదర్శి, స్టీఫెన్ ఆనంద్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు రెవ. డా. మారెళ్ళ స్టీఫెన్ ఆనంద్ అన్నారు. మండల పరిధిలోని పెద్దాపురప్పాడు గ్రామంలో క్రీ" శే" మారెళ్ళ ఆనందరావు మనవడు రెవ. డా. మారెళ్ళ స్టీఫెన్ ఆనంద్ ఆధ్వర్యంలో ఆయన పుట్టినరోజు మరియు వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో డా.అగర్వాల్స్ కంటి ఆసుపత్రి, రే ఆప్టిక్స్, క్లోవ్ డెంటల్ సహకారంతో కంటి, దంత వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా కళ్ళ జోళ్ళు అవసరమైన వారికి కళ్ళజోడు ఫ్రేములు ఉచితంగా అందజేసారు. అలాగే రక్త పోటు, మధుమేహంతో పాటు రక్త పరీక్షలు ఉచితంగా నిర్వహించడంతో బాటు ప్రముఖ కంటి వైద్యులు డా.తిరుమలశెట్టి అరుణ, సీనియర్ ఆప్టోమెట్రిస్ట్, దంత వైద్యులు డా.ఆనెం చైతన్య, ఎండిఎస్ వారి బృందం సాధారణ వైద్య పరీక్షలు నిర్వహించి, కావలసిన మందులు, పేస్టు, బ్రష్ లను ఉచితంగా పంపిణీ చేసారు. అలాగే ఇటీవల విజృంభిస్తున్న విషజ్వరాలు, మలేరియా, డెంగ్యూ జ్వరాలు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అలాగే పరిసరాల పరిశుభ్రతలపై చక్కని అవగాహన కల్పించారు. ఈ ఉచిత వైద్య శిబిరానికి పెద్దాపురప్పాడు గ్రామంతోపాటు చుట్టుపక్కల గ్రామాల నుండి సుమారు 500 మందికి పైబడి ప్రజలు హాజరై పలు వైద్య సేవలు పొందారు. స్టీఫెన్ ఆనంద్ ఫౌండేషన్ తరపున కాకినాడ నుండి వీరబాబు,న్యూ సీయోన్ బాప్తిస్టు చర్చి తరపున స్థానిక ప్రతినిధి టి.సుష్మ పర్యవేక్షించారు. వైద్య సేవలందించిన డాక్టర్ల బృందానికి, ఇతరత్రా సేవలందించిన ప్రతి ఒక్కరికీ వైద్య పరీక్షలు చేయించుకున్న ప్రజలతోపాటు ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసిన స్టీఫెన్ ఆనంద్ కూడా అభినందనలు, కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో పెద్దాపురప్పాడు గ్రామ సర్పంచ్ బిరుదా శ్రీనివాస అప్పారావు,ఎంపిటిసి పబ్బినీడి ప్రసాద్, మాజీ సర్పంచ్ గొల్లపల్లి ప్రసాద్ గ్రామ పెద్దలు ముడే చంద్రశేఖర్, గుబ్బల రామస్వామి, కాలకురచ కామేశ్వరరావు, పొలినాటి శ్రీనివాస్,కనికెళ్ళ సుబ్బారావు,పొన్నాడ త్రినాధులు తదితరులు పాల్గొన్నారు.

# గుడివాడ తాసిల్దార్ కార్యాలయం ఎదురుగా నిరసన



**గుడివాడ,జూలై 30 (వార్తాప్రభ) :** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ కు నిరసనగా మంగళవారం గుడివాడ తాసిల్దార్ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం ఈరోజు దేశంలో రైతంగం గిట్టుబాటు ధరల కోసం చట్టం చేయాలని అట్లాగే రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. వాళ్ళ సమస్యలు పరిష్కరించాలని ఆందోళన చేస్తున్న కేంద్ర ప్రభుత్వం ఈ బడ్జెట్లో రైతులకు ఎరువులు మీద 24వేల కోట్ల రూపాయలు సబ్సిడీని తగ్గించింది.. అట్లాగే ఆహార ధాన్యాలు సబ్సిడీని తగ్గించారు. ఈ బడ్జెట్ కూడా దేశవ్యాప్తంగా కార్పొరేట్లకు దోచిపెట్టి బడ్జెట్‌లాగా ఉందన్నారు. కాబట్టి ఈ బడ్జెట్ కు నిరసనగా ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఈరోజు నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటి జిల్లా ఉపాధ్యక్షుడు ఆర్‌సిపి రెడ్డి, పట్టణ కార్యదర్శి టి. లక్ష్మణరావు, రైతు సంఘ సీనియర్ నాయకులు నీలం మురళీకృష్ణారెడ్డి, ఉమామహేశ్వరరావు వ్యవసాయదారుల సంఘ నాయకులు, శివ నాగమల్లేశ్వరరావు, రాంబాబు, ఐద్వా నాయకురాలు పి రజిని, బి అరుణ, వ్యవసాయ కార్మిక సంఘ నాయకులు ప్రభుదాసు, కోరుమల్లి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# యుద్ధ ప్రాతిపదికన చర్యలు




**విస్సన్నపేట,జూలై 30 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలోని పుట్రెల మారెమ్మ ఆలయం ఏరియాలో కచ్చా డ్రైనేజీ సిల్ట్ వర్క్ తదితరాలను యుద్ధ ప్రాతిపదికన చేయిస్తున్నట్లు గ్రామ సర్పంచ్ స్వాతి మీడియాకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈవో మురళి పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ ఆర్య క్షత్రియ సంక్షేమ సంఘం అధ్యక్షులుగా గణేష్



**విజయవాడ,జూలై 30 (వార్తాప్రభ) :** అనంతపురంలో ఆంధ్రప్రదేశ్ ఆర్య క్షత్రియ సంక్షేమ సంఘానికి జరిగిన ఎన్నికల్లో అధ్యక్షులుగా భువనగిరి వెంకట గణేష్ గెలుపొందారు . ప్రధాన కార్యదర్శిగా వీరభద్ర నాగరాజు, కోశాధికారిగా పాతర్లపాటి వీరభద్ర దివాకర్ రావు గెలుపొందారు. అధ్యక్షులు గణేష్ మాట్లాడుతూ తన గెలుపునకు కారణమైన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేస్తూ ఆర్య క్షత్రియుల అభివృద్ధికి కృషి చేస్తానని, రాష్ట్రంలో ఉన్న మా వారందరినీ స్వయంగా కలిసి ఎవరికైనా ఏమైనా సమస్యలు ఉన్నవారికి వారి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తానని తెలిపారు. వీరి గెలుపును సంఘ సభ్యులు , ఆర్య క్షత్రియులందరూ హర్షాన్ని వ్యక్తపరుస్తూ వారికి అభినందనలు తెలిపారు.

# దివ్యాంగుల పై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిపై చర్యలు చేపట్టాలి

### ఉమ్మడి జిల్లాల అధ్యక్షుడు రావుల వెంకట్ రెడ్డి



**తొర్రూరు, జులై 30 (వార్తా ప్రభ)**దివ్యాంగులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారి పై చర్యలు తీసుకోవాలని అన్నారు. శనివారం దివ్యాంగుల సేవా సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో దివ్యాంగుల సేవా సమితి ఉమ్మడి జిల్లాల అధ్యక్షుడు రావుల వెంకట్ రెడ్డి మాట్లాడుతూ దివ్యాంగులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన స్మిత్ సబర్వాల్ (ఐఏఎస్) పైన (హెచ్ ఆర్ సి) లో కేసు నమోదు చేయడం జరిగిందని దీనికి అనుకూలంగా దివ్యాంగుల సేవా సంఘం తెలంగాణ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. సేవా సంఘం రాష్ట్ర సలహాదారుడు సమ్మెట వేణుగోపాల్ (అడ్వకేట్) మాట్లాడుతూ అనుచిత వ్యాఖ్యలు గెలిచేసిన వికలాంగుల చట్టం 2016 సెక్షన్ 92 ప్రకారం కేసు నమోదు చేశారని తెలియజేశారు.-రాష్ట్రంలో ఉచిత బస్సు మహిళలకు ఇచ్చిన విధంగా వికలాంగులందరికీ ఉచిత బస్సు సౌకర్యం కల్పించాలి.-రాష్ట్రంలో వికలాంగులందరికీ బ్యాంకులో షురిటి లేకుండా 10 లక్షల లోనివ్వాలి.-ప్రతి జిల్లాకు కమ్యూనిటీ హాల్ నిర్వహించాలి-వికలాంగుల కార్పొరేషన్ లోని డైరెక్టర్ పోస్టులు నియమించాలి-వికలాంగులందరికీ అంత్యోదయ కార్డులు ఇవ్వాలి-వికలాంగులకు జీ. నెం. 56 ప్రకారం మూడు ఎకరాల భూమి ఇవ్వాలి-రాష్ట్రంలో మహిళా శక్తి క్యాంటీన్లో వికలాంగులకు 5% రిజర్వేషన్ ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు బండి స్వరూప రాజయ్య మహాలక్ష్మి రాధిక సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

# కూకట్ పల్లి డివిజన్ జనరల్ సెక్రెటరీగా ఉదయ్ రావు మునగాల నియామకం.



**కూకట్ పల్లి, జులై 30 (వార్తాప్రభ):** శేర్లింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్ మరియు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు ఆదేశాల మేరకు 121 డివిజన్ జనరల్ సెక్రెటరీ గా బాధ్యతలు చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా ఉదయ్ రావు మాట్లాడుతూ పార్టీలో కష్టపడి పని చేసిన వారికి ఫలితం దక్కుతుందని, వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా కాంగ్రెస్ పార్టీ చేపట్టినటువంటి ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేస్తామని దీనికి సహకరించినటువంటి 121 డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులకు మరియు డివిజన్ కార్యవర్గ సభ్యులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అని ఉదయ్ రావు మునగాల తెలిపారు.

# అంతా ఆపరేటర్ దే

### ఎమ్మార్వో లేకుండానే రిజిస్ట్రేషన్ ప్రక్రియ

### రాత్రి ఎనిమిది అయిన ఆగని రిజిస్ట్రేషన్లు కనిపించని ఎమ్మార్వో

### కార్యాలయంలో పైసలు ఇస్తేనే పైలు కదులుతుందని ఆరోపణలు





**తొర్రూర్ జులై 30 (వార్తా ప్రభ)**స్థానిక పట్టణ కేంద్రంలో ఎమ్మార్వో కార్యాలయంలో అంతా ఆపరేటర్ దే అని భూ రిజిస్ట్రేషన్ చేయించుకునే లబ్ధిదారులు అంటున్నారు. ఎమ్మార్వో కార్యాలయంకు రాకుండానే ఆపరేటర్ చేతిలో పెట్టి ఇష్ట రాజ్యాంగ రిజిస్ట్రేషన్లు చేస్తున్నారని బాధితులు ఆరోపిస్తున్నారు. ఎవరైనా ఫోన్ చేసి ఎమ్మార్వో ను అడిగితే తను ఇక్కడ ఉన్నాను అక్కడ ఉన్నాను అంటూ వస్తున్న అంటూ చెప్పుకుంటూ ఉదయం 10 గంటల నుండి సాయంత్రం ఆరు గంటల వరకు కూడా ఎమ్మార్వో కనిపించకపోవడం, హాస్యస్పదంగా మారింది. అయినా కూడా రిజిస్ట్రేషన్లు ఆగకుండా కార్యాలయంలో ఆపరేటర్ నిర్వహించడం చర్చనీయాంశంగా మారింది. దాంతోపాటు చేతివాటం అందిన ఫైలు ముందు అందని ఫైళ్లను అడుగున పెడుతూ ఆపరేటర్ ఇష్టారాజ్యంగా పనిచేస్తున్నాడని, వదంతులు వినిపిస్తున్నాయి. కానీ బాధితులు మాత్రం ఇది నిజమే అని చెప్పుకొస్తున్నారు. ఆఫీసు వేళలో కాకుండా రాత్రి 8 గంటల సమయం లో కూడా రిజిస్ట్రేషన్ల ప్రక్రియ తొర్రూరు ఎమ్మార్వో కార్యాలయంలో కొనసాగడం, విశేషం. పై రవి కార్లు పైసలు లేని వారు ఆఫీస్ చుట్టూ ఎంత తిరిగినా ఎలాంటి పని కూడా కావడంలేదని, ఇదేమిటి అని ఆపరేటర్ని ప్రశ్నిస్తే ఎమ్మార్వో లేడు అది నా నుండి కాదు అంటూ బాధితులను గురాకాయిస్తున్నాడని చెప్పుకొస్తున్నారు. ఇంత జరుగుతున్న ఎమ్మార్వో మాత్రం ఎవరికి కూడా అందుబాటులో ఉండకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. తహసిల్దార్ కార్యాలయంలో అంతా నా ఇష్టం అన్న చందంగా ఆపరేటర్ ఆగడాలు రోజురోజుకు మితిమీరిపోతున్నాయని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కార్యాలయంలో పైసలిస్తేనే ఫైల్ కదులుతుందని బాధితులు బావాటంగానే చర్చించుకుంటున్నారు. ఈ అంశంపై వార్తా ప్రభ తెలుగు దినపత్రిక మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి చరవాణి ద్వారా తహశీల్దార్ ను వివరణ కోరగా సరియైన సమాధానం చెప్పకుండా దాటవేయడం గమనార్హం. కావున జిల్లా కలెక్టర్ ఈ అంశంపై విచారణ చేపట్టి, స్థానిక ఎమ్మార్వో పై కంప్యూటర్ ఆపరేటర్ ఆగడాలపై విచారణ చేపట్టి తాగు చర్యలు తీసుకొని ఈ నయా దందాకు అడ్డుకట్ట వేయాలని స్థానికులు కోరుతున్నారు.

# ప్రమాద బాధ్యులపై క్రిమినల్ కేస్ నమోదు చేయాలి!!

■ సింగరేణిలో వరుస ప్రమాదాల దృష్ట్యా సేఫ్టీ మరింత పెరగాలి ■ 2వ గని ప్రమాద కార్మికులకు బీఆర్ఎస్ అండగా నిలుస్తుంది ■ కొప్పుల ఈశ్వర్, మాజీమంత్రి ■ కోరుకంటి చందర్, మాజీ ఎమ్మెల్యే



**పెద్దపల్లి/ గోదావరిఖని: జూలై 30 (వార్తాప్రభ ప్రతినిధి)**ఇటీవల సింగరేణి రామగుండం రీజియన్ వన్ పరిధిలోని 2వ గనిలో జరిగిన ప్రమాద బాధ్యులపై క్రిమినల్ కేస్ నమోదు చేయాలి అని డిమాండ్ చేశారు మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్. ఈ మేరకు మంగళవారం హైదరాబాదులో చికిత్స పొందుతున్న ప్రమాద కార్మికులను పరామర్శించి వివరాలను అడిగి తెలుసుకున్నారు మాజీలు. అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ..... సింగరేణిలో జరుగుతున్న వరుస ప్రమాదాల దృష్ట్యా సేఫ్టీ మరింత పెరగాలి అని అన్నారు. అలసత్వం ప్రదర్శించే అధికారులను సస్పెండ్ చేయాలన్నారు. 2వ గని ప్రమాద కార్మికులకు బీఆర్ఎస్ అండగా నిలుస్తుంది అని తెలిపారు.

# ఉత్తమ డ్రైవర్లకు ఘన సన్మానం!!

■ ఆర్టీసీలో ఘనంగా ముగిసిన ప్రమాద రహిత వారోత్సవాలు ■ సర్వీసులో ఒక్క ప్రమాదం లేకుండా గుర్తింపు పొందడం ప్రశంసనీయం ■ ఎం.నాగభూషణం, గోదావరిఖని ఆర్టీసీ డిపో మేనేజర్ ■ రాజేంద్రప్రసాద్, రామగుండం ట్రాఫిక్ ఇన్ స్పెక్టర్



**పెద్దపల్లి/ గోదావరిఖని: జూలై 30 (వార్తాప్రభ ప్రతినిధి)**సర్వీసులో ఒక్క ప్రమాదం లేకుండా గుర్తింపు పొందడం ప్రశంసనీయం అని అన్నారు గోదావరిఖని ఆర్టీసీ డిపో మేనేజర్ ఎం.నాగభూషణం, రామగుండం ట్రాఫిక్ ఇన్ స్పెక్టర్ రాజేంద్రప్రసాద్. ఈ మేరకు మంగళవారం గోదావరిఖని ఆర్టీసీ డిపో ప్రాంగణంలో ప్రమాద రహిత వారోత్సవాల ముగింపు వేడుకలను ఘనంగా నిర్వహించి డిపో పరిధిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన డ్రైవర్లు ఆర్.కే. మూర్తి, కే.భూమయ్య, ఎస్.తిరుపతిలను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఇరువురు మాట్లాడుతూ.... 25 సంవత్సరాలు పైగా తమ సర్వీసులో ఒక్క ప్రమాదం కూడా జరగకుండా బస్సులను గమ్యస్థానాలకు చేర్చిన డ్రైవర్లు నిజంగా అభినందనీయులు అని ప్రశంసించారు. అవగాహన సదస్సులతో డిపో పరిధిలో ప్రమాదాల రేటు సైతం గణనీయంగా తగ్గినది అని సంతోషం వ్యక్తం చేశారు.

# తెలంగాణను అభివృద్ధి పథం లో నడిపిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి

### – బోనాలు లో పాల్గొనీ ప్రత్యేక పూజలు నిర్వహించిన శాసనసభ్యులు అరికపూడి గాంధీ



**శేరిలింగంపల్లి,జూలై 29 (వార్తాప్రభ):**తెలంగాణ రాష్ట్ర సంస్కృతి,సంప్రదాయాలకు ప్రతీక అయిన బోనాల పర్వదినం సందర్భంగా మియాపూర్ డివిజన్ పరిధిలోని మియాపూర్ లో బోనాల ఉత్సవాలలో భాగంగా ఫలహారం బండి ఊరేగింపు కార్యక్రమంలో కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సంస్కృతి,సంప్రదాయాలకు ప్రతీక అయిన బోనాల పర్వదినం సందర్భంగా ప్రజలందరికి బోనాల పర్వదిన శుభాకాంక్షలు తెలియచేస్తున్నాను అని, అమ్మ వారి దీవెనలతో ప్రజలంతా సుఖ సంతోషాలతో జీవించాలని అమ్మవారిని వేడుకుంటున్నాను అని, ఎమ్మెల్యే గాంధీ తెలియచేశారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని వాడవాడలో బోనాల జాతర వేడుకలను ఎంతో అంగరంగ వైభవంగా జరుపుకోవలనే ఉద్దేశ్యం తో నియోజకవర్గం లోని ప్రతి గుడికి బోనాల నిధులు మంజూరయేలా కృషి చేశానని,బోనాలు అంగరంగ వైభవంగా జరుపుకునేల హొబోనాలుహొనిర్వహించుకొనేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరుచేయడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియచేస్తున్నాని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్ని మతాల వారు అంగరంగా వైభవంగ పండుగల జరుపుకునేల కృషి చేస్తున్నారు అని,ఎమ్మెల్యే గాంధీ తెలిపారు. తెలంగాణను అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందుకు తీసుకెలుతున్నారని ఎమ్మెల్యే కొనియాడారు. బోనాల సందర్భంగా ప్రతి గుడి వద్ద అన్ని రకాల మౌలిక వసతులు ఏర్పాటు చేశామని,ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండ అన్ని రకాల వసతులు కలిపిస్తూ ప్రశాంత వాతావరణం కలిపించమని, బోనాలు ఎంతో అంగరంగ వైభవంగా జరిగేలా అన్ని ఏర్పాట్లను చేశామని,బోనాల పండుగ మంచి ప్రశాంత వాతావరణంలో జరిగే విదంగా అన్ని రకాల చర్యలు తీసుకున్నామని ఎమ్మెల్యే గాంధీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ రాంచందర్,కాంగ్రెస్ పార్టీ నాయకులు రఘునాథ్ రెడ్డి,మోహన్ ముదిరాజు, ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, బాలింగ్ గౌతమ్ గౌడ్, మహేందర్ ముదిరాజు, శ్రీనివాస్ రాజు,అక్బర్ ఖాన్, భగత్,నరేందర్ బల్లా, శ్రవణ్,రాజు,సుప్రజ మరియు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# బడ్జెట్లో బీసీలకు అన్యాయం

### మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన ప్రదర్శన



**మల్కాజిగిరి: జూలై 30, (వార్తా ప్రభ ప్రతినిధి)**కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు కామారెడ్డిలో జరిగిన బీసీ డిక్లరేషన్ సభలో ఇచ్చిన హామీలు ఒక్కటి కూడా అమలు చేయడానికి ప్రయత్నం చేయకపోవడమే కాకుండా అసెంబ్లీలో ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్లో బీసీలకు చేసిన అన్యాయంపైన, స్థానిక ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇస్తానని చెప్పిన ముఖ్యమంత్రి దాని పైన కూడా స్పష్టత లేకపోవడంను నిరసిస్తూ రాష్ట్ర ఓబిసి మోర్చా అధ్యక్షులు గంధముల ఆనంద్ గౌడ్ పిలుపు మేరకు ఓబీసీ మోర్చా మేడ్చల్ ఉమ్మడి జిల్లా ఆధ్వర్యంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు ఉదయం 11 గంటలకు నిరసన ప్రదర్శన నిర్వహించి, కలెక్టర్ కి వినతి పత్రం అంద చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు ,ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నందనం దివాకర్ పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు సదానందం ముదిరాజ్, వీయాంజల పద్మయ్య ,ఓబీసీ మోర్చా మేడ్చల్ జిల్లా అధ్యక్షులు జె.వి.యన్. మంగేష్ కుమార్ ,మహేంద్ర యాదవ్ ,జిల్లా ప్రధాన కార్యదర్శులు కిషోర్ కుమార్ పోలాకి, జి.భాను చందర్ గారు, రాష్ట్ర నాయకులు వాసంశెట్టి శ్రీనివాస్, టి.వినయ్ శంకర్,సుధారవి,సుజాత ,నాగరాజు తదితర నాయకులు పాల్గొన్నారు



# వార్తా ప్రభ

## హైదరాబాద్

# రిజిస్టర్లు సక్రమంగా నిర్వహించాలి!!

■ పెండింగ్ దరఖాస్తులు తక్షణమే పూర్తి చేయాలి ■ విద్యార్థులకు కావాల్సిన ధ్రువీకరణ పత్రాలు అందించాలి సిబ్బంది సమయపాలన పాటించాలి ■ జి.వి. శ్యాం ప్రసాద్ లాల్, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ)



**పెద్దపల్లి/ రామగుండం: జులై 30 (వార్తాప్రభ ప్రతినిధి)**రిజిస్టర్లు సక్రమంగా నిర్వహించాలి అని రామగుండం తహశీల్దార్ కార్యాలయ అధికారులకు, సిబ్బందికి ఆదేశించారు పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) జి.వి. శ్యాం ప్రసాద్ లాల్. ఈ మేరకు మంగళవారం రామగుండం ఎమ్మార్వో కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేపట్టారు అదనపు కలెక్టర్. ఈ సందర్భంగా కార్యాలయంలోని పలు రిజిస్టర్లను, రికార్డులను పరిశీలించిన అదనపు కలెక్టర్ పలు ఆదేశాలను జారీచేసి సూచనలను తెలిపారు. ధరణి మోడ్యూల్ లో ఉన్న అన్ని రకాల దరఖాస్తులను పెండింగ్ లేకుండా పరిష్కరించాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. విద్యార్థులకు కావాల్సిన ధ్రువీకరణ పత్రాలు అందించాలి అని అన్నారు. సిబ్బంది సమయసాలన పాటించి ప్రజలు నుంచి వచ్చిన అర్జీలకు జవాబుదారీగా ఉండాలని సూచించారు. సిబ్బంది జాగ్రత్తంగా ఉండాలని ఎలాంటి తప్పులు జరిగినా వారిపై శాఖాపరమైన చర్యలు వుంటాయని హెచ్చరించారు.

# అరుణ్ గౌడ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి



**శేరిలింగంపల్లి,జూలై 29 (వార్తాప్రభ):**శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని ఖాజాగూడ చెందిన రంగారెడ్డి జిల్లా అర్బన్ కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు అరుణ్ గౌడ్ మంగళవారం తన పుట్టినరోజు సందర్భంగా గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ని గోపనపల్లి లోని కార్పొరేటర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశాడు. ఈ సందర్భంగా కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి,అరుణ్ గౌడ్ ని శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రాజు,శేఖర్,చందు,సాయి తదితరులు పాల్గొన్నారు.

# మగ్దుం నగర్ లో అన్నదాన కార్యక్రమం నిర్వహించిన కొలుకుల జైహింద్



**జగద్గిరిగుట్ట జూలై 30 (వార్తాప్రభ) :** జగద్గిరిగుట్ట డివిజన్ మగ్దుమ్ నగర్ లో శ్రీ ఎల్లమ్మ పోచమ్మ తల్లి బోనాల పండుగ సందర్భంగా భక్తులు అమ్మవారికి సమర్పించిన ఓడి బియ్యాన్ని మంగళవారం మగ్దుమ్ నగర్ లోని (బొడ్రాయి కమిటీ) ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కొలుకుల జై హింద్ మాట్లాడుతూ బోనాల పండుగ సందర్భంగా అమ్మవారికి సమర్పించిన ఒడి బియ్యాన్ని భక్తులకు స్థానిక ప్రజలకు ప్రసాదంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని తెలిపారు. అమ్మవారి ఆశీస్సులతో బస్తీ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ. నరేందర్. విట్టల్ గౌడ్. లక్ష్మణ్. రాజేష్. వినోద్. .విగ్నేష్. శ్రీను. మహమూద్. బాబురావు. గుల్టన్. శంకర్.జయపాల్ రెడ్డి. బోద రాజు. విట్టల్ మైలారం రాజు. ముదిరాజ్. నర్సింహారెడ్డి. విట్టల్. మనోజ్. ప్రభు. కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు

### పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి



**తొర్రూరు జూలై 30 (వార్తా ప్రభ)**స్థానిక పట్టణ కేంద్రానికి చెందిన పలు పార్టీల నాయకులు కాంగ్రెస్ పార్టీ క్యాంప్ కార్యాలయంలో పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి అనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డిల సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పాలకుర్తిలో నిర్వహించిన ఆత్మీయ ఆహ్వానం కార్యక్రమంలో తొర్రూరు పట్టణానికి చెందిన బిఎస్పి పార్టీ వరంగల్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి పంజా కల్పన, తొర్రూరు మున్సిపల్ కోఆప్షన్ సభ్యుడు మహమ్మద్ జలీల్,బిఆర్ఎస్ 8వ వార్డు అధ్యక్షుడు,మాజీ వార్డు సభ్యుడు కిన్నెర పాండు,ఏఎంసీ మాజీ డైరెక్టర్ అల్లం అర్జున్ రాజ్, బిఆర్ఎస్ నాయకులు కొండపల్లి వెంకటాచలం లు కాంగ్రెస్ పార్టీలో చేరారు. చేరిన వారికి ఝాన్సీ రెడ్డి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మంగళవారం ఈ సందర్భంగా ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీలకు చెందిన నాయకులు పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మెజార్టీ స్థానాలు గెలుచుకునేలా కాంగ్రెస్ నాయకులు అంకితభావంతో పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు హనుమాండ్ల తిరుపతిరెడ్డి,తొర్రూరు పిఎసిఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హమ్యా నాయక్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గంజి విజయపాల్ రెడ్డి పెదగాని సోమయ్య,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్,పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య వైస్ చైర్మన్ జీనుగా సురేందర్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్ భూసాని రాము,నాయకులు నరేందర్ రెడ్డి, కందాడి అచ్చిరెడ్డి, తూనం శ్రావణ్ కుమార్,వెంకన్న యాదవ్, బిక్షం గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు పింగిలి ఉష,తొర్రూరు మండల అధ్యక్షురాలు బూర్గుల ప్రశాంతి తదితరులు పాల్గొన్నారు.

# ఎడిటోరియల్

## మావోలకు మన్యంలో పట్టు పోతోందా ?

మావోయిస్టులు అంటే హడలెత్తిన మన్యంలో మార్పు వస్తోందా. దీనిని చైతన్యానికి సూచికగా చూడాలా అన్న చర్చకు ఆస్కారం ఇచ్చే సంఘటన ఇది. అల్లూరి సీతారామరాజు జిల్లా జి మాడుగుల మండలంలో మావోయిస్టులు వారోత్సవాలు నిర్వహిస్తున్నారు. అయితే మావోలు నిర్వహిస్తున్న వారోత్సవాలు వ్యతిరేకంగా గళం విప్పింది పోలీసులు కాదు, ప్రజా సంఘాలు కాదు, సాధారణ విద్యార్థులు. ఈ జిల్లాలోని పాడేరు నియోజకవర్గం జి మాడుగుల వారపు సంతలో సాధారణ ప్రజలు కాలేజీ విద్యార్థులు కలసి భారీ ర్యాలీ నిర్వహించారు. మావోలకు వ్యతిరేకంగా వారు నినాదాలు చేశారు. అన్ని ప్రాంతాలతో సమానంగా మన్యం అభివృద్ధి కావాలని వారు కోరుకున్నారు. మావోల వల్ల మన్యం అభివృద్ధి కుంటుపడుతుందని విమర్శించారు. మావోలు నిజంగా మన్య ప్రాంతాల అభివృద్ధి గురించి ఆలోచిస్తే రోడ్ల గురించి రవాణా సౌకర్యం గురించి కమ్యూనికేషన్ గురించి మంచినీటి సౌకర్యం గురించి స్థానిక ప్రజలకు సహకరించి ఆ దిశగా పోరాటం చేయాలని కోరారు. అంతేగాని అభివృద్ధి పథంలో నడుస్తున్నప్పుడు దానికి అడ్డుకోవద్దని వారు విజ్ఞప్తి చేశారు. మావోలకు మన్యం మీద ప్రేమ వింటే దేనికీ అడ్డుపడవద్దని ఈ ర్యాలీ సందర్భంగా విద్యార్థులు మావోలకు హితవు పలికారు. ప్రభుత్వాలు ప్రజలకు మంచి చేసే విధంగా అభివృద్ధి గురించి ఆలోచిస్తున్నప్పుడు రోడ్లు వేస్తున్న వారిని ఇబ్బంది పెట్టడం, అలాగే కాంట్రాక్టర్లను ఇబ్బంది పెట్టడం, కమ్యూనికేషన్ వ్యవస్థను సెల్ టవర్లను ధ్వంసం చేయడం సరికాదని ఈ ర్యాలీ సందర్భంగా విద్యార్థులు అంటున్నారు. ఒక విధంగా చూస్తే మావోలకు మన్య ప్రాంతాలలో మద్దతు క్రమంగా తగ్గిపోతోంది. ప్రజలు గతం కంటే మెరుగు అయ్యారని అంటున్నారు. అక్కడా స్మార్ట్ ఫోన్లు వచ్చేశాయి. ప్రపంచంలో ఏమి జరుగుతోంది అన్నది తెలుస్తోంది. నిజంగా అన్యాయమే జరిగితే దానికి వ్యతిరేకంగా పోరాడేందుకు ప్రపంచంలో చాలా మంది ఎంచుకుంటున్న మార్గాలని కూడా ప్రజలు గమనిస్తున్నారు. తుపాకీలు తూటాలతోనే ఏదీ పరిష్కారం కాదని కూడా వారు గ్రహిస్తున్నారు. ఈ క్రమంలోనే పోలీసులకు కూడా గతానికి భిన్నంగా మన్యంలో పట్టు పెరిగింది. ఇక రేపటి యువతగా భావిస్తున్న విద్యార్థులతో ర్యాలీలని నిర్వహించడం ద్వారా మావోలకు ఉన్న పట్టుని పూర్తిగా తగ్గించాలన్నదే అధికారులు పోలీసుల ఆలోచనగా ఉంది. ఏది ఏమైనా మన్య ప్రాంతాలు జిల్లాలుగా మారడంతో పాలన మరింత దగ్గరకు వచ్చింది. ఇదే విధంగా సాగితే మాత్రం మావోలు తమ ఆలోచనలను తమ పోరాట పంధాను కూడా మార్చుకోక తప్పదని అంటున్నారు.

## 43 వ,డివిజనులో మురుగు కాలువల్లో సిల్ట్ పూడికతీత



**విజయవాడ పశ్చిమ జూలై 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)**చిన్నపాటి వర్షానికే 43 వ డివిజనులో మురుగు కాలువల్లో పేరుకుపోయిన సిల్ట్ తొలిగించడానికి శానిటరీ సిబ్బంది తల ప్రాణం తోకకు వస్తుంది. ఇంజినీరింగ్ విభాగం అధికారులు చేసిన పొరపాట్లు శానిటరీ సిబ్బంది కి శాపంగా మారింది. తోడినకొద్ది సిల్ట్ వస్తూనే ఉంది అదే మురుగునీటి పారుదల సవ్యంగా జరిగేలా మురుగు కాలువల నిర్మాణం చేపట్టకుండా అస్తవ్యస్తంగా నిర్మాణపనులు చేపట్టారనే ఆరోపణలు ఉన్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో శానిటరీ సిబ్బంది సిల్ట్ తీయడానికి నిర్వరమంగా పాటు పడాల్సి వస్తుంది. ఇది ఒకరకమైన ఇబ్బంది ఐతే చెత్త సేకరణ కోసం కేటాయించిన వాహనాలు వెళ్లే దారి లేనంతగా ఇరుకుగా వున్న సందుల్లో చెత్త చేకరణ కూడా 43 వ డివిజనులో శానిటరీ సిబ్బందికి సవాల్ గా మారుతున్న పరిస్థితి ఏర్పడింది. ఏదేమైనా ఈ ప్రాంతంలో శానిటరీ సిబ్బంది విధులు నిర్వహిస్తున్న సిబ్బంది సహనానికి ఇది అగ్నిపరీక్ష గా మారింది. మంగళవారం స్థానిక శానిటరీ ఇన్స్పెక్టర్ పిల్లా రమేష్ బాబు ఆధ్వర్యంలో శానిటరీ సెక్రటరీ కే నిర్మల పర్యవేక్షణ లో నేటి గాంధీ ఆశ్రమం రోడ్డు లో మురుగు కాలువల్లో సిల్ట్ తోడారు ఈ కార్యక్రమంలో శానిటరీ మెస్త్రి మిండాల రాఘవులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఈ ఎద్దు ని గోశాలకు తరలించి బతికించండి

### ఎద్దు యజమానిని గుర్తించి తగిన చర్యలు తీసుకోండి

**విజయవాడ పశ్చిమ జూలై 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడలో రోడ్డుపై సంచరిస్తున్న గోవుల యజమానులు వాటిని ఇష్టాసారంగా రోడ్డుపై వదిలేయంవద్దని హెచ్చరించిన మున్సిపల్ కార్పోరేషన్ కమిషనర్ ఆ తరువాత ఆ విషయాన్నే మర్చిపోతే ఎలా..... ఇప్పటికీ గోవులు సంచారాన్ని నియంత్రణ చర్యలు చేపట్టలేదు ప్రతీ ఆదేశాలు జారీ చేసిన అధికారులు పని వత్తిడి వల్ల పాతరేశారే అనుకొందాం....మున్సిపల్ కార్పోరేషన్ సిబ్బంది ఐనా ఆ ఆదేశాలు అమలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అదీ గాలికి వదిలేశారు. రోడ్డుపై అనారోగ్యంతో బాధపడుతున్న గోవులు ఎన్నో వున్నాయి కనీసం వాటినైనా పట్టించుకోకుండా వదిలేస్తున్నారు. చిట్టినగర్ పరిసర ప్రాంతాల్లో రోడ్డుపై ఇటీవలే ఓ ఎద్దు అనారోగ్యంతో బాధపడుతూ తిరుగుతూ ఉంది బక్కచిక్కి పోయి నేడో రేపో కాల ధర్మ చెందేలా నీరసంగా అడుగులో అడుగులు వేస్తూ భారంగా ముందుకు సాగుతోంది. కనీసం ఇలాంటి వాటినైనా గోశాలకు తరలించి చికిత్స చేయించాలని స్థానికులు అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు. అస్సలు ఈ ఎద్దు యజమానిని గుర్తించి అతనిపై తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



# ప్రపంచ మహిళ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం!!!

- ముఖ్య అతిథులుగా మంత్రి కొల్లు, జిల్లా జడ్జి!!!
- తిరిగి ప్రారంభం కానున్న యువ కెరటాలు!!!



**మచిలీపట్నం జూలై 30, (వార్తా ప్రభ ప్రతినిధి)**ప్రపంచ మహిళల అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా మచిలీపట్నం మంగళవారం హిందూ కళాశాల ఆడిటోరియం లో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గనులు, భూగర్భ, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, కృష్ణాజిల్లా న్యాయ సేవ సాధికారి సంస్థ సీనియర్ సివిల్ జడ్జి రామకృష్ణయ్య పాల్గొన్నారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమమును ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఇటీవల వైయస్సార్సీపి ప్రభుత్వంలో మహిళల అదృశ్యం కేసులు నమోదయాయని, దాదాపు 32000 మంది మహిళలు,యువతులు,పిల్లలు కనిపించడం లేదని కేంద్ర నిఘా సంస్థలు నివేదిక ఇచ్చారు. మహిళల అక్రమ రవాణాకు వ్యతిరేకం గా ముఖ్యమంత్రి చంద్రబాబు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పోరాటం చేసిన సంగతి మనందరికీ తెలిసిందేనని మహిళల పై అఘాయిత్యానికి పాల్పడితే



పాల్పడిన వ్యక్తికి అదే చివరి రోజు అవుతుంది అని కొల్లు హెచ్చరించారు. మానవ వనరుల మంత్రి లోకేష్ మహిళలకు పెద్ద ఎత్తున ఉద్యోగ కల్పన చేస్తున్నారని వాటిని అందరూ సద్వినియోగం చేసుకోవాలి అని కోరారు. శ్రీకాకుళం, గుంటూరు లో మహిళలపై జరిగిన దాడులకు దాడికి పాల్పడిన వ్యక్తులపై కఠినమైన చర్యలు తీసుకున్నామని మహిళలపై దాడులకు, అక్రమ రవాణాకు పాల్పడిన వారిపై కఠినంగా శిక్షించాలని ఇప్పటికే చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారని అన్నారు. గతంలో మాదిరిగా మళ్లీ యువ కెరటాలు పున: ప్రారంభిస్తామని మంత్రి కొల్లు విద్యార్థులలో ఉత్సాహాన్ని నింపారు. సీనియర్ సివిల్ జడ్జి రామకృష్ణయ్య మాట్లాడుతూ ప్రపంచ మహిళల అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం గురించి మహిళలకు అవగాహన కల్పించాలని,ఆర్థిక,సామాజిక అసమానతలను ఆసరాగా మహిళలు,చిన్న పిల్లలను అక్రమ రవాణా చేస్తున్నారన్నారు. మనచుట్టుపక్కల ఉన్న వారిని ప్రలోభ పెట్టి మహిళలను,యువతులను,చిన్న పిల్లలు టార్గెట్ చేస్తున్నారని,అక్రమ రవాణాచేయబడినవారు ప్రమాద కరమైన కర్మాగారాల్లో,పరిశ్రమలలో వెట్టి చాకిరి చేస్తూ దుర్భర జీవితం కొనసాగిస్తున్నారని,యువతులను వ్యభిచార గృహాలకు అమ్మి,మత్తుమందు,డ్రగ్స్,మద్యం కు బానిసలుగా చేసి వ్యభిచారం చేయిస్తుంటారని, మహిళలను మానవ అవయువలను అమ్ముకునే ముఠాలకు అమ్మేస్తున్నారన్నారు. పేదరికం లో ఉన్న యువతులను అక్రమరవాణా చేస్తున్నారని యువతి ,యువకుల వివాహ వయస్సును గుర్తుచేసి,వారి హక్కుల పట్ల అవగాహన కల్పించారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సమాజంలో ఉన్న రుగ్మతాలను, యువతి, యువకులు మహిళల సమస్యల పై ఉచితంగా సహాయం పొందగలరు అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ ఎస్పీ గోగుల వెంకటేశ్వరరావు, జిల్లా విద్యాశాఖ అధికారి తహెర సుల్తానా, స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారి సువర్ణ, కృష్ణాజిల్లా తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు కొనకళ్ళ నారాయణరావు, సాంఘిక సంక్షేమ శాఖ జిల్లా అధికారి, దిశ డిఎస్పి నాగరాజు, పద్మావతి జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సింగరాజు భారతి, విద్యార్థి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కనకదుర్గమ్మ ఆలయ శానిటరీ సిబ్బంది ఆధ్వర్యంలో అమ్మవారి కి ఆషాఢ మాసం సారె సమర్పణ



**విజయవాడ పశ్చిమ జూలై 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)**శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రిపై ఆషాఢ మాసం సందర్భంగా మంగళవారం దేవస్థానం నందు ఆలయ పారిశుధ్య(శానిటేషన్)విభాగం వారు ప్రతి సంవత్సరం లాగే శ్రీ అమ్మవారికి పవిత్ర సారె సమర్పించు కార్యక్రమంలో భాగంగా ఈరోజు ఆలయ శానిటేషన్ విభాగం వారి ఆహ్వానం మేరకు డిప్యూటీ కలెక్టర్ మరియు ఆలయ కార్యనిర్వాహణాధికారి కె.ఎస్ రామరావు దంపతులు విచ్చేయగా శానిటేషన్ అధికారులు వీరికి స్వాగతం పలికి దుశ్శాలువతో సత్కరించారు అనంతరం జమ్మిదొడ్డి లోని దేవతా మూర్తుల వద్ద ఆలయ వైదిక సిబ్బందిచే పూజలు నిర్వహించి కార్యనిర్వాహనాధికారి దంపతులు, ఉప కార్యనిర్వాహనాధికారి వారు మరియు ఏఈఓ పి. చంద్రశేఖర్ కొబ్బరికాయలు కొట్టి సారె కార్యక్రమంను ప్రారంభించారు. అనంతరం వీరు కుటుంబసభ్యులతో కలిసి ఊరేగింపుగా కనకదుర్గా నగర్ మీదుగా ఆలయమునకు చేరుకొనగా ఆలయ అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి అమ్మవారి దర్శనం కల్పించారు. అనంతరం మహామండపం 6వ అంతస్తు నందు దేవస్థానం వారు ఏర్పాటు చేసిన అమ్మవారి ఉత్సవ విగ్రహం వద్ద ఆలయ అర్చకులు పూజలు నిర్వహించి, అందరికీ ఆశీర్వాదం అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమములో ఆలయ ఉప కార్యనిర్వాహణాధికారి లీలాకుమార్ , కార్యనిర్వాహక ఇంజినీర్ లింగం రమాదేవి , వైదిక సిబ్బంది మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులు బాల్యం నుండే సేవా గుణం అలవర్చుకోవాలి!

### స్వర్ణదీపం చారిటబుల్ ట్రస్ట్ కు శ్రీ గాయత్రి విద్యార్థుల ఆర్థిక సాయం.




**పొదలకూరు జులై 30 (వార్తాప్రభ)** విద్యార్థులు బాల్యం నుండే సేవా గుణం అలవర్చుకోవాలని శ్రీ గాయత్రి విద్యామందిర్ కరస్పాండెంట్ చైతన్య కుమార్ రెడ్డి అన్నారు. మంగళవారం పాఠశాల ఆవరణలో నెల్లూరు కు చెందిన స్వర్ణదీపం చారిటబుల్ ట్రస్ట్ వారిచే పలు కార్యక్రమాలు ఏర్పాటు చేయించారు. దివ్యాంగుల సంగీత విభావరి ఆకట్టుకుంది. విద్యార్థులు దివ్యాంగులకు, వృద్ధులకు, అనాధలకు సహాయం చేశారు. మొత్తం 11,500 రూపాయలు విరాళాలు సేకరించారు. పాఠశాల కరస్పాండెంట్ చైతన్య కుమార్ రెడ్డి చేతుల మీదుగా ట్రస్ట్ వారికి అందజేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ వారు విద్యార్థులకు అభినందనలు తెలుపుతూ సర్టిఫికేట్లు బహుకరించారు. ఈ కార్యక్రమంలో ప్రినిపాల్ చంద్రబాబు, వైస్ ప్రిన్సిపాల్ ఏడుకొండలు, శ్రీనివాసులు, బాబు, వెంకటేశ్వర్లు, విజయలక్ష్మీ, అనూష, గృహలక్ష్మి, లత, ట్రస్ట్ సిబ్బంది షేక్ రఫీ, ఉమా మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా నీటిపారుదల శాఖ అధికారులతో సమావేశం నిర్వహించిన మంత్రి కొల్లు రవీంద్ర!!!

**మచిలీపట్నం జూలై 30, (వార్తా ప్రభ ప్రతినిధి)**మచిలీపట్నం మంగళవారం కలెక్టరేట్ కార్యాలయంలో నీటిపారుదల శాఖ అధికారుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో గనులు, భూగర్భ , ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొల్లు రవీంద్ర మాట్లాడుతూ నీటిపారుదల శాఖ జిల్లా ఎజెండాలను ప్రస్తావించారు. ప్రస్తుతం నాగార్జునసాగర్ నుండి పులిచింతల ప్రాజెక్టు 10 టీఎంసీల నీటిని విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరామన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పునర్విభజన 2014 చట్టం ప్రకారం విశాఖపట్నంలో ఏర్పాటుచేసిన కృష్ణా రివర్ మేనేజ్మెంట్ బోర్డ్ కార్యాలయమును విజయవాడ ప్రాంతం కు మార్చాలని ఏకగ్రీవముగా ప్రభుత్వాన్ని కోరారు. కృష్ణ డెల్టాల ఔట్సోర్సింగ్ పద్ధతి ద్వారా లస్కర్లను నియమించాలని సమావేశంలో చర్చించారు. గన్నవరం నియోజవర్గంలో పోలవరం కుడి కాలవను 37.2 కిలోమీటర్లు ఏలూరు కాల్వకు అనుసంధానంకు రివైజ్ మిషన్ గన్నవరం ఎమ్మెల్యే ప్రతిపాదించారు 32.10 కోట్లను వెంటనే మంజూరు చేయాలని తీర్మానించారు. ఎట్టి పరిస్థితులను కృష్ణ డెల్టా పరివాహ ప్రాంతం సాగుకు చివరి ఎకరం వరకు నీరు అందే విధంగా చూడటమే ప్రభుత్వ లక్ష్యం అని పంటలు దెబ్బ తినకుండా నీరు అందిస్తామని కొల్లు నీటిపారుదల శాఖ సమావేశంలో తెలిపారు. ఈ కార్యక్రమంలో అవనిగడ్డ నియోజకవర్గ శాసనసభ్యులు మండలి బుద్ధ ప్రసాద్, పెడన నియోజవర్గ శాసనసభ సభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్, పామర్రు నియోజవర్గ శాసనసభ సభ్యులు వర్ల కుమార్ రాజా, కైకలూరు నియోజకవర్గం శాసనసభ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## వామ్మో...వై వి రావు సర్కిల్ చుట్టూ ఇన్ని గోతులా



**విజయవాడ పశ్చిమ జూలై 30, (వార్తా ప్రభ ప్రతినిధి)**ఒకటి కాదు రెండు కాదు వై వి రావు సర్కిల్ చుట్టూ ఉన్న పెద్ద పెద్ద గోతులు వామ్మో... ఇన్ని గోతులా అంటూ వాహన చోదకులు బెంబేలెత్తుతున్నారు. మిల్క్ ఫ్యాక్టరీ సమీపంలోని సి వి ఆర్ ఫ్లై ఓవర్ బ్రిడ్జి దిగి పాముల కాలువ, అజీత్ సింగునగర్ వైపు వెళ్ళే వై వి రావు సర్కిల్ చుట్టూ ఉన్న గోతులు వల్ల అన్ని రకాల వాహనాలు గుల్లవితున్నాయి. అలాగే వాహన చోదకులు వళ్లు కూడా గుల్లవితున్నాయని వాహన చోదకులు అల్లాడుతున్నారు. నిత్యం వేలాది వాహనాలు రాకపోకలు సాగిస్తున్న ఈ సర్కిల్ చుట్టూ ఉన్న గుతులను యుద్ధప్రాతిపదికన మరమ్మతులు చేపట్టి తమ ఇబ్బందులు తొలిగించాలని వాహనాల చోదకులు పాలకులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

## వ్యాపారంకు అడ్డుగా ఉన్నాయని పచ్చని చెట్లు విధ్వంసం



**విజయవాడ పశ్చిమ జూలై 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)** కొత్తూరు తాడేపల్లి రూటులో సి వి ఆర్ ఫ్లై ఓవర్ బ్రిడ్జి దిగువున ఉన్న సి ఎన్ జి బంకు యజమానులు పచ్చ దనం విధ్వంసానికి పాల్పడ్డారు. ఇటీవల ఆ బంకు ఎదురుగా కొత్తగా మరో సి ఎన్ జి బంకు నిర్మించారు. నూతన బంకు మిరిమిట్లు గొల్పే విద్యుత్తు బల్పుల కాంతుల్లో దగదగలాడుతుండగా పాత బంకు రాను రాను తన ఉనికిని కోల్పోతున్న విషయం గ్రహించిన యాజమాన్య తన బంకుకు చెట్లు కొమ్మలు అడ్డుగా ఉన్నాయనే ఆలోచన వచ్చిందే తడవుగా సుమారు 15 చెట్లను నామరూపాలు లేకుండా నరికేసి విధ్వంసానికి బరి తెగించారు. రాష్ట్ర ప్రభుత్వం మొక్కలు నాటండి వాతావరణం కాలుష్యం నివారించండని పదే పదే మొరపెట్టుకొంటుంటే తన బంకు ఉనికిని కాపాడుకకోడానికి బంకు యజమానులు ఇలాంటి దుచ్చర్యకు పాల్పడడంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సంబంధించిన శాఖ అధికారులు బంకు యజమానులు పై తగిన చర్యలు తీసుకోవాలని వృక్ష ప్రేమికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## హమ్మయ్య నిద్ర లేసిన జల వనరుల శాఖ అధికారులు

### ఆక్రమణకు గురైన స్థలంలో హెచ్చరిక బ్యానర్ ఏర్పాటు




**విజయవాడ పశ్చిమ జూలై 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)**జలవనరుల శాఖ అధికారులు ఎట్టకేలకు నిద్ర లేశారు ( మీడియా వారే లేపారు). సి వి ఆర్ ఫ్లై ఓవర్ బ్రిడ్జి సమీపంలో ఉన్న సి ఎన్ జి గ్యాస్ బంకు పక్కన ఉన్న 2 వేల గజాల బుడమేరు స్థలాన్ని వైసీపీ నాయకులు కబ్జాకు పాల్పడ్డారు. మాజీ మంత్రి అనుచరుడు (ఒకనాటి తెదేపా నాయకులు) నేటి వైసీపీ నాయకులు ఈ స్థలాన్ని కబ్జాకు పాల్పడ్డారని మీడియా వెలికితీసి రచ్చ రచ్చ చేయడంతో. మామూళు మత్తులో ఉన్న అధికారులు నిద్ర లేశారు. దాంతో వైసీపీ నాయకుల చెరలో వున్న ఆ స్థలాన్ని ఇది మాదే అంటూ జలవనరుల శాఖా అధికారులు మొక్కుబడిగా ఈ స్థలం జలవనరుల శాఖది ఆక్రమించిన వారు చట్టప్రకారం శిక్షార్హులు అంటూ హెచ్చరిక నోటీస్ బ్యానర్ ఏర్పాటు చేశారు. ఇంతకాలం ఆ స్థలంలో మెరక చేయించినప్పుడు జలవనరుల శాఖ అధికారులు ఇప్పటి వరకు నిద్ర నటించినట్టు ఒప్పుకొన్నట్టేగా అంటూ స్థానికులు విమర్శలు గుప్పిస్తున్నారు.

## డొక్కా సీతమ్మ పేరు పెట్టడం అభినందనియం



**చేజర్ల జులై 30 వార్తాప్రభ)** ప్రభుత్వ బడుల్లో మధ్యాహ్న భోజన పధకానికి స్ఫూర్తి ప్రధాత అపర అన్నపూర్ణ డొక్కా సీతమ్మ పేరు పెట్టడం ఆనందంగా వుందని మడపల్లి యువసేన యూనిట్ ఇంచార్జ్ ముళ్ళపూటి హరీష్ చౌదరి గారు మాట్లాడుతూ ఈరోజు మడపల్లి లోని ప్రాథమిక పాఠశాల, అంగన్వాడీ స్కూల్ నందు మధ్యాహ్న భోజన కార్యక్రమం లో పాల్గొని పిల్లలకి స్వీట్, అరటిపండు ఇచ్చి దగ్గర వుండి వడ్డించారు. రోజు పిల్లలకి ఇలాగే మంచి భోజనం అందించాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులకు చెప్పాడం జరిగింది. ఈ కార్యక్రమం లో యువనాయకులు శ్రీనాథ్, బీజేవైఎం ఉపాధ్యక్షుడు శివారెడ్డి, వినయ్, వెంకటకృష్ణ, భాను ప్రకాష్ పాల్గొన్నారు.

## విద్యార్థులకు స్టేషనరీ పంపిణీ



**ఇబ్రహీంపట్నం, జులై 30 (వార్తా ప్రభ ప్రతినిధి):-** చిలుకూరు ఎంపీ యూపీ పాఠశాలలో విద్యార్థులకు డాక్టర్ బ్రహ్మ దేశం సోషల్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో మంగళవారం స్టేషనరీ, చాక్లెట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో అధ్యక్షుడు బి.వసంత కుమార్, కె.రాము, జి.ఏడుకొండలు, ఎంఈవో సిహెచ్.పుష్పలత, హెచ్ఎం టి.నిర్మల వాణి, శ్రీదేవి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# భార్యను హింసిస్తున్న శాడిస్ట్ భర్త కుటుంబ సభ్యులు!!!

**మచిలీపట్నం జూలై 30, (వార్తా ప్రభ ప్రతినిధి)** మచిలీపట్నం మంగళవారం భార్యపై మూకుమ్మడి దాడికి పాల్పడిన భర్త, కుటుంబ సభ్యుల ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పెద్దల సమక్షంలో వివాహం చేసుకున్న భర్త శాడిస్ట్ గా మారి చిత్రహింసలకు పాల్పడుతున్నాడని దానికి మామ, మరిది,తోటి కోడళ్ళు సహకరిస్తున్నారని లాస్య హిమబిందు ఆవేదన వ్యక్తం చేసింది. విజయవాడకు చెందిన లాస్య మంజుశ్రీ మచిలీపట్నం కు చెందిన వెంకట ముఖర్జీతో 11 సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. వివాహ జీవితంలో ఒక కుమార్తె. కండక్టర్ ఉద్యోగం చేస్తున్న భర్త గత కొన్ని సంవత్సరాల నుండి హిమబిందును మానసికగా, శారీరకంగా చిత్రహింసలకు గురి చేస్తున్నాడు అని తన పుట్టింటి వాళ్లకు తన బాధను చెప్పుకుంది. ఇటీవల ఒక ప్రైవేటు స్కూల్లో రిసెప్షనిస్ట్ గా పనిచేస్తున్న లాస్య హిమబిందు ఉద్యోగం లో చేరిన నాటి నుండి అక్రమ సంబంధం ఉందనే అనుమానంతో తనను మానసికంగా, శారీరకంగా హింసిస్తున్నాడని వాపోయింది. మూడు రోజుల క్రితం భర్త అనుమానం ఎక్కువై లాస్య హిమబిందు పై దాడికి పాల్పడ్డాడు శాడిస్ట్ భర్త, కుటుంబ సభ్యులు. దెబ్బలతో తీవ్ర రక్తస్రావం జరుగుతున్న పట్టించుకోకుండా దాదాపు 12 గంటలు గదిలో నిర్బంధించి దాడి చేశారని బాధిత మహిళ తెలిపింది. తన దగ్గర ఉన్న కటింగ్ బ్లేడ్ ( పట్టుకర్ర)తో పళ్ళను పీకడానికి ప్రయత్నించాడని, దీనికి సహాయంగా మామ, మరిది, మరిది స్నేహితుడు, తోడికోడలు, ప్రోత్సహించారని తెలిపింది. తన భర్త ,కుటుంబ సభ్యుల దాడిలో కాలు విరిగి, తీవ్ర గాయాలైన లాస్య హిమబిందు అపస్మారక స్థితిలోకి వెళ్ళింది. ప్రతిరోజు ఏదో ఒక సమయంలో పుట్టింటి కుటుంబ సభ్యులతో ఫోన్ చేసి మాట్లాడేది. గత శనివారం సాయంత్రం వరకు ఫోన్ రాకపోవడంతో అనుమానం వచ్చిన తన సోదరుడు లాస్య హిమబిందు నెంబర్ కు ఫోన్ చేయగా ఫోన్ లిఫ్ట్ చేయకపోవడంతో సోదరుడు తన బావ సెల్ కు ఫోన్ చేయగా మాట్లాడలేని స్థితిలో ఉన్న లాస్య హిమబిందువును తన



సోదరుడి తో మాట్లాడమని భర్త ఆదేశించగా లాస్య హిమ బిందు మాట్లాడుతూ కన్నీటి పర్యంతం తో జరిగిందంతా తన సోదరుడికి చెప్పటంతో విజయవాడలో ఉన్న సోదరుడు 100కు డయల్ చేసి పోలీసులను ఇంటికి పంపించారు. తీవ్ర గాయాలైన లాస్య హిమబిందును చికిత్స నిమిత్తం 108 వాహనంకు ఫోన్ చేసి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేశారు. లాస్య హిమబిందు కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు చిలకలపూడి సర్కిల్ ఇన్స్పెక్టర్ సతీష్ కుమార్ వేగవంతంగా విచారణ చేపట్టి కేసు నమోదు చేశారు.

## ప్రజాప్రతినిధులు,అధికారులు సమన్వయంతో పని చేసి గ్రామాలను అభివృద్ధి చేయాలి.

■ ముదినేపల్లి ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ.





**ముదినేపల్లి జులై 30 (వార్తా ప్రభ)** ముదినేపల్లి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలోని ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ముందుగా వివిధ శాఖల పనితీరుపై సమావేశంలో చర్చించారు. విద్య,వైద్యం,విద్యుత్, తదితర అంశాలపై అధికారులు తప్పకుండా దృష్టి సాదించాలి అని అన్నారు. అలాగే మండలం లోని ప్రజాప్రతినిధులు అన్ని శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ,మండల అభివృద్ధికి పాటు పడాలని కోరారు. గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ అధికారులు ప్రజలకు కావాల్సిన మౌలిక సదుపాయాలపై దృష్టి సాధించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని అన్నారు, ముఖ్యంగా గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు వేగవంతం చేయాలని ప్రజలను వ్యాధులకు దూరంగా ఉంచాలని సూచించారు. అలాగే అభివృద్ధిలో భాగంగా మండల పరిషత్ కార్యాలయంలో అపరిశుభ్రంగా ఉంటున్న గదులను,ఎంపీపీ చొరవతో,గదులను డెవలప్మెంట్ చేయారు. గతంలో మీటింగ్ హాలు,మండల పరిషత్ పరిసర ప్రాంతాలలో అపరిశుభ్రంగా ఉండేవని అధికారులు కానీ ప్రజాప్రతినిధులు ఇబ్బంది పడేవారని అన్నారు. ఈ కార్యక్రమం లో ముదినేపల్లి జడ్పీటీసీ సభ్యురాలు ఈడే వెంకటేశరమ్మ, ఎంపీడీవో గంగాధర్ రావు,వైస్-ఎంపీపీ లు, చొపర్ల సునీత, రాచురి రాధ,మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు శీలం రామకృష్ణ, మండల పరిషత్ కో -ఆప్షన్ సభ్యులు షేక్ అల్లాబక్షు,అన్ని గ్రామాల ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు,వివిధ శాఖల అధికారులు, పత్రికా విలేకరులు పాల్గొన్నారు.

## అధ్యాపకులు మారుతున్న కాలానుగుణంగా బోధనా పద్ధతులను మెరుగుపరచుకోవాలి

ప్రముఖ వ్యక్తిత్వ వికాస నుపుణులు రోహిత్ నాయర్

**విజయవాడ పశ్చిమ జూలై 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)** అధ్యాపకులు మారుతున్న కాలానుగుణంగా బోధనా పద్ధతులను మెరుగుపరచుకోవాలని ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణుడు రోహిత్ నాయర్ అన్నారు. కాకరపర్తి భావనారాయణ కళాశాల ఐక్యూఏసీ, కంప్యూటర్స్ విభాగాలు ఐసీటీ సంస్థ భాగస్వామ్యంతో 'తరగతి గదిలో బోధనా నైపుణ్యాలు' అంశంపై మూడు రోజుల పాటు అధ్యాపకులకు



నిర్వహించిన తరగతులు మంగళవారం ముగిశాయి. ఈ సందర్భంగా రోహిత్ నాయర్ మాట్లాడుతూ నూతన సాంకేతిక విప్లవం నేపథ్యంలో విద్యారంగంలోనూ అనేక సాంకేతిక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయన్నారు. అదే క్రమంలో బోధనా పద్ధతుల్లోనూ మార్పులు వచ్చాయన్నారు. విద్యార్థులు మరింత సమర్థవంతమైన బోధనను కోరుకుంటున్నారని చెప్పారు. వారి ఆలోచనలు, నూతన సాంకేతికత విజ్ఞానాలతో కూడిన పద్ధతుల్లో బోధన కొనసాగాలన్నారు. అంతేకాకుండా అదేవిధంగా విద్యార్థులను సమర్థవంతంగ తీర్చిదిద్దేందుకు అధ్యాపకులు సైతం నిరంతరం అధ్యయనశీలురుగా ముందుకు సాగాలన్నారు. మారుతున్న కాలమాన పరిస్థితులకు అనుగుణంగా అధ్యాపకులు సైతం తమతమ రంగాలకు సంబంధించిన ఆధునిక ఆవిష్కరణలు, సమకాలిన అంశాలపై పట్టు సాధించినప్పుడే విద్యార్థులకు మెరుగైన బోధనను అందించగలరని వివరించారు. ముగింపు సభకు అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వీ నారాయణరావు మాట్లాడుతూ విద్యార్థులను పూర్తిస్థాయిలో తీర్చిదిద్దేందుకు నిరంతరం పలు కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. విద్యార్థులతో పాటుగా అధ్యాపకులను సైతం ఉన్నతంగా తీర్చిదిద్దేందుకు ఈ విధమైన తరగతులను సైతం నిర్వహిస్తున్నట్టు వివరించారు. కార్యక్రమాన్ని ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ జీ కృష్ణవేణి, కంప్యూటర్స్ విభాగాధిపతి పీ రవీంద్ర తదితరులు నిర్వహించారు.

## ఇసుక అక్రమ తరలింపు పై కేసు నమోదు చేసిన స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో

**జగ్గయ్యపేట జులై 30 (వార్తప్రభ)** పట్టణం లోని శాంతి నగర్ నందు అనధికారికంగా ఇసుకను జె సి బి మిషన్ సహాయం తో లోడింగ్ చేస్తూన్న వ్యక్తిని సోమవారం రాత్రి జగ్గయ్యపేట స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో స్టేషన్ ఇనస్పెక్టర్ ఎస్ . మణికంఠ రెడ్డి మరియు సిబ్బంది అదుపులోనికి తీసుకున్నారు. జగ్గయ్యపేట పట్టణంలో శాంతి నగర్ నందు నివాసం ఉంటున్న పగడాల శ్రీనివాస రెడ్డి అనే వ్యక్తి తన యొక్క స్థలంలో అనధికరికంగా 40 టన్నులు ఇసుకను నిల్వ ఉంచి సోమవారం రాత్రి సమయంలో దానిని జె సి బి మిషన్ సహాయ%శీ%తో బయటకు తరలి%శీ%చుటకు ప్రయత్నిస్తుండగా స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో , జగ్గయ్యపేట వారు దాడిచేసి పట్టుకొన్నారు. టిప్పర్ యజమానిని,టిప్పర్ డ్రైవర్ ను, జె సి బి ఆపరేటర్ ను అదుపులోకి తీసుకొని ,30 టన్నులు ఇసుకతో సహా టిప్పర్ ను మరియు జె సి బి మిషన్ ను స్వాధీనం చేసుకొని తదుపరి చర్యల నిమిత్తం జగ్గయ్యపేట టౌన్ పోలీస్ స్టేషన్ నందు వశపరచడమైనది.



**IN THE COURT OF II ADDL. SENIOR CIVIL JUDGE AT VIJAYAWADA**
**I.P. No. 7/2023**

**BETWEEN :-**

వందనపు కవిత ... పిటీషనర్

మరియు

అట్లూరి రాధాకృష్ణ మరియు 10 మంది ఇతరులు ... రెస్పాండెంట్స్

ఆర్-2 : సి. నాగేశ్వరరావు, హిందు, వయస్సు : 53 సం.లు., నివాసం : డోర్ నెం. 74-6/6-19, శ్రీ విజయ కనకదుర్గా అపార్ట్మెంట్, ప్లాట్ నెం. 303, సకీల్ పీర్ అహ్మద్ 296, వీర్ సవర్కర్ రోడ్, అయ్యప్పనగర్, విజయవాడ. ... 2వ రెస్పాండెంట్

ఆర్-3 : సిహెచ్. చెన్నయ్య, వయస్సు : 55 సం., షాప్ అడ్రసు : మల్లీజ్ జనరల్ స్టోర్స్, యనమల కుదురు లాకులు, సచివాలయం బిల్డింగ్, మెయిన్ రోడ్డు, యూనియన్ బ్యాంకు ప్రక్కన, కిశోర్ నగర్, అయ్యప్ప బజార్ ఎదురు, విజయవాడ. ... 3వ రెస్పాండెంట్

ఆర్-5 : బి. ప్రసాదరెడ్డి, హిందు, వయస్సు:65 సం., నివాసం: సతీష్ నిలయం, నియర్ డోరు నెం. 14-165, శివాలయం రోడ్డు, 2వ లైన్, మహదేవపురం కాలనీ, సనత్‌నగర్, విజయవాడ. ... 5వ రెస్పాండెంట్

ఆర్-6 : జె. సత్యనారాయణ, హిందు, వయస్సు : 57 సం., నివాసం : డోర్ నెం. 3-156, విష్ణుపురం కాలనీ, పోరంకి, విజయవాడ. ... 6వ రెస్పాండెంట్

ఆర్-10 : యం. వీర ఆంజనేయులు, హిందు, వయస్సు: 68 సం., నివాసం : శ్రీరామచంద్ర నగర్, శ్రీ సాయి ఫ్యామిలీ రెస్టారెంట్ వెనుక, జి.యం.సి.-హెచ్.జి-6, విజయవాడ. ... 10వ రెస్పాండెంట్

ఆర్-16 : గద్దం రాజు, తండ్రి : ఆదినారాయణ, హిందు, వయస్సు : 55 సం., నివాసం : నాగ పోతరావు సెంటర్, మచిలీపట్నం. ... 16వ రెస్పాండెంట్

ఆర్-18 : ఎ. నాగరాజు, తండ్రి : సూర్య ప్రకాశరావు, హిందు, వయస్సు : 59 సం., రిటైర్డ్ టీచర్, వంకాయల బాపనయ్య రైల్ మిల్ దగ్గర, మచిలీపట్నం. ... 18వ రెస్పాండెంట్

ఆర్-19 : సిహెచ్. సురేష్ బాబు, హిందు, వయస్సు : 45 సం., నివాసం : జగన్నాధపురం, తేజూన్ రెసిడెన్సీ, అక్కాయపాలెం, విశాఖపట్నం. ... 19వ రెస్పాండెంట్

పై నెంబరు దివాలా పిటీషన్‌ను, పిటీషనర్ పై కోర్టులో ఫైల్ చేయగా దానిలో రెస్పాండెంట్స్ అయిన మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపిననూ తీసుకొనకుండా త్రిప్పి పంపిన కారణంగా 2వ, 3వ, 5వ, 6వ, 10వ, 16వ, 18వ మరియు 19వ రెస్పాండెంట్స్ అయిన మీ హాజరు నిమిత్తం శ్రీ కోర్టు వారు ది. 06-08-2024నకు వాయిదా వేసినారు. సదరు తేదిన ఉదయం గం. 10-30 ని.లకు 2వ, 3వ, 5వ, 6వ, 10వ, 16వ, 18వ మరియు 19వ రెస్పాండెంట్స్ పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా కానీ, మీ తరపున న్యాయవాది ద్వారా గాని హాజరై తమకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల మీ పరోక్షంగా తీర్మానం చేయగలరని తెలియజేయడమైనది.

వాయిదా తేది : 06-08-2024

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

ఇట్లు : పేర్ని నాగ పవన్ కుమార్, యం.కామ్, ఎల్.ఎల్. బి.,
డా. జి. మధుసూధన్, డి. కృష్ణారావు
అడ్వకేట్స్, పటమట, హైస్కూల్ రోడ్, విజయవాడ-10. ఫోన్ : 98851031119.

30-7-2024

## తల్లికి వందనం పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఈ ఏడాది నుండే అమలు చెయ్యాలి

■ నేటి గాంధీ ఆర్ ఆర్ గాంధీ నాగరాజన్ డిమాండ్







**విజయవాడ పశ్చిమ జూలై 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఎన్డీయే కూటమి తెదేపా ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు ప్రకారం తల్లికి వందనం పథకాన్ని ఈ ఏడాది నుండే అమలు చేయాలని నేటి గాంధీ ఆర్ ఆర్ గాంధీ నాగరాజన్ డిమాండ్ చేశారు. మహాత్మాగాంధీ ని అతిదారుణంగా హత్య చేసిన రోజు జనవరి 30-1948వ తారీఖుని గుర్తు చేస్తూ....ప్రతి నెల అదే 30వ తారీఖుని దేశంలో ప్రజలు మర్చిపోకుండా నేటి గాంధీ ఆర్ ఆర్ గాంధీ నాగరాజన్ ప్రతినెలా 30 తేదేన కళ్ళకు గంతలు కట్టుకుని నిరసన వ్యక్తం చేస్తున్న విషయం తెల్సిందే. ఆ క్రమంలో ఆయన తొలుత కళ్లకు గంతలు కట్టుకొని మంగళవారం గాంధీ దేశం ట్రస్ట్ కార్యాలయంలో నిరసన వ్యక్తం చేశారు. ఆ తరువాత అలాగే కళ్లకు గంతలతో పాదయాత్ర చేస్తూ జిల్లా కలెక్టర్ కార్యాలయం చేరుకొని తల్లికి వందనం అమలు చేయాలని వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాధ్యం కాని మాటలు చెప్పే రాజకీయ నాయకులకు వందనం, శతకోటి వందనం.నీతి లేని రాజకీయ నాయకులకు వందనం, శతకోటి వందనం. పాలకులకుఅబద్ధాల పునాదుల మీద పరిపాలించటమే లక్ష్యంగా మారినా విధానమే, వారిప్రజాస్వామ్య విధానం. వీరి మత్తులో పడిన ప్రజలు ఎప్పుడు ఆలకిస్తారో ఏమో? అంటూ సెటైర్లు వేశారు. ప్రజాస్వామ్యం,అది కార్పొరేట్ వ్యవస్థగా మారి పోతుంటే గాంధీగారు కళలునెరవేరేదెప్పుడు? ఎందరో అమరవీరుల త్యాగాలకు ఫలితం దక్కేదెప్పుడు .అందుకే నేను గాంధీగా ప్రశ్నిస్తున్నా అన్నారు. ఎందుకంటే ప్రతి పక్షం బలాన్ని కోల్పోవటమే ప్రజాస్వామ్యంబలహీనమైంది. పత్రికలు స్పందించకుంటే, చచ్చేను ప్రజాస్వామ్యం.....హత్యచారాలకు, ఆడపడుచులు బలైపోతుంటే మానవులు మాధకద్రవ్యాల మత్తులోనరికి చంపుతుంటే మృగాలుగా మారిఅతిదారుణంగాప్రజాస్వామ్యం ఖునీ అవుతుందని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. ఏ హామీలుతో పరిపాలనా పగ్గాలు చేపట్టారో వాటిల్లో ప్రాధాన్యతలో మొదటి స్థానంలో వున్న అమ్మకు వందనం వచ్చే ఏడాది కాకుండా ఈ ఏడాదే అమల్లోకి తేవాలని నీటి గాంధీ ఆర్ ఆర్ గాంధీ నాగరాజన్ రాష్ట్ర ప్రభుత్వంని డిమాండ్ చేశారు.

## విద్యార్థులు ప్రభుత్వ పథకాలు ఉపయోగించుకుని మంచి ప్రతిభ కనబరచాలి

■ టిడిపి రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి ఆంద్రాజు శ్రీనివాసరావు.



**కలిదిండి జులై 30 (వార్తా ప్రభ)** ప్రభుత్వ పాఠశాల లోని విద్యార్థులు అందరూ ప్రభుత్వం ఇస్తున్న సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర స్టూడెంట్స్ కిడ్స్ ఉపయోగించుకుని,ఉత్తమ ఫలితాలను సాధించాలని టిడిపి రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి అంద్రాజు శ్రీనివాసరావు అన్నారు. కైకలూరు నియోజకవర్గం,కలిదిండి మండలం,మట్టగుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రభుత్వం ఇస్తున్న సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర స్టూడెంట్ కిడ్స్ ను ఉపాధ్యాయులు గ్రామ పెద్దలతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డొక్కా సీతమ్మ మధ్యాహ్నం బడి భోజనమును పరిశీలించి,విద్యార్థులతో ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో నాగిడి వీరబ్రహ్మం,అంద్రాజు దుర్గారావు,నల్ల మోతి వెంకటేశ్వరరావు,తిరుమణి పాండురంగారావు,తిరుమణి గోపాలకృష్ణ,మోకా రాంబాబు, ఒడుగు గణపతి,తిరుమల శెట్టి ఈశ్వరపరశురాముడు,దున్న సత్యనారాయణ,ప్రధానోపాధ్యాయులు ఎన్ బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## నిజాయితీకి నిలువుటద్దం కామ్రేడ్ దివంగత మాజీ ఎమ్మెల్యే ఉప్పలపాటి రామచంద్రరాజు

■ సీపీఐ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు



**విజయవాడ పశ్చిమ జూలై 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)** నీతి, నిజాయితీలకు నిలువుటద్దం కామ్రేడ్ దివంగత మాజీ ఎమ్మెల్యే ఉప్పలపాటి రామచంద్ర రాజు అని సిపిఐ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు అన్నారు. నగర కమ్యూనిస్టు పార్టీ నాయకులు మాజీ శాసనసభ్యులు ఉప్పలపాటి రామచంద్రరాజు 21వ వర్ధంతి సందర్భంగా పాతబస్తీ లెనిన్ భవన్ లో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా కోటేశ్వరరావు మాట్లాడుతూ నగరంలో కమ్యూనిస్టు పార్టీ విస్తరణకు కామ్రేడ్ ఉప్పలపాటి ఎంతగానో కృషి చేశారని కామ్రేడ్ తమ్మిన పోతరాజు సహచర్యంలో ఎంతో మంది యువకులను పార్టీ వైపు ఆకర్షింప చేశారని నగర కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శిగా పలు పర్యాయాలు మున్సిపల్ కౌన్సిలర్ గా విజయవాడ పశ్చిమ నియోజకవర్గం శాసనసభ్యులుగా నగర సమగ్రాభివృద్ధికి కృషి చేశారని ముఖ్యంగా పాతబస్తీలోని కొండ ప్రాంత అభివృద్ధిలో తన పాత్ర ఎంత ఉందన్నారు. ముఠా కార్మికుల హక్కుల సాధనకై కృషిచేసి వారికి ముఠా సాంప్రదాయాన్ని నెలకోల్పారన్నారు. తన యావదాస్తిని అమ్మగా వచ్చిన డబ్బును పలు ప్రజా సంఘాలకు ఇవ్వటం మరియు ముఠా కార్మికుల పిల్లల చదువుల కోసం ట్రస్టును ఏర్పాటు చేసి విద్యార్థులకు స్కాలర్షిప్ ఇవ్వటం జరిగిందని అన్నారు. ఈ శ్రద్ధాంజలి ఘటించిన వారిలో నగర సిపిఐ కార్యదర్శి వర్గ సభ్యులు మూలి సాంబ శివ రావు, తాడి పెడియ్య, పంచదార్ల దుర్గాంబ, కార్యవర్గ సభ్యులు సింగ రాజు సాంబ శివ రావు, ఏ ఐ టి యు సి నగర అధ్యక్షులు కె.ఆర్ ఆంజనేయులు, ముఠా కార్మి క నాయకులు వియ్యపు నాగేశ్వరరావు, చొప్ప శ్రీరాములు, బత్తుల తిరుపతయ్య ,చీరల రామస్వామి, మోకా దుర్గారావు, సి హెచ్ ఎల్ వి పి మారుతీ రావు, ప్రజానాట్య మండలి నాయకులు ఆర్ పిచ్చయ్య, మహిళా సమాఖ్య నాయకులు దుర్గాశి రమణమ్మ,తదితరులు,

## నేత్ర వైద్య శిబిరముకు విశేష స్పందన

**వత్సవాయి జులై 30 (వార్తప్రభ)** కొమరగిరి ట్రస్ట్ మరియు చిన్నఅవుటుపల్లి పిన్నమనేని సిద్దార్థ్ కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో వత్సవాయి మండలం కాకరవాయి గ్రామం లోని మండల పరిషత్ పాఠశాల లో మంగళవారం నిర్వహించిన కంటి వైద్య శిబిరం లో 118 మంది కి పైగా కంటి వైద్య పరీక్షలు చేయించుకోవటం జరిగింది .వారిలో 18 మందికి కంటి ఆపరేషన్ నిమిత్తం రిఫర్ చేయడం జరిగింది. వారిని పిన్నమనేని సిద్ధార్థ వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో ప్రత్యేక బస్ లో పంపించడం జరిగింది. ఈ కార్యక్రమం లో కాకరవాయి గ్రామ సర్పంచ్ గుర్రం సత్యవతి రామారావు, గ్రామ పెద్దలు ఏప్పూరి నాగశ్రీను, గ్రామ రామాలయం కమిటీ కన్వినర్ స్వామి, కొమరగిరి ట్రస్ట్ చైర్మన్ కొమరగిరి భరద్వాజ్, ట్రస్ట్ ప్రతినిధి గంగవరపు శ్రీనివాస్, పీఆర్ ఓ రాఘవ , డాక్టర్స్ జాహ్నవి, విభా, ప్రిస్కిల్లా మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## తెలుగు నవ గర్జన పార్టీ కైకలూరు నియోజకవర్గం ఇన్చార్జి గా గూట్ల ఈశ్వర్ కు బాధ్యతలు

**కైకలూరు జూలై 30 (వార్తా ప్రభ)** ఏలూరు జిల్లా,కైకలూరు నియోజకవర్గం,తెలుగు నవ గర్జన పార్టీ ఇంఛార్జిగా గూట్ల ఈశ్వర్ ను నియమిస్తూ ఉత్తర్వులు జారీచేసిన తెలుగు నవ గర్జన పార్టీ వ్యవస్థాపకులు,జాతీయ అధ్యక్షులు కాట్రూ నాగబాబు, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పుట్టా కుమార్ నియమిత పత్రాన్ని ఈశ్వర్ కు అందజేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,యువత రాజకీయాల్లోకి రావాలి దేశ భవిష్యత్తును మార్చాలని,పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనాలని,నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యల పై పోరాడాలని కోరారు. అనంతరం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పుట్టా కుమార్ మాట్లాడుతూ,మీకు ఇచ్చిన అవకాశాన్ని బరువు అనుకోకుండా బాధ్యతగా భావించి పని చేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఈశ్వర్ మాట్లాడుతూ,పార్టీ అధ్యక్షులకు నా కృతజ్ఞతలు, మీరు నా మీద నమ్మకంతో ఇచ్చినటువంటి ఈ బాధ్యతను ప్రజల శ్రేయస్సు కోసం ఉపయోగిస్తానని, మీకు మన పార్టీ కి మంచి పేరు తెచ్చేలా కృషి చేస్తానని తెలిపారు.

## మనకు అందుబాటులో ఉన్న వైద్య సదుపాయాలు సద్వినియోగం చేసుకోండి

■ దూరప్రాంతాలకు పరుగులు తీయ్యొద్దు ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దు ■ జనసేన పార్టీ నాయకురాలు తిరుపతి అనూష పిలుపు



**విజయవాడ పశ్చిమ జూలై 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మనకు అందుబాటులో ఉన్న వైద్య సదుపాయాలు సద్వినియోగం చేసుకోవాలని జనసేన పార్టీ నాయకురాలు తిరుపతి అనూష పిలుపునిచ్చారు. మంగళవారం ఆమెభవానిపురం హౌసింగ్ బోర్డు కాలనీలో ఉన్న పట్టణ ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా అనూష మాట్లాడుతూ స్థానికంగా మనకు అందుబాటులో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అన్ని రకాలుగా మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నారన్నారు. స్థానిక ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని దూరంగా ఉన్న ఆసుపత్రికి పరుగులు తీసి ప్రాణాల మీదకు తెచ్చుకోవడం సరైనది కాదన్నారు. హాస్పిటల్ ను సందర్శించిన జనసేన పార్టీ నాయకురాలు తిరుపతి అనూష ఇక్కడ హాస్పిటల్లో 62 రకాల వ్యాధులకు ఉచిత టెస్టులు చేస్తున్నారని అలాగే 170 వ్యాధులకు సంబంధించిన మందులను ఉచితంగా అందజేస్తారని ప్రజలందరూ కూడా మీకు దగ్గర లో ఉన్న పట్టణ ఆరోగ్య కేంద్రాలని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరుకుంటున్నా అన్నారు. ఒక్కసారి ఇలాంటి చోట వైద్య సేవలు పొందిన వారు తమ ఇరుగు పొరుగు వారిక్కూడా ఇక్కడ వైద్య సేవలు గురించి అవగాహన కల్పించాని అనూష పిలుపునిచ్చారు.

## మద్యం అక్రమంగా తరలిస్తున్న నలుగురి అరెస్ట్

**ఇబ్రహీంపట్నం జూలై 30 (వార్తా ప్రభ ప్రతినిధి):-** ఇబ్రహీంపట్నం రింగ్ సెంటర్ లో వాహన తనిఖీలు చేస్తుండగా హైదరాబాద్ వైపు నుంచి వస్తున్న కారులో అక్రమంగా మద్యం తరలిస్తున్న నలుగురిని ఇబ్రహీంపట్నం పోలీసులు అరెస్ట్ చేశారు. పోలీసులు తెలిపిన సమాచారం ప్రకారం యాదగిరి, ఎల్లాగౌడ్, మాలావత్ కెష్య,రాములు మెదక్ జిల్లా తెలంగాణ కు చెందినవారు 9 బాటిల్ అక్రమంగా తరలిస్తూ పోలీసులు పట్టుబడ్డారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## దివ్యాంగ విద్యార్థులకు స్టేషనరీ పంపిణీ

**ఇబ్రహీంపట్నం జూలై 30(వార్తా ప్రభ ప్రతినిధి):-** ఇబ్రహీంపట్నం ఫెర్రీ భవిత శిక్షణా కేంద్రం నందు సీయోను మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో దివ్యాంగ విద్యార్థులకు స్టేషనరీ పంపిణీ చేశారు. 3000 వేల రూపాయలు ఆర్థిక సాయాన్ని అందించారు. మానసిక వైకల్యం, వికలాంగులైన విద్యార్థిని విద్యార్థులకు అవసరమైన పెన్ను,పెన్సిల్, స్కేలు, రబ్బర్, క్రేయాన్స్, ఎగ్జామ్స్ పాడ్ పంపిణి చేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్య



అతిథిగ అమెరికా ముందు విచ్చేసిన సిస్టర్ అలెక్సు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మానసిక శారీరక వికలాంగులైన విద్యార్థినీ విద్యార్థులకు ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని, వారిలో ఆత్మస్థైర్యాన్ని నింపి వారి భవిష్యత్తుకు పునాదులు వెయ్యాలని కోరారు. డైరెక్టర్ మోగులూరి సురేష్ బాబు మాట్లాడుతు విద్యార్థులు మంచి క్రమ శిక్షణ, శ్రద్ధతో విద్యను అభ్యసించి,ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ మోగులూరి సుశేశ్వర రావు,బ్యూల,ఎం రాజేష్,బాబు, పాపారావ,సువర్ణరాజు,రాజారావు,కిరణ్ కుమార్,ఉషా కిరణ్ పాఠశాల ఉపాధ్యాయులు ఉషారాణి,చంద్రవతి పాల్గొన్నారు.

## పంతులమ్మ ప్రబోధం



ఆధ్యాత్మిక చింతన
మోక్షానికి వంతెన
మంచి పనులు చేస్తే
బ్రతుకంతా దీవెన
భగవంతుని సన్నిధి
మనిషికదే పెన్నిధి
దైవ నామ ధ్యానము
పెంచుతుంది జ్ఞానము
పెద్దలను చులకన
చేస్తే ఇక వేదన
ఎవరిని చేయరాదు
ఏమాత్రం హేళన
హద్దు లేని కోపము
చెరుపును ఆరోగ్యము
మది నిండా శాంతము
జీవితాన భాగ్యము

**-గద్వాల సోమన్న**
9966414580

# రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారు : సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి



**పొదలకూరు జులై 30 (వార్తాప్రభ)** ఐదేళ్ల వైసీపీ పాలనలో రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని సర్వేపల్లి శాసన సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ధ్వజమెత్తారు.పొదలకూరు పట్టణంలోని ఆర్అండ్ బి అతిథి గృహంలో మంగళవారం ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు పుస్తకాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత ప్రభుత్వం ఐదు సంవత్సరముల నుండి పుస్తకాలను పంపిణీ చేయలేదని నాడు నేడు చూడమంటారని లోకేష్ విద్యా శాఖ మంత్రి అయిన తర్వాత పంపిణీ చేయడం జరిగిందన్నారు. గత ప్రభుత్వంలో మంత్రులు గాని ముఖ్యమంత్రి గాని శాఖల వారిగా సమీక్షలు నిర్వహించకుండా కమిషన్లు ఏ విధంగా వస్తాయో చూసుకున్నారని చివరికి ఏమైందని ప్రశ్నించారు. ఘోరమైన వైఫల్యాలు చవిచూశామన్నారు. ఇలా చెప్పుకుంటూ పోతే చాలానే ఉన్నాయన్నారు. మంత్రులైన ముఖ్యమంత్రులైన అధికారులతో సమీక్షలు పెట్టిన పాపాన పోలేదని తెలిపారు. సెక్రటేరియట్ కు ఎప్పుడైనా పోయారా ఏ శాఖ గురించైన ఏ మంత్రికైనా తెలుసా రాష్ట్రాన్ని సర్వనాశనం చేసి అదోగతి పాలు చేశారని అన్నారు. పొదలకూరులో బాలికల వసతి గృహం శిధిలావస్థకు చేరి బాలికలు బిక్కు బిక్కుమంటూ ఉంటున్నారని పట్టించునే నాధుడే కరువయ్యారని అన్నారు. అనంతరం ఈ కార్యక్రమంలో టిడిపి మండలాధ్యక్షుడు తలచీరు మస్తాన్ బాబు పట్టణ అధ్యక్షుడు బొద్దులూరు మల్లికార్జున్ నాయకుడు బక్కయ్య నాయుడు జనసేన సర్వేపల్లి నియోజవర్గ అధ్యక్షులు బొబ్బేపల్లి సురేష్ నాయడు మండల మహిళా అధ్యక్షురాలు ఆదాల సుగుణమ్మ మైనారిటీ నాయకులు జమీర్ భాషా ఖాదర్ భాషా బోగోలు భాస్కర్ రెడ్డి,దేగా యశ్వంత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# నామినేటెడ్ పదవుల్లో యువతకు ప్రాధాన్యత ఇవ్వాలి



**విజయవాడ పశ్చిమ జూలై 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఎన్డీయే కూటమి తెదేపా పాలనలో నామినేటెడ్ పదవుల్లో యువతకు ప్రాధాన్యత ఇవ్వాలని విజయవాడ పశ్చిమ తెలుగు యువత అధ్యక్షులు ఆర్ మాధవ్ రాష్ట్ర మంత్రి రామ్ ప్రసాద్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు.తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో రాష్ట్ర మంత్రి రాంప్రసాద్ రెడ్డి , కంభంపాటి రామ్మోహన్ , తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు ని మంగళవారం తెలుగు యువత నాయకులు మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. రానున్న రోజుల్లో వేసే నామినేట్ పోస్టులకు యువతకి ప్రాధాన్యత ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి, తెలుగు యువత షేక్ గాలిబ్ షాహిద్, పశ్చిమ నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు ఆర్ మాధవ, తెలుగు యువత అధికార ప్రతినిధి తమ్మిన శేఖర్, ఎం అప్పన్న, సందక వెంకట్రావు, పల్లపు అబ్రహం పాల్గొన్నారు.

# ఘనంగా వీర అభయ ఆంజనేయ స్వామి వేడుకలు

బలిజ జన సేవా సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు

ముఖ్య అతిథులుగా పాల్గొన్న సర్వేపల్లి శాసన సభ్యులు సోమిరెడ్డి

**పొదలకూరు జులై 30 (వార్తాప్రభ)** గత ఐదేళ్లపాటు రాష్ట్రంలో సర్వేపల్లి



నియోజకవర్గంలో సాగిన అరాచక విధ్వంస రాక్షస పాలనను పారద్రోలిన వీర అభయాంజనేయ స్వామి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో పరుగులు పెట్టించేందుకై పాలకులకు శక్తి సామర్థ్యాలను. రాష్ట్ర ప్రజలకు అష్టైశ్వర్యాలు ఆయురా రోగ్యాలను ప్రసాదించాలని ఆంజనేయ స్వామిని మనసారా వేడుకున్నట్లు మాజీ మంత్రి సర్వేపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పేర్కొన్నారు. పొదలకూరు పట్టణంలోని మారుతి నగర్ నందు వెలసి ఉన్న శ్రీ వీర అభయాంజనేయ స్వామి దేవస్థానంలో 9 వ మంగళవారాన్ని పురస్కరించుకొని బలిజ జన సేవా సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజాలు నిర్వహించారు.ఆలయ పండితులు వేదమంత్రాలు నడుమ పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.అనంతరం బలిజ జన సేవా సంఘం నేతలతో కలసి భక్తులకు అన్నదాన వితరణ చేశారు.

# గంటా వెంకటేశ్వర్లు ను అభినందించిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య

**జగ్గయ్యపేట జులై 30 (వార్తప్రభ)**జులై నెల 21నుండి 26 వరకు మధ్యప్రదేశ్



రాష్ట్రం ఇండోర్లో జరిగిన జాతీయస్థాయి మాస్టర్స్ పవర్ లిఫ్టింగ్ పోటీలలో చిల్లకల్లు జడ్పీహెచ్ఎస్ స్కూల్ కు చెందిన గంటా వెంకటేశ్వర్లు 83 కేజీలు కేటగిరిలో పోటీ చేసి బ్యాక్ స్వాడ్ విభాగంలో 220 కేజీలు ఎత్తి గోల్డ్ మెడల్, బెంచ్ ప్రెస్ విభాగంలో 125 కేజీలు బరువును ఎత్తి సిల్వర్ మెడలను సాధించడం జరిగింది. ఓవరాల్ గా గోల్డ్ మెడలు సాధించడం జరిగింది. అంతేకాకుండా స్ట్రాంగ్ మెన్ ఆఫ్ ఇండియా సాధించడం జరిగింది. ఈ సందర్భంగా గంటా వెంకటేశ్వర్లు మంగళవారం శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య ని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తాతయ్య గంట వెంకటేశ్వర్ల ని శాలువాతో సన్మానించి అభినందించారు.

# క్రమశిక్షణతో కష్టపడి కెరీర్ పరంగా ఎదగాలి

■ ఆత్మవిశ్వాసంతో అడుగేసి అవకాశాలను అందిపుచ్చుకోవాలి ■ మనల్ని మనం కాపాడుకుంటూ మన చుట్టూ ఉన్నవారిని కాపాడుకుందాం ■ మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవ కార్యక్రమంలో కలెక్టర్ డాక్టర్ జి.సృజన



**విజయవాడ పశ్చిమ జూలై 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)**అమ్మాయిలు ఆత్మవిశ్వాసంతో అడుగేసి క్రమశిక్షణతో కష్టపడి కెరీర్ పరంగా ఎదగాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన పిలుపునిచ్చారు.మంగళవారం ప్రపంచ మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా మేరీస్ స్టెల్లా కళాశాల ఆడిటోరియంలో మేరీస్ స్టెల్లా కాలేజీ మహిళా సాధికారత సెల్, ఫోరం ఫర్ ఛైల్డ్ రైట్స్బీ మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ, పోలీస్ కమిషనరేట్ సంయుక్త ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కలెక్టర్ సృజన మాట్లాడుతూ మానవ అక్రమ రవాణా తీవ్ర నేరమని, నేరాలకు పాల్పడితే చట్టపరంగా కఠిన శిక్షలు తప్పవని హెచ్చరించారు. మానవ అక్రమ రవాణాకు వ్యతిరేకంగా చేసే పోరాటంలో, ఆరోగ్యకర సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కష్టపడకుండా ఏదీ రాదని.. ఒకవేళ వచ్చిందంటే దాంతో పాటు ప్రమాదమూ పొంచిఉందన్న వాస్తవాన్ని గుర్తించాలన్నారు. సమస్యను గుర్తించి.. దాన్ని ఎదుర్కొనేందుకు అప్రమత్తంగా ఎలా ఉండాలనే విషయంపై జాగృతం చేసేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదం చేస్తాయన్నారు. ఉన్న వనరులను సద్వినియోగం చేసుకొని జీవితంలో ఉన్నతంగా ఎదిగి తమ కాళ్లపై తాము నిలబడుతూ ఆర్థిక సాధికారత సాధించి పది మందికి ఆదర్శంగా నిలవాలన్నారు. మనం ఎంత జాగ్రత్తగా ఉన్నప్పటికీ బయట నుంచి అనుకోకుండా ప్రమాదాలు వస్తాయని.. వాటిని గుర్తించి, ఎదుర్కొని సురక్షిత మార్గంలో పయనించి మన జీవితాల్ని భద్రమైన మార్గం వైపు నడిపించుకోవాలన్నారు. ఇంత మంచి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన మేరీస్ స్టెల్లా కళాశాల, ఫోరం ఫర్ ఛైల్డ్ రైట్స్కు అభినందనలు తెలియజేస్తున్నట్లు కలెక్టర్ సృజన పేర్కొన్నారు. బాల్యం అమూల్యం, బాలల రక్షణ మనందరి బాధ్యత అని గుర్తుచేస్తూ అమ్మాయిలు తమ జీవితాలను ఉన్నతంగా తీర్చిదిద్దుకోవడానికి అనుసరించాల్సిన మార్గాలపై జిల్లా మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ అధికారి జి.ఉమాదేవి, ఫోరం ఫర్ ఛైల్డ్ రైట్స్ డైరెక్టర్ బీవీఎస్ కోటేశ్వరరావు, మేరీస్ స్టెల్లా కరస్పాండెంట్ సిస్టర్ లీనా క్వాడ్రస్ తదితరులు మార్గనిర్దేశనం చేశారు. మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవ ప్రత్యేక పోస్టర్లను ఆవిష్కరించారు. ఛైల్డ్ లైన్ (1098), డయల్ 100/112 (పోలీస్), ఉమెన్ హెల్ప్లైన్ (181)పైనా అవగాహన కల్పించారు. మానవ అక్రమ రవాణా వ్యతిరేక పోరాటంలో భాగస్వాములమవుతామంటూ ప్రతిజ్ఞ చేయించారు.కార్యక్రమంలో మేరీస్ స్టెల్లా కరస్పాండెంట్ సిస్టర్ లీనా క్వాడ్రస్, ఇన్ఛార్జ్ ప్రిన్సిపల్ డాక్టర్ సిస్టర్ రేఖ, మహిళా సాధికారత సెల్ కోఆర్డినేటర్ డాక్టర్ వీఎన్ మంగాదేవి, దిశ మహిళా పోలీస్ స్టేషన్ అధికారి అనూష, ఫోరం ఫర్ ఛైల్డ్ రైట్స్ జిల్లా కోఆర్డినేటర్ అరవా రమేష్, బర్డ్స్ ఆర్గనైజేషన్ సెక్రటరీ కె.ప్రకాష్ కుమార్ తదితరులు హాజరయ్యారు.

# డాక్టర్ ముత్తు లక్ష్మీ రెడ్డి సేవలు చిరస్మరణీయం



**ఇబ్రహీంపట్నం జూలై 30(వార్తా ప్రభ ప్రతినిధి):** –కొండపల్లి పట్టణ జన విజ్ఞాన వేదిక కమిటీ ఆధ్వర్యంలో డాక్టర్ ముత్తు లక్ష్మీరెడ్డి జన్మదిన వేడుకలు నాగార్జున స్కూల్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ ముత్తు లక్ష్మీరెడ్డి విద్యావేత్త, సంఘసంస్కర్త అనే అంశంపై సెమినార్ ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో డాక్టర్ మోహన్ రావు మెమోరియల్ హాస్పిటల్ డాక్టర్ మామిడి శీతారామారావు మాట్లాడుతూ డాక్టర్ ముత్తు లక్ష్మీరెడ్డి 1886 పుదుకొటై తమిళనాడులో జన్మించారన్నారు. 1912లో ఎంబిబిఎస్ ఎన్ఎంఎస్సి మద్రాస్ లో చదివారు 1927లో మొట్టమొదటి శాసన మండల్లో సభ్యురాలుగా మద్రాస్ అసెంబ్లీలో పనిచేశారు 1954లో అడియార్ క్యాన్సర్ ఇన్స్టిట్యూట్ ను స్థాపించారు. ఈమె విద్యావేత్తగా సంఘసంస్కర్తగా స్త్రీల హక్కుల ఉద్యమ కారిణిగా పని చేశారన్నారు. దేవదాసి విధానం రద్దుకు, కనీస వివాహ వయసు పెంపుదలకు, మహిళలకు ఓటు హక్కు, బాలల హక్కుల కోసం పోరాటం చేశారన్నారు. జెవివి జిల్లా ఉపాధ్యక్షులు పెట్ల కామేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థులు అశాస్త్రీయ పద్ధతులకు మూఢనమ్మకాలకు దూరంగా ఉండాలన్నారు. ప్రతి విద్యార్థి ప్రశ్నించడం నేర్చుకోవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక కొండపల్లి శాఖ అధ్యక్షులు ఎస్ నాగరాజు, జె వి వి కొండపల్లి శాఖ కార్యదర్శి మరియు నాగార్జున ఇంగ్లీష్ మీడియం స్కూల్ హెచ్ ఎం సర్దార్ సాహెబ్, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# జల్ జీవన్ మిషన్ నిర్వహణలో గత ప్రభుత్వం వైఫల్యం

■ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని)రూల్ నెంబర్ 377లో లెవనెత్తిన జల్ జీవన్ అంశం ■ రెగ్యులర్ మెయింటెనెన్స్ ఆడిట్లు చాలా కీలకం. ■ ఎన్.టి.ఆర్. జిల్లా పై దృష్టి సారించాలని కోరిన ఎంపి కేశినేని శివనాథ్

**విజయవాడ జూలై 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ పార్లమెంట్ నియోజకవర్గంలో జల్ జీవన్ మిషన్ కింద 2.67 లక్షల గ్రామీణ గృహాలు అర్హులుగా వుంటే గత ఐదేళ్లలో 59%శాతం మాత్రమే నీటి కళాయి కనెక్షన్స్ ఇవ్వబడ్డాయి. గత ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగానే జలజీవన్ పనుల్లో పురోగతి లేకుండాపోయింది. ఈ పథకం కింద అందించిన నీటి కుళాయి కనెక్షన్ కు రెగ్యులర్ మెయింటెనెన్స్ ఆడిట్స్ నిర్వహించాలని విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ మంగళవారం లోక్ సభలో రూల్ 377 కింద ఈ అంశం లేవనెత్తారు. అంతే కాదు గత ప్రభుత్వం జలజీవన్ మిషన్ పథకం విషయంలో నిర్లక్ష్యంతో పాటు నాణ్యత కూడా పాటించలేదని చెప్పారు. అందువల్ల ఇప్పుడు జల్ జీవన్ మిషన్ కింద సరఫరా అయ్యే తాగునీరు కలుషితంగా మారిందని తెలిపారు. దీనివల్ల ఎన్టీఆర్ జిల్లాలో ఆ కలుషిత నీరు తాగి దాదాపు 300 మంది డయేరియా బారిన పడినట్లు పేర్కొన్నారు. ఎ.కొండూరు, జగ్గయ్య పేట ప్రాంతాల్లో ఈ వ్యాధి సోకిన కొంతమంది మరణించటం కూడా జరిగిందని తెలిపారు. రోజురోజుకి కలుషిత తాగునీరు ప్రభావం ఆరోగ్యంపై చూపటంతో ప్రజలు తీవ్ర భయాందోళనలకు గురి అవుతున్నారన్నారు. కావున జల్ జీవన్ మిషన్ కింద అందించిన ట్యాప్ కనెక్షన్ల నియమిత రక్షణ ఆడిట్లను నిర్వహించాలని కేంద్ర మంత్రి సి.ఆర్.పాటిల్ ను కోరారు. ఆంధ్రప్రదేశ్ లో ఈ ఆడిట్లు నిర్వహించే సమయంలో ఎన్టీఆర్ జిల్లా పై ప్రత్యేకంగా దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు. ఈ రెగ్యులర్ మెయింటెనెన్స్ ఆడిట్స్ లో నీటి సరఫరా నాణ్యత , భద్రతను నిర్ధారించాలన్నారు. నియమిత రక్షణ ఆడిట్లు నీటి కాలుష్యాన్ని తగ్గించటానికి ప్రజల ప్రాణాలను రక్షించేందుకు ఎంతో దోహదపడతాయన్నారు.

# బెరాకా మినిస్ట్రీస్ అధినేత బ్రదర్ సత్యనారాయణ మహిమ ప్రవేశం!!!



**మచిలీపట్నం జూలై 30, (వార్తా ప్రభ ప్రతినిధి)**మచిలీపట్నం మంగళవారం బెరాకా మినిస్ట్రీస్ అధినేత బ్రదర్ సత్యనారాయణ మహిమ ప్రవేశం చేశారు. గత కొన్ని రోజులుగా హృదయ సంబంధిత వ్యాధితో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ హైదరాబాదులో తుది శ్వాస విడిచారు. మచిలీపట్నంలో ప్రసిద్ధి పొందిన దైవ వర్తమానికులలో సత్యనారాయణ ఒకరు. ప్రముఖ దైవ వర్తమానికులు భక్త సింగ్ శిష్యరికంలో బందరులో బెరాక సంస్థను స్థాపించి దైవ సేవ ప్రారంభించారు. పలు దైవ సంస్థలు, పేదలకు విద్యాసంస్థలు, వసతి గృహాలను స్థాపించి వేలాది మందికి సేవ చేస్తూ దైవ సేవకు మార్గదర్శకుడయ్యారు సత్యనారాయణ. ఆయన మరణం దైవ జనులను, కుటుంబ సభ్యులను, స్నేహితులను శోకసముద్రంలో ముంచింది.బెరాకా సత్యనారాయణ భౌతికంగా దూరమైన మానసికంగా బందరు ప్రజలు, దైవజనుల హృదయంలో చిరస్థాయిగా ఉంటారని పలువురు ఆయన చేసిన సేవను, కీర్తిని కొనియాడారు. సత్యనారాయణ మరణం పలువురు నాయకులు, వర్తమానికులు, పాస్టర్లు, వ్యాపారులు సంతాపం తెలిపారు. సత్యనారాయణ భౌతిక కాయం ను దైవజనుల సందర్శనార్థం రేపు ఉదయం పదవ డివిజన్ సుకర్లబాద్ తన నివాసం లో ఉంచనున్నారు. గురువారం అంతిమయాత్ర ఉంటుందని సత్యనారాయణ కుమారుడు కిరణ్ పాల్ తెలిపారు.

# ఇబ్రహీంపట్నం మండలానికి రూ.5కోట్లు మంజూరు

నిధులను సక్రమంగా వినియోగించుకోవాలి

ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్



**ఇబ్రహీంపట్నం జూలై 30(వార్తా ప్రభ ప్రతినిధి):** –ప్రభుత్వం మంజూరు చేస్తున్న నిధులను సద్వినియోగం చేసుకొని చేస్తూ ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించాలని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ సూచించారు. విజయవాడ రూరల్ మండలం గొల్లపూడిలోని కార్యాలయంలో ఆయన మంగళవారం ఇబ్రహీంపట్నం మండలానికి చెందిన ఎన్డీఏ కూటమి నాయకులతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణప్రసాద్ మాట్లాడుతూ సమస్యల తీవ్రతను బట్టి జనసాంద్రత ఎక్కువగా ఉన్న ప్రదేశాల్లో విధులను ఖర్చు చేయాలని సూచించారు. ఇబ్రహీంపట్నం మండలానికి రూ.5కోట్లు మంజూరు అయినట్లు పేర్కొన్నారు. వీటిని సీసీ రోడ్లు, సీసీ డ్రెయిన్ల నిర్మాణం కోసం వెచ్చించాలన్నారు. ఇబ్రహీంపట్నం మండలంలో మొత్తం 34 బూత్ లు ఉన్నాయని, ఒక్కో బూత్ కు సుమారు రూ.15 లక్షల వరకు నిధుల సౌలభ్యం ఉంటుందన్నారు. ఎన్డీఏ మహాకూటమి ఘన విజయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుతో పాటు, ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ పాత్ర, బీజేపీ నేతల కృషి ఎంతో కీలకమన్నారు. అందుకే ఎన్డీఏ కూటమికి ఘనవిజయం లభించిందన్నారు. దీన్ని గుర్తించి అందరూ ఐకమత్యంగా ఉంటూ ప్రజలకు విశిష్ట సేవలు అందించాలన్నారు. ముఖ్యంగా కక్ష సాధింపు చర్యలు వద్దన్నారు. ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా పారదర్శకంగా పని చేయాలన్నారు. ముఖ్యమంత్రి పేదల పక్షపాతి అని అన్నారు. పేదలకు గ్రామాల్లో 3 సెంట్ల స్థలం, గృహ నిర్మాణానికి 4 లక్షలు నిర్ణయంతో పేదల సొంతింటి కల సాకారం చేసేందుకు శ్రీకారం చుట్టారన్నారు. ముఖ్యంగా పింఛన్లు పెంపుదలతో పేదల జీవన ప్రమాణాలు మెరుగు పడతాయన్నారు. స్థానిక ఎన్డీఏ మహాకూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థిని విద్యార్థుల లో అవగాహన.- ఎస్ ఐ పద్మ!!!



**మచిలీపట్నం జూలై 30, (వార్తా ప్రభ ప్రతినిధి)** మచిలీపట్నం బాల్య కౌమార దశలో ఉన్న విద్యార్థినిలు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ లపై అవగాహన కలిగి ఉండాలని మచిలీపట్నం రూరల్ ఎస్సై పద్మ అన్నారు. మంగళవారం చిన్నాపురం జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థిని విద్యార్థులకు గుడ్ టచ్ అండ్ బ్యాడ్ టచ్, ఈవ్ టీజింగ్, ర్యాగింగ్, చేయవలసిన చేయకూడనిపనులగురించి వివరించేందుకు ఏర్పాటుచేసిన సదస్సులో ఆమె మాట్లాడుతూ, నేటి సమాజంలో ఆడపిల్లఒంటరిగా కనిపిస్తేవారినిఆకర్షితులను చేసుకోవడానికి పలు రకాల ప్రలోభాలకు గురి చేస్తూ యువతను చెడు దారి పట్టిస్తున్న వారిని ఆదిలోనే గుర్తించి వారి ప్రవర్తన పై టీచర్లకు ఫిర్యాదు చేయాలని, అలా కాని పక్షంలో హెల్ప్ లైన్ నెంబర్స్100,112 నంబర్లకు ఫిర్యాదు చేయవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయిని ఉదయభాను, టీచర్స్, మహిళా పోలీసులు, తదితరులు పాల్గొన్నారు.

# శానిటరీ విభాగ సిబ్బంది తో సమావేశం



**జగ్గయ్యపేట జులై 39 (వార్తప్రభ)**సచివాలయ శానిటరీ విభాగ సిబ్బంది తో ప్రత్యేక సమావేశం నిర్వహించిన మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర. పట్టణం లో ఎక్కడ చూసినా శానిటరీ వ్యవస్థ కు సంబంధించిన పిర్యాదులు ఎక్కువ వస్తున్నాయని జగ్గయ్యపేట అభివృద్ధి కోసం ఇంత డబ్బు ఖర్చు చేస్తున్న పరిశుభ్రత లేకపోతే జగ్గయ్యపేట అనారోగ్యానికి గురవుతుందని ముందు ముందు శానిటరీ విభాగం లో ఏటువంటి ఇబ్బందులు వచ్చిన చర్యలు కఠినంగా ఉంటాయని తెలియజేశారు. ఈ సందర్భంగా మీకు ఏదైనా సమస్యలు ఉంటే మాకు డైరెక్ట్ గా తెలియజేయాలని, మీకు కేటాయించిన సిబ్బంది తో పని చేయించాల్సిన భాధ్యత మీదే అని,వారు మీ మాట వినకపోతే లెటర్ పూర్వకంగా మాకు తెలియజేస్తే వారిపై కూడా కఠిన చర్యలు తీసుకుంటామని ఇక నుంచి సహించే పరిస్థితి లేదని, జగ్గయ్యపేట శుభ్రత మాకు ముఖ్యమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నాగ మల్లేశ్వర రావు, శానిటరీ ఇన్స్పెక్టర్ దుర్గాప్రసాద్, తదితరులు పాల్గొన్నారు

# ఆర్టీసీ డిపో వద్ద ఎర్ర బ్యాడ్జీలతో ఎన్ఎంయూఏ నిరసన

**ఇబ్రహీంపట్నం, జూలై 30 (వార్తా ప్రభ ప్రతినిధి):** – స్థానిక ఆర్టీసీ డిపోలో



సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఎన్ఎంయూఏ ఆధ్వర్యంలో ఉద్యోగులు ఎర్ర బ్యాడ్జీలు ధరించి మంగళవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ డిపోలోని ఉద్యోగులు వివిధ సమస్యల వల్ల భయాందోళనకు గురవుతున్నారని చెప్పారు. ఉద్యోగులందరికీ సకాలంలో ఏఏఎస్ లు, ఎన్/అవుట్ అలవెన్సులు, సిక్ జీతాలు చెల్లించాలని కోరారు. డిపోలో ఉద్యోగులు సిక్ చేసి అనంతరం ఫిట్ తో విధులకు హాజరైనప్పుడు అదేరోజు విధులకు పంపకుండా కౌన్సెలింగ్ పేరుతో తాత్సారం చేస్తూ రోజుల తరబడి ఆర్థికంగా, మానసికంగా ఇబ్బందులు పెడుతున్నారని ఆరోపించారు. గ్యారేజీ సమస్యలను అనేకమార్లు డిపో మేనేజర్ దృష్టికి తీసుకెళ్లిన పరిష్కరించలేదని విమర్శించారు. డిపోలో అక్రమ చార్జిషీట్లు, పనిష్మెంట్ల నిరసనగా, డిపోలో అనేక సమస్యలు పరిష్కరించాలని ఆందోళన కార్యక్రమం నిర్వహించినట్లు వివరించారు. అనంతరం డిపో మేనేజర్ కు వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో ఎన్ఎంయూఏ నాయకులు, ఉద్యోగులు, కార్మికులు పాల్గొన్నారు.

# నాడు అలా? నేడు ఇలా! ఇప్పుడు ఎలా?

విస్సన్నపేట,జూలై 30 (వార్తాప్రభ) : గత వైసిపి ప్రభుత్వంలో లబ్ధిదారునికి సెంట్ నర్ర స్థలం ఇస్తూ మండలంలో కొత్త ఊళ్లను నిర్మిస్తున్నట్లు ప్రచారం నిర్వహించారు. అప్పుడు ఉన్న అధికారులు అర్హత లేని స్థానికేతరులకు కూడా పట్టాల పంపిణీ చేసినట్లు పలు పుకార్లు షికార్లు చేశాయి. రాష్ట్ర ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు గ్రామీణ ప్రాంతాలలో మూడు సెంట్లు స్థలం ఇచ్చేందుకు ముందుకు రావడం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అనుసంధానంతో నాలుగు లక్షల రూపాయల వరకు రుణం అందుతుందని ఆదేశాలు జారీ కావడం గతం ప్రభుత్వంలో సెంట్ నర్ర స్థలం లబ్ధి పొందిన వారు సగం భూమి కోల్పోయినట్లుగా సర్వత్ర వినిపిస్తోంది. ప్రస్తుత ప్రభుత్వంలో మూడు సెంట్లు స్థలం నాలుగు లక్షల రుణం అందుకోవటం అనేది సొంత ఇంటి కలల సహకారం కొరకు కలలు కంటున్న పేదలకు గొప్ప వరమనే చెప్పాలి. గతంలో జగనన్న కాలనీల పేరున పట్టాలు పంపిణీ చేసిన ఇంటి అద్దెలు కట్టలేని వారు భవనాల నిర్మాణానికి అప్పుచేసి ముందుకు వెళ్లేందుకు అడుగులు వేద్దామన్న కాలనీల లేఅవుట్లలో నీటి సౌకర్యం లేక కాలనీలలో కొందరు శంకుస్థాపనలు చేసి మిన్న కుండిన వైనం తెలియ వచ్చింది. ప్రస్తుత కూటమి ప్రభుత్వం పరిపాలనలో ఉచిత ఇసుకతో పాటు ఇంటి నిర్మాణాలకు నాలుగు లక్షల రూపాయల రుణం లబ్ధిదారులను అప్పుల ఊబిలో కూరుకు పోకుండా భరోసా ఇచ్చినట్లేనని పలువురు అనుకుంటున్నారు. మేరువా మట్టి కూడా ఎలాంటి షరతులు లేకుండా ఉచిత సరఫరా దిశలో ఉంటే పేదవానికి లాభసాటిగా ఉంటుందని ప్రజా ప్రతినిధులు పరిశీలించాలని పలువురు విజ్ఞప్తులు చేస్తున్నారు.

# గుర్రపు డెక్క తొలగింపు తో చెన్నూరు డ్రైన్ కు మోక్షం




పెడన,జూలై 30 (వార్తాప్రభ) : దట్టంగా అలుముకున్న గుర్రపు డెక్క తొలగింపుతో దాదాపు 5 వేల ఎకరాల ఆయకట్టు పరిధిలో మురుగునీటి పారుదలతో నడుస్తున్న చెన్నూరు డ్రైన్ కు మోక్షం కలిగింది. ఈ ప్రాంత పొలాలకు ఈ డ్రైన్ ఆయువుపట్టు లాంటిది. పూర్తిగా గుర్రపుడెక్కతూడు నిండిపోయింది. ఇటీవల పడిన వర్షాలకు మురుగు ఎదురు తన్నే పరిస్థితి ఏర్పడింది. పొలాలు గుంపుకు గురి అయ్యే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం స్పందించింది. సంబంధిత శాఖ ద్వారా టెండర్లు పిలిచారు. ప్రముఖ కాంట్రాక్టర్ ఉమ్మడిశెట్టి శ్రీరామమూర్తి ఈ పనిని దక్కించుకున్నారు.రైతుల అభ్యర్థన మేరకు వెంటనే పనులు ప్రారంభించారు. దాదాపు ఆరు కిలోమీటర్ల మేర గుర్రపుడెక్క నివారణ కోసం స్ప్రేయింగ్ చేయించారు. అనంతరం కూలీల చేత గుర్రపు డెక్క తూడును బయటికి లాగివేశారు. అలాగే బిఎండి వంటకాలువ కు కూడా ఇదే తరహా పనిని నిర్వహించారు.దీనికి 0.7 కి.మీ వరకు పిచికారీ చేయించారు. అనంతరం కూలీల చేత తొలగించారు. ఏఈ అప్పికట్ల నాగేశ్వరావు పర్యవేక్షణలో పనులను నిర్వహించారు. మురుగు వంటకాలువలు బాగుపడటంతో అటు మురుగునీరు ఇటు సాగునీరు కూడా సక్రమంగా పారుదల జరుగుతుంది. ఈ సందర్భంగా పనులను నిర్వహిస్తున్న కాంట్రాక్టర్ శ్రీ రామమూర్తి మాట్లాడుతూ శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ ఆధ్వర్యంలో రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఈ ప్రాంతంలో పనులు జరుగుతున్నాయని తెలిపారు. కాలువల్లో గుర్రపుడెక్క నిర్మూలన పట్ల రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# వర్షాకాల వ్యాధుల పట్ల అప్రమత్తత అవసరం- డాక్టర్ సూర్య కిరణ్ సలాది



కాకినాడ,జూలై 30 (వార్తాప్రభ) : ఆదిత్య డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో వర్షాకాల వ్యాధుల పట్ల శ్రీ సూర్య చంద్ర హెూమియో హాస్పిటల్ వారిచే అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆదిత్య డిగ్రీ, పీ.జి కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి. ఇ.వి.ఎల్. నాయుడు తెలిపారు.వర్షాకాలంలో తడిగా, చిత్తడిగా ఉండే ప్రాంతాలు, దోమల స్వైర విహారం, వాతావరణ కాలుష్యం, క్రొత్త నీరు వెరసి వ్యాధులకు ఆలవాలం. ఈ సందర్భంగా ఆదిత్య డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో శ్రీ సూర్య చంద్ర హెూమియో హాస్పిటల్ వారిచే విద్యార్థులు, ప్రజలు తీసుకోవలసిన జాగ్రత్తల పట్ల అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ నాయుడు మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు రాకుండా తగు జాగ్రత్తలను తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రముఖ హెూమియో వైద్య నిపుణులు డాక్టర్ సూర్య కిరణ్ సలాది మాట్లాడుతూ వర్షాకాలంలో వ్యాధులు పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉంటూ వైద్య అధికారుల సూచనలు పాటించాలని, కాచిచల్లార్చిన నీరు త్రాగడం, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం, ఒ.ఆర్.ఎస్. కి బదులుగా చిటికెడు ఉప్పు, పంచదార కలిపిన నీటిని త్రాగడం వంటి జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లు తమ ఇంట్లోనే కాకుండా తమ పరిసరాలలో ఉండే వారికి అవగాహన కల్పించాలని అన్నారు. ఇంటి పరిసరాలలో ఉండే దోమలకు ఆలవాలమయ్యే పాత ప్లాస్టిక్ వస్తువులు, రబ్బర్ టైర్లవంటి వ్యర్థాలను తొలగించాలన్నారు.వర్షాకాలంలో దగ్గు,జలుబు జ్వరం వంటి వ్యాధులతో పాటు, డెంగ్యూ, డయేరియా వంటి వ్యాధులు వచ్చే అవకాశం ఉందని కావున తగు జాగ్రత్తలు పాటించాలని అన్నారు.రోగ నిరోధక శక్తిని పెంచే పదార్థాలను గురించి తెలిపారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఆదిత్య డిగ్రీ కళాశాల ఎన్.ఎస్.ఎస్. బృందాన్ని ఆదిత్య విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ ఎన్. శేషారెడ్డి, డిగ్రీ కళాశాలల సెక్రటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణా రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సి.సత్యనారాయణ, ఇన్చార్జి ఎన్. మూర్తి, ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రాం అధికారులు టి. తేజేశ్వరరావు , గౌరీ ప్రియ,విద్యార్థులు పాల్గొన్నారు.



ఎన్డీఏ మహాకూటమి నాయకులతో మొదటిసారి సమావేశమయ్యేందుకు జి.కొండూరు విచ్చేసిన మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ కు ఘన స్వాగతం పలికి, పుష్పగుచ్ఛం అందజేస్తున్న టీడీపీ మండల పార్టీ అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు పజ్జూరు రవికుమార్, లంక రామకృష్ణ వరప్రసాద్, ఏఎంసి మాజీ చైర్మన్ వుయ్యూరు నరసింహారావు, పలువురు నాయకులు

-జి.కొండూరు,జూలై 30 (వార్తాప్రభ) :

# ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరుబాట




రాజాం,జూలై 30 (వార్తాప్రభ) : ప్రజా సమస్యల పరిష్కారం కోసం భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ నిరంతరం పోరుబాట సాగిస్తుందని సిపిఐ జిల్లా కార్యదర్శి ఒమ్మి రమణ అన్నారు. మంగళవారం రాజాం పట్టణంలో బస్టాండ్ వెనక ఉన్న కళావేదిక లో సిపిఐ రాజాం నియోజకవర్గ జనరల్ బాడీ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సమావేశానికి సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఉల్లాకుల నీలకంటేశ్వర యాదవ్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి రమణ మాట్లాడుతూ ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో జాతీయస్థాయిలో బిజెపి 400 సీట్లు గెలుస్తామని పగడ్బాల్ పలికిన అతిశయోక్తిగా నిలిచిందని అధికారంలోకి రాకపోయినా ఇండియా కూటమి తమ బలాన్ని పుంజుకొని పార్లమెంట్లో మంచి ప్రతిపక్ష పాత్ర పోషిస్తుందని దేశంలో మోడీ నాయకత్వంలో బిజెపి అనుసరించిన మతోన్మాద చర్యలను, కార్పొరేట్ శక్తులకు దేశంలోని వ్యవస్థలను కారు చౌకగా కట్టి పెట్టి విధానాలను తిప్పి కొట్టాలని ప్రజలకు పిలుపునిచ్చారు. అదేవిధంగా రాష్ట్రంలో పెరుగుతున్న ధరలను, మౌలిక సదుపాయాలు కల్పనను, రాష్ట్ర అభివృద్ధికి , కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి ప్రత్యేక ప్యాకేజీ , మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ప్రజలకు కచ్చితంగా అమలు చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం జిల్లా సిపిఐ పార్టీ పూర్వ కార్యదర్శి చాపర సుందర లాల్, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి అలమండ ఆనందరావు. బుగత అశోక్, సిపిఐ పార్టీ నాయకులు సింగారపు కనకరాజు,సిపిఐ పట్టణ నాయకులు గంగరాజు, యండమూరి కృష్ణ, మజ్జి అప్పారావు, పలువురు సిపిఐ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# మండల ప్రజలకు పరిశుభ్రమైన త్రాగునీరు

● టీడీపీ ప్రధాన కార్యదర్శి రత్తయ్య



కృత్తివెన్ను,జూలై 30 (వార్తాప్రభ) : మండల ప్రజలకు పరిశుభ్రమైన త్రాగునీరు అందిస్తున్నామని తెలుగుదేశం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పిన్నెంటి రత్తయ్య అన్నారు. మంగళవారం సీతనపల్లి మెగా రక్షిత మంచినీటి పథకానికి సంబంధించిన ఫిల్టర్ బెడ్లు మరమ్మత్తు పనులు పూర్తయిన సందర్భంగా వాటి పనితీరు ఎలా ఉందో నీరు పరిశుభ్రంగా ఉందా లేదా అనే అంశాలను నేరుగా రత్తయ్య పరిశీలించారు. గతంలో ఫిల్టర్ చేసే రాళ్లు ఇసుక వగైరా వంటి వాటిని పూర్తిగా తీసివేసి, వాటి స్థానంలో నూతనంగా కంకర,ఇసుక,చిప్స్ వంటి వాటితో పనులు సకాలంలో పూర్తి చేయడం జరిగిందన్నారు. సుమారు తొమ్మిది లక్షల ఏనభై వేల రూపాయలతో రెండు ఫిల్టర్ బెడ్లను మరమ్మత్తులను పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీరు అందించడంలో పెడన నియోజకవర్గ కూటమి శాసనసభ్యులైనా కాగిత కృష్ణ ప్రసాద్ కృషి ఎంతగానో ఉందన్నారు. పెడన నియోజకవర్గం లో ప్రజలు ఎదుర్కొనే సమస్యలు పట్ల శాసనసభ్యులు కృష్ణ ప్రసాద్ పూర్తి అవగాహన ఉందన్నారు.నియోజకవర్గాన్ని అభివృద్ధి దిశగా నడిపించే దమ్మున్న నాయకుడు కాగిత కృష్ణ ప్రసాద్ అని వ్యాఖ్యానించారు.ముందుగా ఫిల్టర్ బెడ్లను ఆర్డబ్ల్యూస్ ఈఈ శివప్రసాద్, డి ఈ నటరాజ్ పరిశీలించారు. యధావిధిగా నీటి పంపిణీ జరుగుతుంది అన్నారు.వారి వెంట ఏఈ నాగేశ్వరరావు, కాంట్రాక్టర్ చంటి ఉన్నారు.

# విజయవంతంగా ముగిసిన శిక్షా సప్తాహ కార్యక్రమాలు..

● జులై లో జన్మించిన చిన్నారులకు సామూహిక జన్మదిన వేడుక

● సేవాతత్పరులు మయూరి శ్యామ్ కు ఘన సత్కారం




గూడూరు, జూలై 30 (వార్తాప్రభ) : గాంధీనగర్ లోని బాలికల ఎస్టి మినీ గురుకులం నందు గత వారం రోజులుగా శిక్షా సప్తాహ కార్యక్రమంలో భాగంగా రోజువారి కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది . జూలై 22న బోధన సామగ్రి ప్రదర్శన 23న పునాది అభ్యాసన సంఖ్యాశాస్త్రం నైపుణ్యాల అభివృద్ధి కార్యక్రమం జూలై 24 గా విద్యార్థులకు క్రీడా పోటీలను నిర్వహించడం 25న సాంస్కృత కార్యక్రమాల్లో భాగంగా విద్యార్థునులచే నాట్య ప్రదర్శన కార్యక్రమం నిర్వహించడం జూలై 26న సాంకేతిక నైపుణ్యాలలో భాగంగా కంప్యూటర్ శిక్షణ డిజిటల్ ఐఎఫ్పి ప్యానెల్ గురించి చెప్పడం జూలై 27న పర్యావరణ పరిరక్షణ కార్యక్రమం భాగంగా చెట్లు నాటడం పరిసరాల శుభ్రత గురించి వివరించటం జూలై 29న సామాజిక భాగస్వామ్య దినోత్సవంలో భాగంగా శుభ దిన్ భోజన కార్యక్రమంలో ఐటిడిఏ ఎఎంఓ శాంతికుమారి, జిసిడిఓ శాంతి , మయూరి శ్యామ్ యాదవ్ కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేయటం జరిగింది. అలాగే జూలై నెలలో జన్మించిన తొమ్మిది మంది విద్యార్థునులచే వారి జన్మదిన కార్యక్రమాన్ని కూడా నిర్వహించి వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. అలాగే విద్యాంజలి కార్యక్రమానికి ఎన్జీవోలను భాగస్వాములుగా చేయడం అందులో భాగంగా శ్రీకృష్ణ సేవాసమితి అధ్యక్షుడు మయూరి శ్యామ్ యాదవ్ ని ఘనంగా సన్మానం జరిగింది. ఈ కార్యక్రమంలో మినీ గురుకులం హెచ్ఎం మేరీ ప్రియత ఐటిడిఏ ఏ ఎం ఓ శాంతి కుమారి జీసీడివో శాంతి , మయూరి శ్యామ్ యాదవ్ మరియు ఉపాధ్యాయునులు పాల్గొని జయప్రదం చేయడం జరిగింది.

# మల్లాడి రామారావు మెమోరియల్ చారిటబుల్ ట్రస్టు వాలంటీరు సేవలు అభినందనీయం: ఎమ్మెల్యే పంతం నానాజీ



కాకినాడ రూరల్,జూలై 30 (వార్తాప్రభ) : కాకినాడ జిల్లా కలెక్టరు, కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి సూపరింటెండెంట్ సహకారంతో జీజీహెచ్ నందు మల్లాడి రామారావు మెమోరియల్ చారిటబుల్ ట్రస్టు వాలంటీరుగా విశేష సేవలు అందిస్తున్న రాంప్రసాద్ ను కాకినాడ రూరల్ శాసనసభ్యులు పంతం నానాజీ అభినందించినట్లు జనసేన పార్టీ నాయకులు,ట్రస్టు చైర్మన్ డాక్టర్ మల్లాడి రాజేంద్రప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దశాబ్ద కాలంగా కాకినాడ సిటీ, రూరల్ ప్రాంతాల్లో అన్ని సామాజిక వర్గాల వారికి విద్య వైద్యం అందించాలని సత్సంకల్పంతో ట్రస్టును ఏర్పాటు చేయడం జరిగిందని , దీనిలో భాగంగానే ట్రస్టు ద్వారా ప్రభుత్వాసుపత్రి నందు సొంత ఖర్చులతో వాలంటీరును నియమించి కూటమి నాయకులకు కార్యకర్తలకు, మహిళలకు వైద్య సహాయం కొరకునిత్యం అందుబాటులో ఉంటూ ఎమ్మెల్యే పంతం నానాజీ మన్ననలను పొందడం జరిగిందని మల్లాడి తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పంతం నానాజీకి మల్లాడి రాజేంద్రప్రసాద్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప్పలంక గ్రామ జనసేన పార్టీ ఇంచార్జి సంగాడి శ్రీను, మల్లాడి వీరబాబు ,రేకాడి రాము, షేర్ వీరబాబు, గేదెల తరుణ్ కుమార్, కర్రి ఉదయ్ కుమార్,మల్లాడి దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# పొన్నవరం, తిమ్మాపురం గ్రామాలను సందర్శించిన జాతీయ జల్ జీవన్ మిషన్



వీరులపాడు, జూలై 30 (వార్తాప్రభ) : ఇంటింటికి కుళాయి కార్యక్రమంలో భాగంగా జాతీయ జల జీవన్ మిషన్ సభ్యులు పి.ముసలి రెడ్డి, ఎన్. భారత్ లు మంగళవారం వీరులపాడు మండలం, పొన్నవరం మరియు తిమ్మాపురం గ్రామాలను సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామాలను పర్యటించి నీటి నాణ్యత పి. హెచ్, క్లోరిన్ పరీక్షలను ప్రాథమిక పాఠశాల, అంగన్వాడి మరియు వేర్వేరు ఇళ్ళలో తనిఖీలను నిర్వహించి సంతృప్తిని వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పోడగిరి రాజశ్రీ, ఆర్.డబ్ల్యు.ఎస్, డి.ఈ.ఈ డి.ఆర్.ఎల్.ఎన్ ప్రసాద్, మండల ఎ.ఈ.ఈ క్రిష్ణ కిషోర్, ఎన్టీఆర్ జిల్లా జె జె.ఎం కో.ఆర్డినేటర్లు ఎమ్. సుగుణారావు, బి.శ్రీధర్, పంచాయితీ కార్యదర్శి ఎన్. ప్రియంక, ఇంజనీరింగ్ అసిస్టేంట్ కార్తీక్, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గున్నారు.

# ఘనంగా సుబ్రహ్మణ్యేశ్వర స్వామి పూజలు



విస్సన్నపేట,జూలై 30 (వార్తాప్రభ) : స్థానిక మండల కేంద్రంలో శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి పూజలు ఆడికృతిక నక్షత్ర ప్రారంభోత్సవం సందర్భంగా మంగళవారం ఘనంగా పాల అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితులు మాట్లాడుతూ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దర్శనంతో అన్ని కష్టాలు కడతేరిపోతాయని 36 దీపాలు వెలిగించి స్వామివారికి వ్రతం చేయటం వలన వివాహము సంతానము వృత్తి ఉద్యోగ సమస్యలు తీరతాయని చెప్పారు. వందలాది మంది భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందుకున్నారు

# ఘనంగా ఏపీయూడబ్ల్యూజే విశాఖ జిల్లా మహాసభలు

● సీనియర్ జర్నలిస్ట్ నిమ్మరాజుకు సత్కారం




విశాఖపట్నం, జూలై 30 (వార్తాప్రభ) : ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ యూనియన్ (ఏపీయూడబ్ల్యూజే) విశాఖపట్నం జిల్లా మహాసభలు గోపాలపట్నంలోని కుమారి కల్యాణ మండపంలో సోమవారం వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్ట్ నిమ్మరాజు చలపతిరావును యూనియన్ నాయకులు, సభ్యులు సత్కరించారు. 2001-02 సంవత్సరాల్లో నిమ్మరాజు విశాఖలో ఆంధ్రభూమి బ్యూరో చీఫ్ గా పనిచేశారు. అదేకాలంలో యూనియన్ ఉమ్మడి రాష్ట్ర కార్యదర్శిగా, అక్రెడిటేషన్ కమిటీ సభ్యునిగా బాధ్యతలు నిర్వర్తించారు. యూనియన్ సీనియర్ నేత ఎం.ఆర్.ఎన్ వర్మ కన్వీనర్ గా విశాఖ అర్బన్ కమిటీని ఏర్పాటు చేసి, అప్పట్లో పలు కార్యక్రమాలు నిర్వహించారు. ముఖ్యంగా సుదీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న జర్నలిస్ట్స్, నాన్ జర్నలిస్ట్స్ ఇళ్లస్థలాల సమస్యలను నాటి జాయింట్ కలెక్టర్ ఎం.టి.కృష్ణబాబు దృష్టికి తీసుకెళ్లి, కొంతమేర పరిష్కారానికి కృషి చేశారు. జర్నలిస్టులపై దాడులు జరిగినపుడు అప్పటి నగర పోలీస్ కమిషనర్ ఎ.కె ఖాన్ దృష్టికి తీసుకెళ్లి దోషులకు శిక్షపడేలా చేశారు. ఆంధ్రజ్యోతి పత్రిక మూతబడిన సందర్భంలో జర్నలిస్టులు, ఉద్యోగులకు మద్దతుగా ర్యాలీలు, ధర్నాలు నిర్వహించారు. ఈ సందర్భంగా నాడు ఆంధ్రభూమిలో నిమ్మ రాజుతో కలిసి పనిచేసిన, నాడు కొత్తగా నియమితులై నేడు వివిధ పత్రికల్లో పనిచేస్తున్న జర్నలిస్టులు పలువురు నాటి మధుర జ్ఞాపకాలను ఓసారి మననం చేసుకుంటూ చలపతిరావును అభినందించారు. రాష్ట్ర సమాచార శాఖ ప్రస్తుత అదనపు డైరెక్టర్ ఎల్.స్వర్ణలత నాడు డిప్యూటీ డైరెక్టర్ గా జర్నలిస్టు మిత్రులకు ఎంతో తోడ్పాటు అందించారని ఈ సందర్భంగా పలువురు కృతజ్ఞతలు ప్రకటించారు. ఈ మహాసభల్లో ఐజేయు కార్యదర్శి డి.సోమసుందర్, ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు ఐ.వి సుబ్బారావు, ప్రధాన కార్యదర్శి చందు జనార్ధన్, ఐజేయు కార్యవర్గ సభ్యుడు, సామ్నా రాష్ట్ర అధ్యక్షుడు నల్లి ధర్మా రావు, ఎలక్ట్రానిక్ మీడియా విభాగం అధ్యక్షుడు ఏచూరి శివ, సీనియర్ నేత ఎం.ఆర్.ఎన్ వర్మ, జిల్లా మాజీ అధ్యక్షుడు కే రాము, విశాఖ శాఖ అధ్యక్ష, కార్యదర్శులు ఆర్.రామచంద్రరావు, కె.చంద్రమోహన్, కోశాధికారి కిల్లి ప్రకాశరావు, స్థానిక నాయకులు వాల్మీకి నాగరాజు, డి.హరనాథ్, జి.అచ్యుతరావు, కె.చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

# వేతనాల పెంపుపై కంప్యూటర్ ఆపరేటర్లు హర్షం

జి.కొండూరు,జూలై 30 (వార్తాప్రభ) : గ్రామపంచాయతీ కార్యాలయాలలో పదేళ్లు గా పని చేస్తున్న కంప్యూటర్ ఆపరేటర్ లకు టీడీపీ ప్రభుత్వం గౌరవ వేతనం పెంచింది.గతంలో రూ.15,000 లు గా ఉన్న వీరి వేతనం రూ.18,500 లు చేసింది.ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతి స్తూ గ్రామపంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్ల సంఘం ఉమ్మడి కృష్ణాజిల్లా ప్రెసిడెంట్ గరికపాటి మహేష్ కొండూరు లక్ష్మణ్ కుమార్ లు తమ హర్షం వ్యక్తం చేశారు.

# డ్రైనేజీలు బాగు చేయండి మహాప్రభో



విస్సన్నపేట,జూలై 30 (వార్తాప్రభ) : స్థానిక మండలంలో తిరువూరు రోడ్డులో మెయిన్ పెట్రోల్ బంక్ ఏరియాలో డ్రైనేజీ వ్యవస్థ బాగు చేయాలని సర్వత్రా కోరుతున్నారు. చిన్నపాటి వర్షం పడిన నీరు నిరుస్తున్నాయని ప్రభుత్వాలు మారుతున్న శాశ్వత పరిష్కారం కనిపెట్టలేకపోతున్నారని పలు విమర్శలు వినిపిస్తున్నాయి

# జెఎన్ టియుకె ఉప కులపతి మురళీకృష్ణ కు అభినందనలు



కాకినాడ,జూలై 30 (వార్తాప్రభ) : మానికి రెడ్డి హెల్త్ కేర్ ఫౌండేషన్ ,మదర్ ఇండియా ఇంటర్నేషనల్ సంస్థ వ్యవస్థాపకులు డా.మానికిరెడ్డి,పిల్లి తిరుపతి రావులు సంయుక్తంగా కాకినాడ జెఎన్ టియుకె ఉప కులపతిగా నూతనంగా నియమితులైన కెవిఎస్ జి.మురళీకృష్ణను ఆయన చాంబర్లో మర్యాద పూర్వకంగా కలిసి దుశ్శాలువాలతో సన్మానించి అభినందనలు తెలియజేశారు.ఈ సందర్భంగా డాక్టర్.మానికి రెడ్డి,పిల్లి తిరుపతి రావులు మాట్లాడారు.జెఎన్ టియుకె కీర్తి ప్రతిష్టలు మరింత ఇనుమడింప చేయాలని వారు కోరారు.వివిధ రకాల కొత్త కోర్సులు అందుబాటులోకి తీసుకురావాలని,ఆఫ్ క్యాంపస్ లు నిర్వహించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పులగల రాజు,అడగర్ల రాజేష్, బ్యాంకు మేనేజర్ ఖాన్ ,తోటకూర హరినాథ్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# రాజధాని కి రూ 4 లక్షలు విరాళం



అమరావతి,జూలై 30 (వార్తాప్రభ) : రాజధాని అమరావతి కోసం తుమ్మల మధుస్మిత అనే మహిళ రూ.4 లక్షలు విరాళంగా ఇచ్చారు. సచివాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ని కలిసి చెక్ అందజేశారు. అమెరికాలోని న్యూ జెర్సీలో పనిచేస్తున్న మధుస్మిత అమరావతికి తనవంతు సహకారంగా ఈ విరాళం ఇచ్చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మధుస్మితను ముఖ్యమంత్రి అభినందించారు. ప్రతి ఒక్కరు రాజధాని నిర్మాణంలో భాగస్వాములు అవ్వాలని సిఎం పిలుపునిచ్చారు.

# ఏ.పీ.ఏం.పి.ఏ.జిల్లా కన్వీనర్ రాయవరపు ప్రభాకర్

● కో -కన్వీనర్లుగా బి. సుకుమార్,మొల్లి శ్రీనివాస్ యాదవ్‌లు





**కాకినాడ,జూలై 30 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ మీడియా ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (ఏ.పీ.ఏం.పి. ఏ.)కాకినాడ జిల్లా కన్వీనర్ గా రాయవరపు ప్రభాకర్ రావు, కో కన్వీనర్లుగా బి సుకుమార్, మొల్లి శ్రీనివాస్ యాదవ్ లను నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షులు వీర్ల శ్రీరామ్ ప్రకటించారు. మంగళవారం స్థానిక ఆర్ & బి అతిథి గృహంలో జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న వీర్ల శ్రీరామ్ మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమమే ధ్యేయంగా ఆంధ్రప్రదేశ్ మీడియా ప్రొఫెషనల్ అసోసియేషన్ పనిచేస్తుందని పేర్కొన్నారు.గత ప్రభుత్వంలో జర్నలిస్టులు వృత్తి పరంగానే కాక గత ప్రభుత్వాల హయాంలో జర్నలిస్టులకు ఉన్న సంక్షేమ పథకాలు కూడా కోల్పోయి ఇబ్బంది పడ్డారని ఆయన పేర్కొన్నారు.ఇప్పటికే జర్నలిస్టు సంక్షేమంపై రాష్ట్ర సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారథికి, నూతన సమాచార కమిషనర్ కు వినతిపత్రాలు సమర్పించామన్నారు.అందులో భాగంగా జర్నలిస్టుల హెల్త్ కార్డు పునరుద్ధరణ జరిగిందని అందుకు సమాచార, ఆరోగ్య శాఖ మంత్రులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.వర్కింగ్ జర్నలిస్టులకు అక్రిడిటేషన్ పరంగా గత ప్రభుత్వం విధించిన నిబంధనలను సరళీకరించాలని, వాకింగ్ జర్నలిస్టు అందరికీ అక్రిడిటేషన్ మంజూరు చేయాలని,జర్నలిస్టు హెల్త్ కార్డు పరిమితి 5 లక్షలకు పెంచాలని, తక్షణమే జర్నలిస్టుల 10 లక్షల భీమా సౌకర్యాన్ని 20 లక్షలకు పెంచి పునరుద్ధరించాలని ఆయన డిమాండు చేశారు. ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉంటూ నిస్వార్ధంగా సేవలను అందిస్తూ చనిపోయిన జర్నలిస్టుల కుటుంబ సభ్యులకు, 20. సంవత్సరాలు జర్నలిస్టుగా బాధ్యతలు నిర్వహిస్తున్న జర్నలిస్టులందరికీ పలు రాష్ట్రాలలో అమల్లో ఉన్న విధంగా నెలకి రూ.10,000 గౌరవ పెన్షన్ స్కీమును జర్నలిస్టులకు అమలు చేయాలని, జర్నలిస్టులకు ఇంటి స్థలం,ఇళ్ల నిర్మాణంకు ప్రభుత్వం సానుకూలంగా జీవో ఇవ్వాలని ఆయన కోరారు. ఏపీ.ఏం. పి. ఏ.కాకినాడ జిల్లాకన్వీనర్ గా నియమితులైన రాయవరపు ప్రభాకర్ నేతృత్వంలో కో ం కన్వీనర్ లు బి.సుకుమార్,శ్రీనివాస్ యాదవ్ లు కాకినాడ జిల్లాలో సభ్యత్వం పూర్తి చేసుకుని ఏపీ.ఏంపి. ఏ.రాష్ట్ర నాయకులు బి.రమేష్ ఆధ్వర్యంలో విస్తృత స్థాయిలో నూతన కమిటీని ఏర్పాటు చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సోని,దేవు మహేశ్వర రావు,కె వి వి. సుబ్బారావు,మర్రా చిట్టిబాబు, గణేష్,తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణా డెల్టా పరిరక్షణకు నాగార్జునసాగర్ నుంచి కె.ఆర్. ఎం.బి. ద్వారా పులిచింతలకు సాగునీటిని విడుదల చేయించాలి

● కృష్ణానదీ యాజయాన్య బోర్డు (కె.ఆర్.ఎం.బి) ప్రధాన కార్యాలయాన్ని విజయవాడలో ఏర్పాటు చేయాలి ● నీటిపారుదల సలహా మండలి సమావేశంలో సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు..





**గుడివాడ,జూలై 30 (వార్తాప్రభ) :** కృష్ణా డెల్టాకు హక్కుగా రావల్సిన 154 టి.ఎం.సి ల నుంచి ప్రస్తుతం పట్టిసీమ ద్వారా కృష్ణాడెల్టాకు విడుదల అవుతున్న జలాలకు తోడుగా నాగార్జునసాగర్ ప్రాజెక్టునుంచి పులిచింతలకు కనీసం 10 టి.ఎం.సి లు కృష్ణానదీ యాజమాన్య బోర్డు ద్వారా విడుదల చేయించి.. కృష్ణా డెల్టాలోని పంటలను కాపాడాలని రాష్ట్ర జలవనరుల శాఖ ఎపెక్స్ కమిటీ మాజీ సభ్యులు, సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు కోరారు. మంగళవారం కృష్ణాజిల్లా కలెక్టర్ డి.కె. బాలాజీ అధ్యక్షతన జరిగిన నీటిపారుదల సలహా మండలి సమావేశంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర ఎక్సైజ్, గనుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పాల్గొని కృష్ణాడెల్టాలోని రైతులు క్షేత్రస్థాయిలో ఎదుర్కొంటున్న సమస్యలను చెప్పాలని సాగునీటి సంఘాల మాజీ ప్రతినిధులను కోరగా... జలవనరుల శాఖ రాష్ట్ర ఎపెక్స్ కమిటీ మాజీ సభ్యులు ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు మాట్లాడుతూ గత వై.సి.పి ప్రభుత్వం పట్టిసీమ పంపులను కనీసం ఓవర్ హాలింగ్ చేయకుండా తీవ్ర నిర్లక్ష్యం చేసి రైతులు ఆందోళన మేరకు గత సీజన్ లో అరకొరగా పట్టిసీమ పంపులను వదిలి పులిచింతల ప్రాజెక్టులో ఉన్న నీటి నిల్వలను మొత్తం ఖాళీ చేసి అసమర్ధ నీటి యాజమాన్యంతో కృష్ణా డెల్టాలోని పంటలను ఎండబెట్టిందని తీవ్రంగా విమర్శించారు. ప్రస్తుతం ఎన్.డి.ఎ ప్రభుత్వంలో సీ.ఎం నారా చంద్రబాబునాయుడు దశ దిశ నిర్దేశంతో రాష్ట్ర జలవనరులశాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు పట్టిసీమ పంపుల ద్వారా ఈనెల 3వ తారీఖునే సాగునీటిని కృష్ణాడెల్టాకు వదిలారని ఈ సాగునీటికి తోడుగా కృష్ణా డెల్టాలో ప్రస్తుతం ఉన్న పంటలకు ఇబ్బంది లేకుండా ఈ ఐ.ఎ.బి సమావేశంలో కె.ఆర్.ఎం.బి ద్వారా నాగార్జునసాగర్ ప్రాజెక్టు నుంచి పులిచింతలకు కనీసం 10 టి.ఎం.సి లు సాగునీటిని వదలటానికి చర్యలు తీసుకోవాలని, గత వైసీపీ ప్రభుత్వంలో కె.ఆర్.ఎం.బి కార్యాలయాన్ని విశాఖపట్టణంలో ఏర్పాటు చేయాలన్న అసంబద్ధ నిర్ణయాన్ని పునఃసమీక్షించి ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం ప్రకారం కృష్ణానదీ యాజమాన్య బోర్డు (కె.ఆర్.ఎం.బి) ప్రధాన కార్యాలయాన్ని కృష్ణా బేసిన్ విజయవాడలోనే ఏర్పాటు చేయటానికి చర్యలు తీసుకోవాలని, గన్నవరం శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు కోరిన విధంగా పోలవరం కుడికాలువ 139వ కి.మీ. బందారుగూడెం నుండి ఏలూరు కాలువకు అనుసంధానం చేసి 80వేల ఎకరాలకు గోదావరి జలాలను అందించే పథకానికి రివైజ్డ్ ఎస్టిమేట్ ప్రకారం 32 కోట్ల పనులకు వెంటనే టెండర్లు పిలవాలని, సాగునీటి యాజమాన్యంలో ఇబ్బంది లేకుండా అవుట్ సోర్సింగ్ ద్వారా లష్కర్ల నియామకానికి చర్యలు తీసుకోవాలని సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై మంత్రి కొల్లు రవీంద్ర స్పందిస్తూ ఈ సమావేశం తీర్మానాలను ఆగస్టు 2న జరిగే మంత్రివర్గ సమావేశంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కారం అయ్యేలాగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. జిల్లా కలెక్టర్ డి.కె. బాలాజీ దీనిపై స్పందిస్తూ కృష్ణా జిల్లాలో నీటి యాజమాన్యంలో ఇబ్బందులు లేకుండా క్షేత్ర స్థాయిలో ఎక్కడికక్కడ గ్రామ సచివాలయాలలో వున్న పంచాయితీరాజ్, సివిల్ ఇంజనీరింగ్ అసిస్టెంట్లను జలవనరుల శాఖలో వాడుకునేలా ఉత్తర్వులు ఇస్తామని తెలియజేశారు. ఈ సమావేశంలో జిల్లా నీటి సంఘాల ప్రతినిధులు కృష్ణా తూర్పు డెల్టా ప్రాజెక్టు కమిటీ మాజీ ఛైర్మన్ గుత్తా శివరామకృష్ణ (చంటి), నాగార్జునసాగర్ ఎడమకాలువ ప్రాజెక్టు కమిటీ మాజీ ఛైర్మన్ యనమద్ది పుల్లయ్య చౌదరి, డిస్ట్రిబ్యూటరీ కమిటీ మాజీ ఛైర్మన్లు వీరమాచనేని భవానీ ప్రసాద్, నిడమానూరి దిలీప్ కుమార్, మేడికొండ సత్యనారాయణ, నీటి వినియోగదారుల సంఘాల మాజీ అధ్యక్షులు మొ వ్వా వెంకటేశ్వరరావు, కొల్లి ఈశ్వరరావు, బొందలపాటి వెంకటేశ్వరరావు, లింగం నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# గుడ్లవల్లేరు లో వాసవీ క్లబ్ గవర్నర్ కొత్త గణేష్‌బాబు అధికారిక పర్యటన..

● పర్యటనలో భాగంగా రూ. 3 లక్షల రూపాయలతో వివిధ సేవా కార్యక్రమాలు.. గుడివాడ ఆర్యవైశ్య కళ్యాణ మందిర అభివృద్ధి నిమిత్తం రూ. 35,116 లు, గుడ్లవల్లేరు శ్రీ వాసవీకన్యకాపరమేశ్వరీ పంచాయతన క్షేత్రమునకు రూ.1,11,116/- లు., పాఠశాలల నందు శ్రీ సరస్వతీ మాత విగ్రహావిష్కరణలు., తదితర సేవా కార్యక్రమాలు..





**గుడివాడ,జూలై 30 (వార్తాప్రభ) :** గుడ్లవల్లేరుకు విచ్చేసిన వాసవీ క్లబ్ ఇంటర్నేషనల్ జిల్లా గవర్నర్ కొత్త గణేష్ బాబుకు అధ్యక్షులు చిట్టూరి కృష్ణమోహన్, కార్యదర్శి వరప్రసాద్, కోశాధికారి కొత్త కుటుంబరావుల ఆధ్వర్యాన ఘనంగా స్వాగతం పలికారు. స్థానిక సత్యనారాయణ స్వామి ఆలయంలో గవర్నర్ గణేష్ చేతుల మీదుగా పెద్దఎత్తున సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఇందులో భాగంగా ఓల్డ్ టౌన్ పాఠశాల నందు సర్వసతీ విగ్రహావిష్కరణ, కన్యకాపరమేశ్వరీ దేవస్థానం గోశాలకు గోధుమపొట్టు వితరణ, కుటుంబ పోషణ నిమిత్తం పేద మహిళకు గ్రైండర్ వితరణ, గుడ్లవల్లేరు లాక్ డౌన్లోని కూరాడ ప్రభుత్వ పాఠశాలలో సరస్వతి మాత విగ్రహాన్ని ఆవిష్కరించారు. అలాగే వాసవీ కన్యకా పరమేశ్వరీ క్షేత్రమునకు 4 సిమెంట్ బెంచీలు వితరణ, పురటిగడ్డ దేవస్థానము పున:నిర్మాణమునకు వితరణ, బ్రాహ్మణ విద్యార్థి చదువు నిమిత్తం వితరణ, గుడివాడ ఆర్యవైశ్య కళ్యాణ మందిర అభివృద్ధి నిర్మాణ పనులకు రూ. 35వేలు, అలాగే గుడ్లవల్లేరు వాసవికన్యకా పరమేశ్వరీ పంచాయితన క్షేత్రమునకు రూ.1,11,116 లు అందజేశారు. ఈ సందర్భంగా గవర్నరు నిత్యావరవస్తువులతో తులాబారం వేసి వాటిని పామర్రు వృద్ధాశ్రమానికి అందజేశారు. ఈ కార్యక్రమానికి వాసవీ క్లబ్ జిల్లా నాయకులు గాదే మోహన్ బాబు వ్యాఖ్యానం కార్యక్రమానికి మరింత నిండుదనం చేకూర్చింది. సమయోచితంగా, సందర్భోచితంగా హాస్యపు జల్లులు కురిపిస్తూ సమయం అధికమైనప్పటికీ సభ్యులు విసుగు చెందకుండా సరికొత్త రీతిలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వాసవీ క్లబ్ నాయకులు సురేష్, చిట్టూరి శ్రీనివాసరావు, అన్నం సాయి సునీత, బచ్చు సుదర్శన్, తాతా రజని, శేగు బబిత, తాతా పద్మలత, చీదెళ్ళ లక్ష్మీ, జిల్లా సుధారాణి, కొల్లిపర వెంకట నరసింహారావు, కొణిజేటి బాలశివప్రసాదు, చిట్టూరి రాజేంద్రవరప్రసాదు, కంతేటి వెంకట నరసింహారావు తదితరులు వేదికపై ఆశీనులయ్యారు. ఈ కార్యక్రమంలో గుడివాడ ఆర్యవైశ్య కళ్యాణ మందిర నిర్వహణ సంఘం అధ్యక్షులు పోకూరి మోహనరావు, ఆర్యవైశ్య సంఘం సీనియర్ నాయకులు ఘంటసాల భరతుడు, సంఘ నేతలు బొగ్గరపు తిరుపతయ్య, తుమ్మలపల్లి వెంకట బాబా లక్ష్మీ నాగేశ్వరరావు, జిల్లా రఘుబాబు, గాదే అనీల్‌బాబు, నీలిశెట్టి శ్రీనివాసరావు, బచ్చు జగన్ వెంకట మురళీ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి ఖో -ఖో పోటీల్లో ప్రతిభ చూపిన గుడివాడ క్రీడాకారులు..

● జాతీయ స్థాయిలో రజత పతకాలను సాధించిన విద్యార్థులను అభినందించిన మున్సిపల్ మాజీ ఛైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు..





**గుడివాడ,జూలై 30 (వార్తాప్రభ) :** ఈనెల 23, 24 తేదీల్లో చెన్నై అడయార్ యూనివర్సిటీలో హెచ్‌సిఎల్ ఆధ్వర్యంలో జరిగిన 6వ జాతీయస్థాయి కోకో పోటీలలో ఆంధ్రప్రదేశ్ జట్టు ద్వితీయ స్థానంలో నిలిచింది. ఏపీ జట్టు తరపున పాల్గొని జాతీయ స్థాయి పోటీల్లో రజత పతకాలను సాధించిన గుడివాడ ఎస్ పి ఎస్ మున్సిపల్ పాఠశాల ఖో -ఖో క్రీడాకారులను పాఠశాలలో నిర్వహి ంచిన కార్యక్రమంలో కృష్ణాజిల్లా ఖో ఖో అసోసియేషన్ అధ్యక్షుడు, మున్సిపల్ మాజీ ఛైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, ఇంటర్నేషనల్ ఖో -ఖో రిఫరీ మడకా ప్రసాద్ లు అభినందించారు. ఎంతోమంది గుడివాడకు చెందిన ఖో-ఖో క్రీడాకారులు జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని పతకాలు సాధించడమే కాక గుడివాడకు ఎంతో పేరు తీసుకురావడం గర్వకారణం అని యలవర్తి శ్రీనివాసరావు అన్నారు. అలాగే కృష్ణా జిల్లాలో ఖో -ఖో అభివృద్ధికి అసోసియేషన్ అధ్యక్షుడు యలవర్తి శ్రీనివాస రావు చేస్తున్న కృషి ఎనలేనిదని మడకా ప్రసాద్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. విద్యార్థుల అభినందన కార్యక్రమంలో గుడివాడ డివిజన్ ఉప విద్యాశాఖ అధికారిణీ ఐ. పద్మారాణి, ఖో-ఖో సంఘం కార్యదర్శి మద్దినేని సత్యప్రసాద్, డి.సి.బి ఛైర్మన్ ఎస్.కే. జాన్‌సాహెబ్, పాఠశాల హెచ్‌ఎం రాణి మరియు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.



గుడివాడ శాసనసభ్యులు వెనిగండ్ల రాము పిలుపుమేరకు ఐ లవ్ గుడివాడ కార్యక్రమంలో భాగంగా గుడివాడ పట్టణం మూడవ(3) వార్డులో వార్డు నాయకులు మాజీ కౌన్సిలర్ అడుసుమిల్లి శ్రీనివాసరావు మరియు లయన్స్ క్లబ్ ఆఫ్ గుడివాడ వారీ ఆధ్వర్యంలో పరిశుభ్రమైనటువంటి వీధులుగా తీర్చిదిద్దేందుకు మున్సిపల్ సిబ్బంది సహాయంతో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ గుడివాడ నేతలు విస్సంశెట్టి కృష్ణకిషోర్, ఉప్పలపాటి సతీష్, నిమ్మగడ్డ శివశంకర్, నవతా సతీష్, బుర్రా కృష్ణమోహన్, ట్రెజరర్ సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

**-గుడివాడ,జూలై 30 (వార్తాప్రభ) :**

# కోడూరులో అక్రమ మద్యం పట్టివేత





**కోడూరు,జూలై 30 (వార్తాప్రభ) :** కోడూరులో అక్రమంగా మద్యం బెల్టుషాపులకు తరలిస్తున్న వ్యక్తిని కోడూరు ఎస్సై పి శిరీష అదుపులోకి తీసుకున్నారు. కోడూరు బ్రాందీ షాప్ వద్ద నుంచి అక్రమంగా మద్యాన్ని తీసుకువెళున్నారన్న సమాచారంతో నిఘా ఉంచగా కోడూరు నరసింహపురం రోడ్డు నందు మద్యం తరలిస్తున్న వ్యక్తిని పట్టుకున్నట్లు ఎస్సై తెలిపారు అతని దగ్గర ఉన్న 50 లిక్కర్ బాటిల్స్ స్వాధీనపరచుకుని అతనిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

# స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ ను విజయవంతం చేయండి - ఎంపిడివో శ్రీనివాస్



**మైలవరం,జూలై 30 (వార్తాప్రభ) :** నేటి నుంచి ఆగస్టు 9వ తేదీ వరకు చేపట్టనున్న స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ ను విజయవంతం చేయాలని ఎంపిడివో పి.శ్రీనివాస్ అన్నారు.మండల పరిషత్ కార్యాలయం సభా మందిరంలో మంగళవారం మధ్యాహ్నం గ్రామ పంచాయితీ కార్యదర్శులు,ఇంజనీరింగ్ అసిస్టెంట్లు , వెల్ఫేర్ అసిస్టెంట్లతో స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ పై ప్రత్యేక సమావేశం నిర్వహించారు.జూలై 31వ తేదీ నుంచి ఆగస్టు 9వ తేదీ వరకు రోజుకి ఒక కార్యక్రమంతో శానిటేషన్ పనులు చేపట్టాలని తెలిపారు.అలాగే ఆగస్టు 1వ తేదీ ఉదయం 6 గంటల నుంచి పెన్షన్ డిస్ట్రిబ్యూషన్ చేయాలని, మొదటి రోజే 99శాతం డిస్ట్రిబ్యూషన్ జరగాలని ఆదేశించారు.ఈ సమావేశం లో చంద్రాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యధికారి సునీల్ కుమార్,ఆర్ డబ్ల్యు ఎస్ ఏఈఈ నవీన్ కుమార్, ఈ ఓ పి ఆర్ అండ్ ఆర్ డి పద్మావతి, గ్రామ ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.

# వ్యవస్థలను నిర్వీర్యం చేసిన వైసీపీ ప్రభుత్వం



**కంకిపాడు,జూలై 30 (వార్తాప్రభ) :** మండలంలోని ప్రొద్దుటూరు గ్రామంలో నూతనంగా నిర్మించిన రైతు భరోసా కేంద్రం, గ్రామ సచివాలయాన్ని పెనమలూరు నియోజకవర్గం శాసనసభ్యులు బోడె ప్రసాద్ ముఖ్యఅతిథిగా పాల్గొని రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించారు. గత వైసిపి ప్రభుత్వం వ్యవస్థలను నిర్వీర్యం చేసి నిధులను దుర్వినియోగం చేశారన్నారు. సంక్షేమాన్ని వదిలేసి కక్షపూరిత పాలన చేశారని ఆరోపించారు. రైతులు వద్ద నుంచి ధాన్యం కొనుగోలు చేసి డబ్బులు చెల్లించకుండా ఇబ్బందులకు గురిచేసారన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం రైతు సంక్షేమానికి ఎప్పుడు కృషి చేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, మండల, గ్రామల తెలుగుదేశం జనసేన నాయకులు, మండల స్థాయి అధికారులు, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





మల్లయ పాలెం శిక్ష సప్తహ కార్యక్రమం లో ఏడోవ రోజు భాగంగా ఆఖరి రోజు తిథి భోజనం కార్యక్రమం.. బాలకృష్ణ నగర్ మరియు పిన్నమనేనినగర్ ప్రాథమిక పాఠశాలలో సంయుక్తంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగమైన దాతలు శివరామకృష్ణ గారు, సాంబశివరావు లు మిఠాయిలు మరియు అరటి పళ్ళు విద్యార్థులకు అందజేసినారు. ఈ కార్యక్రమంలో భాగంగా తెలుగుదేశం పార్టీ గ్రామ పార్టీ ప్రెసిడెంట్ సమ్మెట బ్రహ్మాజీ, సాంబశివరావు, పిచ్చయ్య, నాగ రవి, వెంకటేశ్వరరావు లు పాల్గొన్నారు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**-గుడివాడ,జూలై 30 (వార్తాప్రభ) :**

# ఆర్ఎంపీ వైద్యులు పరిధి మేరకు ప్రాథమిక వైద్యం చేయాలి

● పిపి యూనిట్ మెడికల్ ఆఫీసర్ సుదర్శన్ బాబు..



**గుడివాడ,జూలై 30 (వార్తాప్రభ) :** ఆర్ఎంపీ వైద్యులు పరిధి మేరకు ప్రాథమిక వైద్యం చేయాలని స్థానిక ఏరియా హాస్పిటల్ పిపి యూనిట్ మెడికల్ ఆఫీసర్ సి సుదర్శన్ బాబు అన్నారు. స్థానిక ఎన్జీవోస్ హోమ్ లో జరిగిన సమావేశం నందు ఏపీఆర్ జేఏసీ ఆధ్వర్యంలో, ఫెంపా ఫెడరేషన్ ఆదేశానుసారం, ఆర్.ఎం.పి.డబ్ల్యు.ఏ కృష్ణాజిల్లా సూచన మేరకు గుడివాడ ఏరియా వైద్యులకు, డా॥ సుదర్శన బాబు ప్రథమ చికిత్స పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ బాబు మాట్లాడుతూ ఏ వ్యాధికైనా ముందుగా యాంటీబయాటిక్స్ వాడాల్సిన అవసరం లేదు అని చెప్పారు. వైద్యం మొదటి మెట్టుతో ప్రారంభం అవ్వాలి అన్నారు. ప్రాథమిక వైద్యం అనంతరం రోగి కోలుకోవటం లో అవసరాన్ని బట్టి ఏరియా ప్రభుత్వ వైద్యశాలలకు పంపాలన్నారు. అధిక వైద్యం చేసి కష్టాలు తెచ్చుకోరాదని హితవు పలికారు. సభకు సాగిరాజు ఉదయ భాస్కర్ రాజు అధ్యక్షత వహించారు. జె ఏ సి నుంచి ఎం ఎన్ రాజు, పి నాగేంద్రం, ఫెడరేషన్ నుంచి నందూరి ఉమా శంకర్, జిల్లా ఆర్ ఎం పి నుంచి కోలా వెంకటేశ్వరరావు, బి. వెంకటరాజు, నెల్లి రాంబాబు, వంగర శేషగిరి, కె నరసరాజు, బి బ్రహ్మేశ్వరరావు, కె రంగారావు, ఎం విజయకుమార్, లంకపల్లి రవి, గుడివాడ ఏరియా నుంచి మేడూరు రమేష్ బాబు, అగ్నిహోతరం ఫణి గోపాల్ గుదే నాగ చంద్రశేఖర్, పంగా ఎర్రంనాయుడు, విజయ, శిరీష పాల్గొన్నారు.

## పేరు మార్పు

మేడపాటి మద్దిరాలమ్మ W/o మద్దాల సతీష్ కుమార్ డోర్ నెంబర్ 1-151 తుమ్మలపాలెం, గూడూరు మండలం, కృష్ణా జిల్లా 521156 మేడపాటి మద్దిరాలమ్మ అనే నాకు మద్దాల సతీష్ కుమార్ తో వివాహం తరువాత నా పేరు మద్దాల మాధవి గా మారినది. నా ఆధార్ కార్డు లో కూడా మద్దాల మాధవి గానే నమోదైనది. మేడపాటి మద్దిరాలమ్మ అయినా మద్దాల మాధవి అయినా నేనే అని తెలియజేస్తున్నాను. ఇకపై నన్ను మద్దాల మాధవి గా పిలవాలని తెలియజేస్తున్నాను.

**ఇట్లు :**
**మద్దాల మాధవి W/o మద్దాల సతీష్ కుమార్ డోర్ నెంబర్ 1-151 తుమ్మలపాలెం, గూడూరు మండలం, కృష్ణా జిల్లా - 521156**

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188

# ప్రభుత్వం నిర్దేశించిన రేట్లకే ఇసుక రవాణా చేయాలి - జాయింట్ కలెక్టర్ నిధి మీనా





**విజయవాడ,జూలై 30 (వార్తాప్రభ) :** రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇసుకను అందుబాటులో ఉంచాలనే లక్ష్యంతో ఉచిత ఇసుక పాలసీ విధానాన్ని అమలులోకి తీసుకురావడం జరిగిందని,వాహనదారులు ప్రభుత్వం నిర్దేశించిన రేట్లకు మాత్రమే ఇసుక రవాణా చేసి ప్రజలకు ఇసుక అందుబాటులో ఉంచాలని జాయింట్ కలెక్టర్ నిధి మీనా తెలిపారు.ఇసుక రవాణా రేట్ల నిర్ధారణ పై ట్రాక్టర్, లారీ ఓనర్స్ అసోసియేషన్ ప్రతినిధులు, డిప్యూటీ ట్రాన్స్ పోర్ట్ కమిషనర్లతో జాయింట్ కలెక్టర్ నిధి మీనా మంగళవారం కలెక్టరేట్లోని పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా నిధి మీనా మాట్లాడుతూ ఉచిత ఇసుక విధానాన్ని పారదర్శకంగా అమలు చేస్తున్నట్లు తెలిపారు.జిల్లాలో కీసర, మొగలూరు, అల్లూరుపాడు, కొడవటికల్లు, మగాల్లు, అనుమంచిపల్లి తదితర ఆరు డిపోల ద్వారా ప్రజలకు ఇసుక అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు.ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం అమలు చేసే ఉచిత ఇసుక విధానానికి తోడ్పాటునందిస్తూ ప్రభుత్వం నిర్దేశించిన రేట్లకు ప్రజలకు ఇసుకను రవాణా చేసేందుకు సహకరించాలని ట్రాక్టర్, లారీ ఓనర్స్ అసోసియేషన్ ప్రతినిధులకు జాయింట్ కలెక్టర్ సూచించారు. ఇసుక రవాణా కు సంబంధించి వాహనదారులు మైలేజి, డీజిల్, టోల్ గేట్స్, ఇతర అన్ని ఖర్చుల తో కలిపి ట్రాక్టర్ ద్వారా ఒక యూనిట్ ఇసుకను రవాణా చేసేందుకు పది కిలోమీటర్లలోపు రూ.800లు,పది కిలోమీటర్ల నుంచి 20 కిలోమీటర్లు వరకు రూ.1500 లు, 20 కిలోమీటర్ల పై బడిన ప్రతి కిలోమీటరుకు టన్నుకు అదనంగా రూ.50 లు మాత్రమే వసూలు చేయాలన్నారు.6 టైర్ల లారీ ద్వారా రెండు యూనిట్ల ఇసుకను పది కిలోమీటర్ల లోపు 1500 రూపాయలు, పది కిలోమీటర్ల నుంచి 20 కిలోమీటర్ల లోపు రూ.2300 లు, 20 కిలోమీటర్లు దాటి ప్రతి కిలోమీటరుకు టన్నుకు 80 రూపాయలు అదనంగా వసూలు చేయాలన్నారు.10 టైర్ల లారీ ద్వారా 4 యూనిట్లు ఇసుకను సరఫరా చేసేందు కు పది కిలోమీటర్ల లోపు రూ. 2000, పది నుంచి 20 కిలోమీటర్ల లోపు రూ. 3000 లు, 20 కిలోమీటర్లు దాటి ప్రతి కిలోమీటరుకు టన్నుకు 100 రూపాయలు అదనంగా వసూలు చేయాలని తెలిపారు. అదే 12 టైర్లు వాహనం ద్వారా 5 యూనిట్లు ఇసుక రవాణా కు 10 కిలోమీటర్ల లోపు రూ. 2500లు , పది కిలోమీటర్లు దాటి 20 కిలోమీటర్ల లోపు 3600 రూపాయలు 20 కిలోమీటర్లు పైబడిన ప్రతి కిలోమీట రుకు టన్నుకు 110 రూపాయలు చొప్పున అదనంగా రవాణా చార్జీల కింద వాహన దారులు వసూలు చేయాలన్నారు.రవాణా శాఖ అధికారు లు ఇసుక రవాణాపై నిరంతర నిఘా ఉంచాలన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన రేట్లకు విరుద్ధంగా అధిక రేట్లు వసూలు చేసే వాహనదారులపై రవాణా శాఖ అధికారులు నిబంధనల మేరకు చర్య లు తీసుకోవడం జరుగుతుందని జాయింట్ కలెక్టర్ నిధి మీనా హెచ్చరిం చారు.ఈ సమావేశంలో డిప్యూటీ ట్రాన్స్ పోర్ట్ కమీషనర్ ఎం. పురేంద్ర, మైన్స్ శాఖ డిప్యూటీ డైరెక్టర్ వెంకటేశ్వర్లు, ది. కృష్ణా సాండ్ లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు సాంబిరెడ్డి, విజయవాడ సాండ్ లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఎస్. శ్రీనివాసరావు, విజయవాడ అర్బన్ సాండ్ లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు వి. వెంకటేశ్వరావు, భూగర్భ గనులు, రవాణా శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# క్యాన్సర్ నియంత్రణకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ

● అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్



**నాగాయలంక: అవనిగడ్డ,జూలై 30 (వార్తాప్రభ) :** క్యాన్సర్ వ్యాధిగ్రస్తులకు తొలి దశలోనే పరీక్షలు చేయించి వారిని కాపాడేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఇంటింటికి క్యాన్సర్ స్క్రీనింగ్ కార్యక్రమాన్ని చేపట్టబోతున్నట్లు అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ తెలిపారు. మంగళవారం నాగాయలంకలోని శ్రీ కన్యకా పరమేశ్వరి ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో సుదర్శి మానవతా సేవా సంస్థ ఆధ్వర్యంలో మణిపాల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వారి సహకారంతో ఉచిత గుండె, క్యాన్సర్ వ్యాధి నిర్ధారణ పరీక్షల మెగా వైద్య శిబిరం నిర్వహించారు. అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ ముఖ్యఅతిథిగా విచ్చేసి ఈ శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి దివంగత నందమూరి తారకరామారావు సతీమణి నందమూరి బసవతారకం క్యాన్సర్ వ్యాధికి గురైన సమయంలో అమెరికాలో క్యాన్సర్ చికిత్స పొందారని, ఆమెకు ప్రముఖ క్యాన్సర్ వైద్యులు, తెలుగు ఆణిముత్యం డాక్టర్ నోరి దత్తాత్రేయ చికిత్స అందించారని తెలిపారు. తన పరిస్థితి పేదలకు వస్తే ఎలా అని బాధపడిన నందమూరి బసవతారకం సూచనల మేరకు నందమూరి తారక రామారావు హైదరాబాదులో ఉచిత క్యాన్సర్ ఆసుపత్రి ఏర్పాటు చేయగా.. నేడు ఆ ఆసుపత్రి నందమూరి బాలకృష్ణ కృషితో ప్రపంచ స్థాయిలో అత్యున్నత ఆసుపత్రిగా పేదలకు ఉచిత వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. నవ్యాంధ్ర ఏర్పాటు అనంతరం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూడా క్యాన్సర్ సెంటర్ ఏర్పాటు చేయాలని నందమూరి బసవతారకం ట్రస్ట్ చైర్మన్ నందమూరి బాలకృష్ణ ఆలోచన చేస్తున్నట్టు తెలిపారు. పేదలకు క్యాన్సర్ వ్యాధి వస్తే వారికి వైద్య సేవలు ఉచితంగా అందాలనే మహోన్నత ఆలోచన చేసిన నందమూరి తారక రామారావు బాటలో ఆయన కుమారుడు నందమూరి బాలకృష్ణ పయనిస్తూ నిత్యం వేలాది మందికి ఉచిత క్యాన్సర్ వైద్యాన్ని అందిస్తున్నట్లు తెలిపారు. క్యాన్సర్ వ్యాధి బారిన పడే పేదలు ధనవంతులతో సమానంగా సత్వర వైద్య సేవలు ఉచితంగా పొందాలనే సమున్నత ఆలోచనతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తొలి దశలోనే క్యాన్సర్ వ్యాధిని గుర్తించి చికిత్స అందించేందుకు ఆగస్టు 15 నుంచి ఇంటింటికి క్యాన్సర్ స్క్రీనింగ్ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఇందుకోసం దాదాపు రూ.680 కోట్ల నిధులు కేటాయించినట్లు ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ తెలిపారు. సుదర్శి మానవతా సేవా సంస్థ నిర్వాహకులు తలశిల రఘుశేఖర్, కనిగంటి నారాయణ సేవలను ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ ప్రశంసించారు. గత ప్రభుత్వంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉచిత క్యాన్సర్ వైద్యశాల ఏర్పాటు ఆవశ్యకతను ప్రముఖ క్యాన్సర్ వైద్యులు నోరి దత్తాత్రేయ నాటి వైసీపీ ప్రభుత్వం దృష్టికి తీసుకు వచ్చినప్పటికీ గత ప్రభుత్వం ఆచరణలో పెట్టలేదన్నారు. నూతన ప్రభుత్వం పేదలకు క్యాన్సర్ వైద్యాన్ని అందుబాటులో తీసుకొచ్చేందుకు విస్తృత కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ తెలిపారు.

# అధికారులతోరివ్యూ నిర్వహించిన గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల



**గిద్దలూరు, జూలై 30 (వార్తాప్రభ) :** గిద్దలూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి నియోజకవర్గంలోని ఆరు మండలాల పంచాయతీ రాజ్ మరియు యానిమల్ హస్బెండరీ శాఖ అధికారులతో రివ్యూ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో ఇప్పటి వరకు ఎటువంటి సమస్యలు పెండింగ్ లో ఉన్న తన దృష్టికి తీసుకొని రావాలని, ప్రజా సమస్యల పరిష్కారంలో రాజీపడే ప్రశక్తే లేదని, ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం పరంగా పూర్తి సహకారం ఉంటుందన్నారు..

# డాక్టర్ రంగారావు ను పరామర్శించిన ఎమ్మెల్యే ముత్తుముల



**కర్నూలు,గిద్దలూరు,జూలై 30 (వార్తాప్రభ) :** ఒంగోలు జాతీయ రహదారి పై రోడ్డు ప్రమాదానికి గురై కర్నూలు పట్టణంలోని మెడికోవర్ మల్టీస్పెషాలిటి హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న డాక్టర్ బివి రంగారావు ని గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితిని గురించి అడిగి తెలుసుకున్నారు. సంఘటన జరిగిన తీరును అడిగి తెలుసుకొని సంపూర్ణ ఆరోగ్యంగా కోలుకోవాలని ఆకాంక్షించారు. వారితో పాటు గిద్దలూరు మండల పార్టీ అధ్యక్షులు మార్తాల సుబ్బారెడ్డి, చేరెడ్డి జయరామి రెడ్డి, పాముల విజయ భాస్కర రావు, పిడతల రమేష్ రెడ్డి, మహానంది యాదవ్, మండ్ల శేఖర్, దేశబోయిన వెంకట రాజు తదితరులు పరామర్శించారు.

# ఎన్టిఆర్ భరోసా ఫించన్ల పంపిణీని 1వతేదీ ఉ.6గం.లకే ప్రారంభించాలి

● ఆగస్టు నెలకు 64.82లక్షల ఫించన్లకు రూ.2737.41 కోట్లు విడుదల ● 1వతేదీనే 96శాతం పంపిణీ,2వ తేదీతో నూరు శాతం ఫించన్ల పంపిణీ పూర్తి చేయాలి ● ఫించన్ల పంపిణీ ప్రక్రియలో జిల్లా కలక్టర్లు పాల్గొనాలి ● ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్



**అమరావతి,జూలై 30 (వార్తాప్రభ) :** ఆగస్టు 1వ తేదీన ఉదయం 6గం.లకే ఎన్టిఆర్ భరోసా ఫించన్ల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టడంతో పాటు 1వతేదీనే 96శాతం పైగా ఫించన్ల పంపిణీ ప్రక్రియను పూర్తి చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ జిల్లా కలక్టర్లకు స్పష్టం చేశారు. ఫించన్ల పంపిణీపై మంగళవారం రాష్ట్ర సచివాలయం నుండి ఆయన జిల్లా కలెక్టర్లతో వీడియో సమావేశం నిర్వహించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆగస్టు నెలకు సంబంధించి 64 లక్షల 82 వేల 52 వివిధ రకాల ఫించన్ల పంపిణీకి రూ.2737.41 కోట్లను విడుదల చేయడం జరిగిందని ఈమొత్తాన్ని బుధవారం మధ్యాహ్నం లోగా డ్రా చేసేందుకు ఎల్డియంలతో మాట్లాడి తగు చర్యలు తీసుకోవాలని కలక్టర్లకు స్పష్టం చేశారు. గ్రామ,వార్డు సచివాలయ సిబ్బంది 1వతేదీ ఇంటింటా వెళ్ళి 96 శాతం పింఛన్లు పంపిణీ పూర్తి చేయాలని,2వతేదీన నూరు శాతం ఫించన్ల పంపిణీని పూర్తి చేయాలని ఆదేశించారు. ఫించన్ల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్లు స్వయంగా పాల్గొనాలని సిఎస్ నీరబ్ కుమార్ ప్రసాద్ ఆదేశించారు. ఫించన్ల పంపిణీకి సంబంధించి జూలై నెలలో పశ్చిమ గోదావరి,కడప, అనంతపురం జిల్లాల్లో జరిగిన సంఘటనలు పునరావృతం కాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సిఎస్ నీరబ్ కుమార్ ప్రసాద్ జిల్లా కలక్టర్లను ఆదేశించారు.ఆసంఘటనలకు సంబంధించి బాధ్యులపై ఇప్పటికే క్రిమినల్ కేసులు నమోదు చేయడంతో పాటు వారిని విధుల నుండి సస్పెండ్ చేసినందున తదుపరి క్రమశిక్షణా చర్యలు కూడా తీసుకోవాలని స్పష్టం చేశారు. ఫించన్ల పంపిణీలో అక్రమాలకు పాల్పడే వారిపై కఠినంగా వ్యవహరించాలని సిఎస్ స్పష్టం చేశారు. వర్చువల్ గా పాల్గొన్న రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి శశిభూషణ్ కుమార్ మాట్లాడుతూ ఫించన్ల పంపిణీకి సంబంధించి అన్ని చర్యలు తీసుకుంటున్నామని ఇప్పటికే జిల్లా కలక్టర్లకు తగు ఆదేశాలు జారీ చేశామని వివరించారు.

# మాజీ జడ్పిటిసి సభ్యులు కోటేరు ముత్తారెడ్డిని ఫోన్ లో పరామర్శించిన సీఎం వైయస్ జగన్

**వీరుల పాడు,జూలై 30 (వార్తాప్రభ) :** శస్త్ర చికిత్స చేయించుకొని విశ్రాంతి పొందుతున్న వీరులపాడు మండలం, పెద్దాపురం గ్రామానికి చెందిన మాజీ జడ్పిటిసి సభ్యులు, మాజీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ కోటేరు ముత్తారెడ్డిని మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఫోన్ లో పరామర్శించారు. కోటేరు ముత్తారెడ్డి ఇటీవల హైదరాబాద్ నగరంలో శస్త్రచికిత్స చేయించుకుని పెద్దాపురం గ్రామంలోని తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్నారు.. శాసనమండలి సభ్యులు డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ మంగళవారం సాయంత్రం తాడేపల్లి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డిని కలిసిన సందర్భంలో ముత్తారెడ్డి శస్త్ర చికిత్స చేయించుకుని విశ్రాంతి పొందుతున్న విషయాన్ని వైయస్ జగన్ దృష్టికి తెచ్చారు. స్పందించిన మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తక్షణం కోటేరు ముత్తారెడ్డికి ఫోన్ చేసి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. శస్త్ర చికిత్స జరిగిన విధానం అనంతరం ఆరోగ్య పరిస్థితులను వివరంగా అడిగారు. ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని కోరారు. త్వరగా కోలుకొని ప్రజా క్షేత్రంలోకి వచ్చి పార్టీ కార్యకర్తలకు, ప్రజలకు అందుబాటులో ఉండాలని కోరారు.ముత్తరెడ్డి సతీమణి వీరులపాడు ఎంపీపీ కోటేరు లక్ష్మిలి మండలంలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాల పట్ల జగన్మోహన్ రెడ్డి ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ధైర్యంగా ఉండాలని, పార్టీలోని ప్రజాప్రతినిధులు అందరూ అండగా ఉంటారని, సామాన్య ప్రజలకు కార్య కర్తలకు పార్టీ అందరికీ అండగా ఉంటుందని, మళ్లీ అధికారంలో రావటం ఖాయమని, ఎవరు అధైర్యం పడాల్సిన అవసరం లేదని, ఆరోగ్యం జాగ్రత్తగా చూసుకోవాలని ఆయన సూచించారు.

# డ్రగ్స్ మరియు సైబర్ ఫ్రాడ్ అవేర్నెస్ మీటింగ్





**విస్సన్నపేట,జూలై 30 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలో వికాస్ బీఈడీ క్యాంపస్ నందు మైలవరం ఎసిపి సుంకర మురళీమోహన్ ముఖ్యఅతిథిగా పాల్గొని డ్రగ్స్ అవేర్నెస్ మరియు సైబర్ ఫ్రాడ్ లకు సంబంధించి విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించారు. వెయ్యి మందికి పైగా విద్యార్థునులకు క్రైమ్ ఎగనేస్ట్ఉమెన్, ఎల్ ఎఫెక్ట్స్ ఆఫ్ ర్యాగింగ్ అండ్ సైబర్ ఫ్రాడ్స్ తదితర విషయాల గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో వికాస్ విద్యా సంస్థల అధినేత నరెడ్ల నర్సిరెడ్డి తిరువూరు సిఐ అబ్దుల్ నబీ, విస్సన్నపేట ఎస్ ఐ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# జీ తెలుగు సరిగమప సీజన్ 16 ఆడిషన్స్ మన రాజమండ్రి, విజయవాడలో!

**విజయవాడ, జూలై 30 (వార్తాప్రభ) :** విజయవంతంగా 15 సీజన్లు పూర్తి చూసుకున్న జీ తెలుగు 'సరిగమప సీజన్ 16- ది నెక్ట్స్ సింగింగ్ యూత్ ఐకాన్'ను ప్రారంభించడానికి సిద్ధమవుతోంది. ఇందులో భాగంగా తెలుగు రాష్ట్రాల్లో విస్తృతంగా ఆడిషన్స్ నిర్వహిస్తోంది. . ప్రతిభను ప్రోత్సహిస్తూ మట్టిలోని మాణిక్యాలను వెలికితీసేందుకు ఈ శని, ఆదివారాల్లో మన రాజమండ్రి, విజయవాడలో ఆడిషన్స్ నిర్వహిస్తోంది. 15-30 సంవత్సరాల వయస్సుగల గాయనీగాయకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ ప్రతిభను నిరూపించుకోవచ్చు. సరిగమప సీజన్ 16 ఆడిషన్స్ ఉదయం 9:30 నుంచి సాయంత్రం 4 గంటల వరకు జరుగుతాయి. రాజమండ్రిలో ఆగస్టు 03న కలామ్ జూనియర్ & డిగ్రీ కాలేజ్, కన్నమ్మ తల్లి స్ట్రీట్, అల్కాట్ గార్డెన్స్, మెయిన్ రైల్వేస్టేషన్ ఎదురుగా, ఆగస్టు 04న విజయవాడలోని గేట్స్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్మెంట్ & సైన్సెస్, గురునానక్ కాలనీ, పటమట హైస్కూల్ రోడ్, బెంజ్ సర్కిల్ సమీపంలో ఆడిషన్స్ జరగనున్నాయి. వివరాల కోసం 9154670067 నెంబర్ని సంప్రదించవచ్చు. ఆసక్తి గలవారు జీ తెలుగు అందిస్తున్న ఈ గోల్డెన్ ఛాన్స్ని మిస్ కావద్దు! అంతేకాదు ఔత్సాహికులు ఆగస్టు 30 వరకు డిజిటల్ ఆడిషన్స్ ద్వారా కూడా ఈ అవకాశాన్ని అందిపుచ్చుకోవచ్చు. పాట పాడిన తమ వీడియోలను 9154670067 నెంబర్కి వాట్సాప్ లేదా %ztsaregamapa@zee.com% ఇమెయిల్ ద్వారా పంపవచ్చు. ఇంకెందుకు ఆలస్యం జీ తెలుగు 'సరిగమప సీజన్ 16 %-% ది నెక్ట్స్ సింగింగ్ యూత్ ఐకాన్' టైటిల్ కోసం మీరూ పోటీలో పాల్గొనండి!

# హెల్మెట్ ధరించుట వలన జరగబోయే ప్రమాదం నుంచి తప్పించుకోవచ్చు - ఏసీపీ మురళీ మోహన్

● మైలవరంలో హెల్మెట్ ధారణ పై అవగాహన ర్యాలీ





**మైలవరం,జూలై 30 (వార్తాప్రభ) :** హెల్మెట్ ధరించుట వలన జరగబోయే ప్రమాదం నుంచి 85 శాతం వరకు తప్పించుకోవచ్చని మైలవరం ఏసీపీ ఎస్ మురళీ మోహన్ అన్నారు. జిల్లా పోలీస్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మైలవరం పట్టణంలో బైక్ నడిపేటప్పుడు హెల్మెట్ ధారణ పై సిఐ కొత్తూరు కిషోర్ బాబు పర్యవేక్షణలో మంగళవారం సాయంత్రం అవగాహన ర్యాలీని నిర్వహించారు.ఈ సందర్భంగా ఏసీపీ మురళీ మోహన్ మాట్లాడుతూ మన జీవితంలో ఎన్నో సంఘటనలు మన ప్రమేయం లేకుండా జరిగిపోతుంటాయి వాటిని ఎలాగో మనము అదుపు చేయలేము కానీ, బైక్ నడిపేటప్పుడు హెల్మెట్ ధరించుట వలన జరగబోయే ప్రమాదం నుంచి 85 శాతం వరకు కచ్చితంగా మన ప్రాణాల్ని కాపాడుకుని మన కుటుంబానికి భరోసాగా ఉండగలమన్నారు.బైక్ నడిపే ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరిస్తే కుటుంబానికి భరోసాగా ఉండవచ్చన్నారు.ఈ అవగాహన ర్యాలీ లో మైలవరం,జి.కొండూరు,రెడ్డిగూడెం ఎస్సైలు హరిబాబు,షబ్బీర్ అహ్మద్, గోవిందు పోలీస్ సిబ్బంది స్థానికులు పాల్గొన్నారు.

# జలమండలి అధికారినీ గా బాధ్యతలు చేపట్టిన నాగప్రియ కు అభినందనల వెల్లువ



**కూకట్ పల్లి,జూలై 30 (వార్తాప్రభ) :** కూకట్ పల్లి జలమండలి అధికారిని గా బాధ్యతలు చేపట్టిన నాగ ప్రియను మంగళవారం కార్యాలయంలో కలిసి శాలువాతో సత్కరించి పాపి రెడ్డి నగర్ బస్తి అధ్యక్షుడు ఊట్ల చంద్ర రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు చర్ల రామకృష్ణారెడ్డి , మొగుళ్ల కనకా రెడ్డి. పి శంకర్ రెడ్డి. వెంకటేష్ గౌడ్. తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండువగా విద్యార్థుల నృత్య ప్రదర్శన



**మల్కాజ్ గిరి,జూలై 30 (వార్తాప్రభ) :** యక్షగాన కంఠీరవుడు శాస్త్రీయ కూచిపూడి నాట్యచార్యులు డాక్టర్ పసుమర్తి శేష బాబు శిష్య బృందం నృత్య ప్రదర్శన కన్నుల పండువగా జరిగింది. చిన్నారులు చేసిన నృత్యాలు ఆహుతులను అలరించాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా డాక్టర్ సీ వీ సాంబమూర్తి, విశిష్ట అతిథిగా నాట్యరత్న అనూరాధ వేంకటకృష్ణ, సీనియర్ సిటిజన్ ఏవీ స్వామి , సంక్షేమ సంఘం కార్య దర్శి నటుడు దయాకర్ పాల్గొన్నారు.